# గంగా గోదావరీ సంగమం

సి. నారాయణరెడ్డి

కవిత కాదు కాదిది, తెల్ల
కాగితంలాంటి వాస్తవికత.
ఆ మధ్య జరిగిన ఒక ఘటన
అక్షరాలుగా పొదిగిన ఈ రచన.

స్వరిస్తున్నది ఒక గళం ధీరంగా
శిరమూపుతున్నది సదస్సు ఉదారంగా
"ఎన్నాళ్లు కీర్తిస్తారు మీరు
గంగా యమునల సంగమాన్ని
ఎప్పుడైనా తలచుకున్నారా
గోదావరినీ కృష్ణవేణినీ.

కలపండి ఆ గోదావరిని
గంగాభవానితో.
పలకండి విభిన్నభారతిని
పరమైక్యవాణితో."

అది—మీరట్ యూనివర్సిటీలో
ఉదయించిన అపూర్వఘట్టం.
అందుకుంటున్నాను నే నప్పుడు
అవనతాత్మతో డి. లిట్ పట్టం.

ఇంతకూ ఆ స్వర మెవరిది ?
చెప్పనా ? మన చెన్నారెడ్డిది.
ఒళ్లంతా విద్యుదావేశం
వెల్లివిరిసే జలపాతానిది.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



# డాక్టర్ మఱ్ఱి చెన్నారెడ్డి

## షష్టిపూర్తి

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

లోపిగానూ, బడుగు వర్గాల వారికి పరమాప్తుడుగా, వేడిన వరాలిచ్చే వింతవేలుపుగానూ, మేధావులకు మనసు కెక్కిన మనీషిగాను వెలుగొందుతున్నారు. నిజానికి, సమాజంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలూ ఆయనను విశ్వాసపాత్రుడైన మిత్రునిగా పరిగణిస్తున్నారు. పరిస్థితులు పిలిచినప్పుడు, ప్రజలు ఆయనను తమ ఉత్సాహశక్తిగా, మార్గదర్శకుడుగా భావించి, ధైర్యంతో ఆయన వెంట పురోగమిస్తారు. డా. రెడ్డి గారిలో రూపుదాల్చిన మహోజ్జ్వల గుణాలన్నిటికీ ఈ సంచికలోని వ్యాసకర్తలు తమ రచనల్లో రమణీయ రుచిరాకృతులను సంతరించారు.

డా. రెడ్డిగారి కార్యక్షేత్రం అతి విస్తృతం. అది ఒక ఆంధ్రప్రదేశ్‌కే కాదు, అఖిల భారతావనికి వ్యాపించి ఉన్నది. అనేక విధాలైన ప్రజాహిత కార్యాలతో ఆయన పరిచయలోకం అనంత హృదయక్షేత్రాలలో సౌజన్యసుమాలను వికసింపచేసింది. ఆ ఉత్తేజానికీ, ఆ ఉన్మీలనానికీ కారణాలైన వారి గుణగణాల నన్నింటినీ సమగ్రంగా సమీక్ష చేయటానికి ఈ సంచిక చాలదని మాకు తెలుసు. వారి అభిరుచులనూ, ఆశయాలనూ, ఆదర్శాలనూ, ఆచరణలనూ, దేశసేవా ధర్మాసక్తినీ, దీనజనావన ప్రసక్తినీ, క్రాంతిశీలాన్నీ, శాంతిపథాన్నీ, అచ్చమైన స్నేహ ప్రకృతినీ, స్వచ్ఛమైన చిత్తప్రవృత్తినీ విశేషంగా వివరించాలంటే రచన కొన్ని సంపుటాల్లో సాగవచ్చు. వారి జీవితచరిత్రరచయితలు ఆ బృహత్తర కార్యాన్ని చేపడతారని ఆశిస్తున్నాం.

ఈ సంచికను ఎంతో ముచ్చటగా ముద్రించి ఇచ్చిన బి. యస్. కె. ప్రెస్, మద్రాసువారు ప్రశంసార్హులు. ఎన్నో ఇబ్బందులున్నా, స్వల్పకాలంలోనే సమర్థవంతంగా ముద్రణను ముగించినందులకు వారికి అభినందన సంఘం కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

డా. రెడ్డిగారి మిత్రులు, హితులు, అభిమానులూ ఎందరో ఉత్సాహంగా, హృదయపూర్వకంగా తమ సహాయ సహకారాలను ఈ కార్యక్రమ విజయానికి అందించారు. వా రందరికీ అభినందన సంఘం ధన్యవాదా లర్పిస్తున్నది.

ఇంకా—'ఎందరో మహానుభావులు, అందరికీ వందనములు !'

**షష్టిపూర్తి అభినందన సంఘం.**

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# తొలిపలుకు

డా. మర్రి చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి మహోత్సవం నేడు—1979 వ సంవత్సరం జనవరి 13 వ తేదీన—వైభవోపేతంగా జరుగుతున్నది. అరవైయేళ్ళ ఆకులుగా అభ్యుదయపథంలో సాగే కాలచక్ర గమనాన్ని పూర్ణంగా, శ్రేయఃపర్వంగా దర్శించిన మానవుడు భవిష్యజ్జీవితం మరింత ఉజ్జ్వలంగా ముందుకు సాగటానికి మనఃపూర్వకంగా, వైదిక ధర్మంగా జరుపుకొనే పుణ్యవ్రతము, శాంతిసవనము షష్టిపూర్తి. భారతీయ సంస్కృతిని సమాదరించటమే కాక సమాచరించే సమున్నతశీల సంపన్నులైన డా. మర్రి చెన్నారెడ్డి గారి షష్టిపూర్తి మహోత్సవాన్ని యథావిధిగా సంభావించటం, వెలుగు పండుగగా వేడుక జరుపుకోవటం ఎంత సార్థకమో అంత ఔచిత్యం!

డా. చెన్నారెడ్డిగారు, కడచిన నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవ కంకితమై, తాము పుట్టిన గడ్డకు పేరు తెచ్చేటట్లు, సామాజికాభ్యున్నతిని సాధించటంలో సార్థకమైన పాత్రను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వికాసాభివృద్ధులకు వేయి విధాలుగా వారు కావించిన ప్రయోజనాత్మక దోహదాన్ని ప్రత్యేక ప్రతిపత్తితో పేర్కొనకపోతే మన రాష్ట్ర చరిత్ర సమగ్రతను సంతరించుకోదు.

డా. రెడ్డిగారు ప్రజలకు చేసిన, చేస్తున్న అపారమైన సేవకు హార్షచిహ్నంగా, చంద్రుని కొక నూలుపోగు చందంగా, వారి షష్టిపూర్తి శుభసమయాన 'అభినందన సంఘం' ఈ సంచికను వెలువరిస్తున్నది.

డా. రెడ్డిగారి జీవితంలో వెలుగొందే బహుముఖీనమైన వ్యక్తిత్వ తేజశ్శిఖరాలను దర్శించి, వారు వ్యక్తిగతంగానూ, సామాజిక పరంగానూ సాగించిన ఉద్యమాలనూ, సాధించిన అభ్యుదయాలనూ వివేచనాత్మకంగా సత్యసుందరంగా చిత్రించి, ఈ సంచిక నొక శిల్పకళా మందిరంగా దిద్ది తీర్చిన రచయితలకూ, రచయిత్రులకూ అభినందన సంఘం ధన్యవాదాల నర్పిస్తున్నది. రెడ్డిగారి ప్రతిభా ప్రాభవాలను సమీక్షించిన అక్షరశిల్పులు అభిరుచి కమనీయాలమైన ప్రక్రియలను చేపట్టి అనుభూతుల నావిష్కరించారు. చరిత్రలు, సమీక్షలు, వివేచనలు, విశ్లేషణలు, వాక్చిత్రాలు, వాస్తవ దృశ్యాలు, సంభాషణలు, స్వానుభవాలు—ఇలా వచన రచనలు వన్నెలు చింపుకున్నవి. అభినందనలూ, ఆశీస్సులూ కవితాకృతులలో జాలువారినవి. వెరసి, ఈ సంచికలోని తెలుగు విభాగం చక్కని చంపువులా ఇంపు సొంపారింది.

డా. రెడ్డిగారు ప్రజాసేవలో ప్రవేశించిన నాటినుండీ, ఇప్పటికీ, సామాన్య ప్రజానీకానికి ఆశాకిరణంగా, ఆశయ సాధకుడుగా, ఆపద్బాంధవుడుగా, ఆదర్శనాయకుడుగా నిలిచి, వారి ఆదరాభిమానాలను చూరగొనటమే కాకుండా, సాహితీవేత్తలకు, కవితా కళావిదులకు సాహిత్యరసపిండువుగా, ఆత్మబంధువుగానూ, చలనచిత్ర నాటకరంగ కళాకారులకు కళావివశుడుగా, కార్యసాధకుడుగానూ, ఆగమ యోగ వాస్తు జ్యోతిషాది భారతీయ శాస్త్ర కోవిదులకు శాస్త్ర మర్మ పరిజ్ఞాతగా, అభ్యుదయకామిగానూ, పరిపాలన సిబ్బందికి సమస్యలను పరిష్కరింపగల సమర్థుడుగా, భవిష్యద్దర్శనం గల ప్రజ్ఞామూర్తిగానూ, బాలలకు చెన్నారిన అన్నయ్యగా, అభ్యుదయ విద్యా గురువుగానూ, మహిళలకు సంస్కృతి పరిరక్షకుడుగా, సంస్కారాభి



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

లాషీగానూ, బడుగు వర్గాల వారికి పరమాప్తుడుగా, వేడిన వరాలిచ్చే వింతవేలుపుగానూ, మేధావులకు మనసు కెక్కిన మనీషిగాను వెలుగొందుతున్నారు. నిజానికి, సమాజంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలూ ఆయనను విశ్వాసపాత్రుడైన మిత్రునిగా పరిగణిస్తున్నారు. పరిస్థితులు పిలిచినప్పుడు, ప్రజలు ఆయనను తమ ఉత్సాహశక్తిగా, మార్గదర్శకుడుగా భావించి, ధైర్యంతో ఆయన వెంట పురోగమిస్తారు. డా. రెడ్డి గారిలో రూపుదాల్చిన మహోజ్జ్వల గుణాలన్నిటికీ ఈ సంచికలోని వ్యాసకర్తలు తమ రచనల్లో రమణీయ రుచిరాకృతులను సంతరించారు.

డా. రెడ్డిగారి కార్యక్షేత్రం అతి విస్తృతం. అది ఒక ఆంధ్రప్రదేశ్‌కే కాదు, అఖిల భారతానికి వ్యాపించి ఉన్నది. అనేక విధాలైన ప్రజాహిత కార్యాలతో ఆయన పరిచయలోకం అనంత హృదయక్షేత్రాలలో సౌజన్యసుమాలను వికసింపచేసింది. ఆ ఉత్తేజానికీ, ఆ ఉన్మీలనానికీ కారణాలైన వారి గుణగణాల నన్నింటినీ సమగ్రంగా సమీక్ష చేయటానికి ఈ సంచిక చాలదని మాకు తెలుసు. వారి అభిరుచులనూ, ఆశయాలనూ, ఆదర్శాలనూ, ఆచరణలనూ, దేశసేవా ధర్మాసక్తినీ, దీనజనావన ప్రసక్తినీ, క్రాంతిశీలాన్నీ, శాంతిపథాన్నీ, అచ్ఛమైన స్నేహ ప్రకృతినీ, స్వచ్ఛమైన చిత్తప్రవృత్తినీ విశేషంగా వివరించాలంటే రచన కొన్ని సంపుటాల్లో సాగవచ్చు. వారి జీవితచరిత్రరచయితలు ఆ బృహత్తర కార్యాన్ని చేపడతారని ఆశిస్తున్నాం.

ఈ సంచికను ఎంతో ముచ్చటగా ముద్రించి ఇచ్చిన బి. యస్. కె. ప్రెస్, మద్రాసువారు ప్రశంసార్హులు. ఎన్నో ఇబ్బందులున్నా, స్వల్పకాలంలోనే సమర్థవంతంగా ముద్రణను ముగించినందులకు వారికి అభినందన సంఘం కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

డా. రెడ్డిగారి మిత్రులు, హితులు, అభిమానులూ ఎందరో ఉత్సాహంగా, హృదయపూర్వకంగా తమ సహాయ సహకారాలను ఈ కార్యక్రమ విజయానికి అందించారు. వా రందరికీ అభినందన సంఘం ధన్యవాదా లర్పిస్తున్నది.

ఇంకా—'ఎందరో మహానుభావులు, అందరికీ వందనములు !'

**షష్టిపూర్తి అభినందన సంఘం.**

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# విషయసూచిక


| | | | | | |
|---|---|---|---|---|---|
| | తొలి పలుకు | | | | iii |
| 1. | మంగళశ్రుతి | (కవిత) | — | రాయప్రోలు సుబ్బారావు | 1 |
| 2. | ఉపద | (కవిత) | — | తుమ్మల సీతారామమూర్తి | 2 |
| 3. | జీవిత రేఖాచిత్రం | | — | పి. యశోదారెడ్డి | 3 |
| 4. | శస్త్రాన్ని అస్త్రంగా ప్రయోగించిన ప్రజ్ఞాశాలి | | — | గొట్టిపాటి బ్రహ్మయ్య | 11 |
| 5. | మహామనీషి | (కవిత) | — | దాశరథి | 13 |
| 6. | వెలుగుబాట | (కవిత) | — | పుట్టపర్తి నారాయణాచార్య | 14 |
| 7. | ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం సందర్భంగా డా॥ చెన్నారెడ్డిగారి సందేశం | | — | (ఆంధ్రపత్రిక నుండి) | 15 |
| 8. | ఆశీః | (కవిత) | — | దివాకర్ల వేంకటావధాని | 16 |
| 9. | ఆధునికాంధ్ర చరిత్రలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పాత్ర | | — | ఖండవల్లి లక్ష్మీరంజనం | 17 |
| 10. | అభినవ శుభాకాంక్షలు | (కవిత) | — | 'కరుణశ్రీ' | 26 |
| 11. | హైదరాబాదు స్వాతంత్ర్యోద్యమ వీరుడు | | — | డి. రామలింగం | 27 |
| 12. | షష్టిహాయనోపాయనము | (కవిత) | — | మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి | 42 |
| 13. | పంచరత్నములు | (కవిత) | — | వానమామలై వరదాచార్యులు | 43 |
| 14. | ధైర్యశాలి–ప్రతిభాశాలి | | — | బొమ్మకంటి సత్యనారాయణరావు | 44 |
| 15. | స్వయం నిర్మితవ్యక్తి | | — | వేములపల్లి భాస్కరరావు | 45 |
| 16. | కాకలుతీరిన కార్యసాధకుడు | | — | ఉమ్మెత్తల కేశవరావు | 47 |
| 17. | మీచేతిపని | (కవిత) | — | విద్వాన్ విశ్వం | 48 |
| 18. | డాక్టర్ చెన్నారెడ్డిగారి రాజకీయ జీవితంలో మలుపులు | | — | ఎం. ఎస్. రాజలింగం | 49 |
| 19. | ఉక్కుమనిషి | (కవిత) | — | పైడిపాటి సుబ్బరామశాస్త్రి | 54 |
| 20. | పట్టువిడవని విక్రమార్కుడు | | — | సురవరం వెంకటరెడ్డి | 56 |
| 21. | నిత్యం ఎదుగుతున్న నాయకుడు | | — | కోదాటి నారాయణరావు | 59 |




CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

| | | | | |
|---|---|---|---|---|
| 22. | తెలంగాణాభివృద్ధి-డా. చెన్నారెడ్డిగారు | | — టి. హయగ్రీవాచార్యులు | 61 |
| 23. | శుభశకము | (కవిత) | — ముదిగొండ వీరభద్రమూర్తి | 64 |
| 24. | ఆంధ్రుల ఆత్మబంధువు | | — ఎ. వి. యస్. ఆర్. ఆంజనేయులు | 65 |
| 25. | సువర్ణాక్షతలు | (కవిత) | — కేశవపంతుల నరసింహశాస్త్రి | 68 |
| 26. | చిరుకానుక | (కవిత) | — 'మల్లెమాల' | 69 |
| 27. | ధీరోదాత్తుడు | (కవిత) | — అంతటి నరసింహం | 70 |
| 28. | మా శ్రీవారు | | — సావిత్రీదేవి | 71 |
| 29. | మా నాన్న | | — రవి, శశి, వసు | 73 |
| 30. | విజయసారథి | | — సంగం లక్ష్మీబాయి | 75 |
| 31. | మంగళాక్షతలు | (కవిత) | — పి. యశోదారెడ్డి | 82 |
| 32. | చెన్నారెడ్డిగారితో మా వారు.... | | — ఉమాదేవి | 83 |
| 33. | హృదయాంజలి | (కవిత) | — ఎస్. టి. జ్ఞానానందకవి | 86 |
| 34. | డాక్టర్ చెన్నారెడ్డి - తెలుగు భాషా సంస్కృతులు | | — దేవులపల్లి రామానుజరావు | 87 |
| 35. | డాక్టర్ చెన్నారెడ్డిగారు—భక్తి సంస్కృతి సంప్రదాయములు | | — దివాకర్ల వేంకటావధాని | 89 |
| 36. | గంగా గోదావరి సంగమం | (కవిత) | — సి. నారాయణరెడ్డి | 93 |
| 37. | శిఖరిణీప్రణుతి | (కవిత) | — ఉత్పల సత్యనారాయణాచార్య | 94 |
| 38. | దక్షిణోత్తరాల సౌజన్యసేతువు | | — కప్పగంతుల లక్ష్మణశాస్త్రి | 95 |
| 39. | త్రిలింగదేశ శ్రేయశ్శంకరుడు | | — పి. వి. ఆర్. శర్మ | 99 |
| 40. | ఉపహారము | (కవిత) | — గుంటూరు శేషేంద్రశర్మ | 101 |
| 41. | క్రొత్త పిలుపు | (కవిత) | — ఆరిపిరాల విశ్వం | 102 |
| 42. | తేజశ్శిఖరాలు | (కవిత) | — జె. బాపురెడ్డి | 103 |
| 43. | సమాజ వికాసజ్యోతి | (కవిత) | — ఎన్. మాలకొండయ్య | 104 |
| 44. | డాక్టర్ చెన్నారెడ్డిగారి ఆలోచనాలోకం | | — జి. వి. సుబ్రహ్మణ్యం | 105 |
| 45. | చెన్నమంత్రి | (కవిత) | — ఉందేల మాలకొండారెడ్డి | 111 |
| 46. | వటవృక్షం | (కవిత) | — కొలకలూరి ఇనాక్ | 112 |
| 47. | మనసులోని మాటలు | | — భవనం వెంకట్రామారెడ్డి | 113 |
| 48. | అఖండ చైతన్య గోదావరి | (కవిత) | — బి. యన్. రెడ్డి | 116 |
| 49. | స్నేహానికి మరో పేరు చెన్నారెడ్డి | | — అక్కినేని నాగేశ్వరరావు | 117 |
| 50. | ఆదర్శ ప్రజాప్రతినిధి | | — ఎన్. టి. రామారావు | 121 |
| 51. | కృతార్థుడు | (కవిత) | — రావెళ్ల వేంకటరామారావు | 122 |




CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

| | | | | |
|---|---|---|---|---|
| 52. | సమష్టి మనిషి | | — బోయి భీమన్న | 123 |
| 53. | 'ప్రజా సేవే నాకు హద్దు' | | — రావూరు వెంకట సత్యనారాయణరావు | 129 |
| 54. | అక్షరాక్షతలు | (కవిత) | — మల్లెమాల వేణుగోపాలరెడ్డి | 132 |
| 55. | నా దృష్టిలో మన ముఖ్యమంత్రి | | — అగిశం వీరప్ప | 133 |
| 56. | బహుముఖ ప్రజ్ఞాశాలి | | — ఎస్. జనార్దనరెడ్డి | 135 |
| 57. | చలనచిత్ర పరిశ్రమకు పరమాప్తుడు | | — డి. వి. యస్. రాజు | 141 |
| 58. | దుర్బలవర్గాలకు అభయహస్తం | | — త్రిపురాన రాఘవదాసు | 143 |
| 59. | కర్మవీరుడు | (కవిత) | — గులాం యాసీన్ | 150 |
| 60. | కళాపోషకుడు | | — ఎ. ఆర్. కృష్ణ | 151 |
| 61. | వేయిరేకులతో వికసించిన వ్యక్తిత్వకుసుమం | | — యడ్లపాటి వెంకటరావు | 153 |
| 62. | సద్రత్నాలు | (కవిత) | — పీలా జంగయ్య | 154 |
| 63. | జోలెలు కావు-ఉద్యోగాలు విద్యావంతులైన నిరుద్యోగులకోసం ముఖ్యమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి నవీన పథకం | | — ఎస్. భాస్కరరావు. | 155 |
| 64. | తరగని చెన్ను | (కవిత) | — లక్ష్మీరమణ | 158 |
| 65. | పద్యరత్నహారః | (కవిత) | — కప్పగంతుల లక్ష్మణశాస్త్రి | 159 |
| 66. | శుభాశంసనమ్ | (కవిత) | — కే. రాజన్నశాస్త్రి | 160 |
| 67. | ముఖ్యమంత్రిగారితో ముఖాముఖి | | — పి. యశోదారెడ్డి | 161 |
| 68. | అన్నయ్యా! చెన్నయ్యా! | (కవిత) | — తిరుమల శ్రీనివాసాచార్య | 169 |
| 69. | దీధితి | (కవిత) | — శారదా అశోకవర్ధన్ | 170 |
| 70. | ఆశీః ప్రాంజలి | (కవిత) | — భారతి | 171 |
| 71. | మంగళాశాసనములు | | — "విరించి" | 172 |
| 72. | పునర్జన్మ | | — కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు | 173 |
| 73. | అభినందన చందనము | (కవిత) | — కలుగోట్ల విజయాత్రేయ | 176 |
| 74. | అభ్యుదయ పరంపరాభివృద్ధిగా.... | | — ఇ. ఎస్. జోషి | 177 |
| 75. | మంగళగీతి | (కవిత) | — దుర్గం తారాబాయి | 180 |
| | అనుబంధం | | | |
| | అక్షరశిల్పులు | | — | 181 |


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

మా ఆనంద్ మాయి

బొంబాయి
జనవరి 2, 1979

అమృత పథం వైపు పయనిస్తూ నీ జన్మ కాలాన్ని ప్రకాశవంతం చేసుకో. జన జనార్ధన సేవకు నిర్దేశితమైన కార్యాచరణలోనే విజయరహస్యం ఉంది. ఆశించిన లక్ష్యసిద్ధి కోసం చిరకాలం ఆయురారోగ్యాలతో జీవింతువుగాక!

మా ఆనంద్ మాయి

❋

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి
జగద్గురు శ్రీ శంకరాచార్య

కాంచీపురం
డిసెంబర్ 3, 1978

మానవ సేవయే మాధవ సేవ అంటారు. తన ప్రజా జీవిత ప్రారంభకాలం నుంచి ఈ ఆదర్శాన్ని అనుసరిస్తున్నారు డా. చెన్నారెడ్డిగారు అని తెలుసుకున్నప్పుడు ఎంతో ఆనందంగా ఉంది. ప్రజాసేవకుడుగా, రాజకీయ నిర్వహణా దక్షుడుగా తన రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశ ప్రజ లందరికీ సేవచేసే సదవకాశా లెన్నో ఆయనకు లభించాయి. అరవై యేళ్ళు నిండినప్పటికీ, ఇవాళ కూడా ప్రగాఢ సేవానిరతితో, లక్ష్యశుద్ధితో తను అభిమానించే ఉన్నతమైన నైతిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను దృష్టిలో ఉంచుకుని ప్రజా సేవను కొనసాగిస్తూనే ఉన్నారు.

హైందవ ధర్మం, సంస్కృతి ఆధారంగా గల ఉపయోగకరమైన ఆయన ప్రజా సేవ అనేక సంవత్సరాలు కొనసాగాలని ఈ షష్టిపూర్తి శుభ సమయంలో డా. చెన్నారెడ్డి గారికి జగద్గురు శుభాశీస్సులు అందచేస్తున్నారు. కామాక్షీదేవి, మహా త్రిపురసుందరి, చంద్రమౌళీశ్వరుల దివ్య కృపాకటాక్ష వీక్షణాలు ఎల్లప్పుడూ ఆయనపై ప్రసరించుగాక!

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

శ్రీమత్సుజయీంద్ర తీర్థ శ్రీపాదులవారు,
శ్రీ రాఘవేంద్రస్వామి మఠము,

మంత్రాలయము-518345
ఆదోని తాలూకా
కర్నూలు జిల్లా—ఆం. ప్ర.
డిసెంబరు 6, 1978

ప్రజాహితాసక్త బిరుదాంకితులును, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రియు నగు గౌ. డా. చెన్నారెడ్డిగారికి షష్ట్యబ్ది పూర్తి శాంతి మహోత్సవము 1979 జనవరి, 13 నాడు జరుగుచున్నదని తెలిసి సంతసించుచున్నాము. ఈ సందర్భమున ఆశీః పంచరత్నములను పంపించుచున్నాము. వారికి సకలైశ్వర్య ఆయురారోగ్యాభివృద్ధి కలుగు కొరకు అస్మదుపాస్య శ్రీ మూల రామదేవునియందును శ్రీ రాఘవేంద్ర స్వాముల వారి యందును విశేష ప్రార్థనలు చేయుచున్నాము.

నారాయణ స్మరణములు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య స్వాములవారు,
శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి మహాసంస్థానము,
పుష్పగిరి—కడపజిల్లా

క్యాంపు 10, పద్మరావ్ నగర్
సికింద్రాబాదు,
డిసెంబరు 4, 1978

డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారికి షష్ట్యబ్దిపూర్తి మహోత్సవము జరుపబడునని ఆ సందర్భమును పురస్కరించుకొని అభినందన సంచిక నొకదానిని వెలువరించ దలచుట సంతోషజనకము.

శ్రీ చెన్నారెడ్డిగారు స్వయముగ వైద్యులై యుండి, రాజకీయ రంగమున ప్రవేశించి, ఈ శాఖలో గల రుగ్మతలను పోగొట్టి, దేశమున శాంతి సౌభాగ్యముల నెలకొల్ప బద్ధకంకణు లగుట హర్షజనకము. శౌర్య పరాక్రమ పాండిత్యాదులు ఎన్ని యున్నను, దైవానుగ్రహము లేనిదే శోభించి ఫలజనకములు కాజాలవను ధర్మసూక్ష్మమును గుర్తెరిగిన శ్రీ రెడ్డిగారి ధర్మపరాయణతయే వారిని ఇంతవారినిగ చేసినది. వారి ధర్మదీక్ష ఆస్తిక్యము వలన ఆయన పరిపాలనలో ప్రజలు కూడ ధర్మతత్పరులై భగవదారాధనాసంజనిత సుఖ శాంతులు గలవారు అగుదురుగాక !

మర్రి వృక్షము అనంత శాఖోపశాఖలుగ విస్తరించునట్లు శ్రీ మర్రి చెన్నారెడ్డి గారి యశస్సు విస్తరిల్లుగాక. సకల ధార్మిక కార్యములందు సహకరించుచు సహధర్మచారిణి యైన వారి ధర్మపత్నిగారు చిర సౌభాగ్యముతో వర్ధిల్లుదురు గాక !

శ్రీ రెడ్డిగారి షష్ట్యబ్దిపూర్తి సమయమున వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీ శారదా చంద్రమౌళీశ్వరులు తమ కటాక్ష కృపావీక్షణముల ప్రసరింపజేయుదురు గాక !

ఇతి

నారాయణస్మృతయః
శ్రీ విద్యా నృసింహభారతీస్వామినః

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

స్వామి చిన్మయానంద

I-C/335
పొవాయ్ పార్క్ డ్రైవ్

నవంబర్ 23, 1978

హైందవ మతం శక్తియుతమైన మంచితనాన్ని ఆదర్శంగా ప్రబోధిస్తుంది. చేవ రహితమైన మంచిని నిరసిస్తుంది. అశక్తితో నిండిన సౌజన్యం, శక్తివంతమైన దుర్మార్గంతో తలపడినపుడు దుర్మార్గమే జయిస్తుంది. రామాయణంలో రాక్షసులు శక్తివంతమైన దుర్మార్గానికి, యజ్ఞం చేసే ఋషులు శాంతి ప్రపూరితమైన మంచితనానికి సంకేతాలు! దుర్మార్గులైన రాక్షసులు పెట్టిన బాధలను ఋషులు తట్టుకోలేక ప్రతిచోట అంతులేని అవస్థలకు లోనుకావలసి వచ్చిందని మనకు రామాయణం చెబుతుంది. ఆ తర్వాత విశ్వామిత్రుడు పదియేళ్ళ ప్రాయం గల దశరథ కుమారుని తీసుకొచ్చి రక్షణ కోసం యజ్ఞశాల ముందు నిలుపుతాడు. రాముడు రక్షగా నిలచిన ప్రతిచోటా రాక్షసులు నశిస్తారు. రావణుడు అంటే—శక్తివంతమైన దుర్మార్గం—రామునితో అంటే శక్తివంతమైన సన్మార్గంతో పోరాడినపుడు రాముడే జయిస్తాడు. అంటే మంచి మాత్రమే గెలుపొందు తుంది; దుర్మార్గం కాదు. సత్యమేవ జయతే న అనృతం.

డా. చెన్నారెడ్డిగారు ఎల్లప్పుడూ శక్తివంతమైన మంచిగానే కనబడుతారు. బలహీను లైన వారి మధ్య ఆరోగ్యవంతమైన గాలిలా, ప్రళయ ప్రభంజనంలా కనబడవచ్చు. అయితే ప్రగతిపథంలో ముందడుగు వెయ్యాలంటే మొదట మందగొడితనం నుంచి బయట పడాలి. తమ కార్యనిర్వహణాదక్షతతో మన నిర్వాహకులు తగినంత శక్తివంతులు కానప్పుడు, మన ఉత్సాహం ఎంత గొప్ప దైనప్పటికీ, మన కార్యక్రమాలు మరెంతటి ఉదాత్తమైనవి అయినప్పటికీ అనుకున్న సమయానికి పరిపూర్ణం కాలేవు.

డా. రెడ్డిగారిని అరవై ఒకటవ జన్మదిన శుభ సమయాన హృదయపూర్వకంగా అభినందిస్తూ, రాష్ట్రంలో త్వరిత ప్రగతి సాధించగల నూతన శకం కోసం ఎదురు చూస్తున్నాను.

స్వామి చిన్మయానంద

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

శ్రీ స్వామి ఓంకార్

తోటపల్లి కొండలు
తూర్పుగోదావరి జిల్లా
నవంబర్ 29, 1978

మన ప్రియతమ ఆదర్శ ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డిగారి షష్ఠిపూర్తి సంతోష సమయంలో వారి, వారి సతీమణి సావిత్రీదేవి, వారి పిల్లల ఆయురారోగ్యాల కోసం, శాంతి సౌఖ్యాల కోసం, ఆశ్రమవాసులు, గురుకుల విద్యార్థులు ప్రార్థనలు జరుపుతున్నారు.

డా. రెడ్డిగారి కుటుంబం దివ్యమంగళ ఆశీస్సులు పొందాలని, ఈ శుభసమయాన శాంతి ఆశ్రమంలో ప్రార్థనలు జరుపుతున్నాము.

స్వామి ఓంకార్

❋

కె. సాయికుమార్

సికింద్రాబాద్-500 003
జనవరి 3, 1979

దేశభక్తి ప్రపూరితులైన ప్రజానాయకులు, దైవభక్తి సంపన్నులు అయిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిగారిని గురించి ఎంత ప్రశంసించినప్పటికీ ఆయన శక్తివంతమైన వ్యక్తిత్వానికి సరిపోదు.

ఆయన విస్తృతమైన అనుభవాలతో ఆంధ్ర ప్రదేశ్ పౌరులను ఉన్నత జీవిత ప్రమాణాలకు నడిపించగలరని విశ్వసిస్తున్నాను.

మన పవిత్ర దేశసేవకోసం, దేవుడు ఆయనకు మరిన్ని శక్తి సామర్థ్యాలు ప్రసాదించుగాక !

డా. చెన్నారెడ్డి, శ్రీమతి సావిత్రీరెడ్డి ఉన్నత సంక్షేమం కోసం తన శుభాశీస్సులను ప్రసాదించాలని షిర్డీ సాయిబాబాను మనసారా ప్రార్థిస్తున్నాను.

కె. సాయికుమార్
(షిర్డీ సాయిపాద భక్త)

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఎస్. సంజీవరెడ్డి

రాష్ట్రపతి భవన్
న్యూ ఢిల్లీ 110 004
ఇండియా

నవంబర్ 30, 1978

డా. ఎం. చెన్నారెడ్డిగారి మిత్రులు, అభిమానులు జనవరి 13, 1979 న ఆయన షష్టిపూర్తి జరుపనున్నారని తెలుసుకుని సంతోషిస్తున్నాను. మూడు దశాబ్దాలకు పైగా ఆయన రాష్ట్రానికి, దేశానికి సమర్థవంతమైన సుస్థిరమైన సేవ చేస్తున్నారు.

ఈ సంతోష శుభ సందర్భంలో డా. చెన్నారెడ్డిగారికి హార్దిక అభినందనలు తెలియజేస్తూ, ఆయన ఇంకా అనేక సంవత్సరాలు ఫలప్రదమైన ప్రజాసేవ చేయాలని ఆశిస్తున్నాను.

ఎస్. సంజీవరెడ్డి

❋

బి. డి. జెట్టి
ఉపాధ్యక్షుడు
ఇండియా

న్యూఢిల్లీ
డిసెంబర్ 5, 1978

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సందర్భంగా జనవరి 13, 1979 న ఉత్సవం జరుపనున్నారని, ఈ సందర్భంగా అభినందన సంచిక వెలువరిస్తూ ఆయనకు సమర్పించ నున్నారనీ తెలిసింది. వేడుకలు జయప్రదం కావాలనీ, డా. చెన్నారెడ్డిగారు అనేక సంవత్సరాలు ఫలప్రదమైన సేవ చేయాలనీ ఆశిస్తున్నాను.

బి. డి. జెట్టి

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

జయప్రకాశ్ నారాయణ్

కాదంకుఆన్, పాట్నా
బీహార్, ఇండియా

నవంబర్, 19, 1978

డా. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సందర్భంగా మీరు అభినందన సంచిక వెలువరించ నున్నారని తెలుసుకుని సంతోషిస్తున్నాను. దేశ కార్యకలాపాలలో తమ కృషిని కొనసాగించడానికి భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

నా హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తున్నాను.

జయప్రకాశ్ నారాయణ్

వి. వి. గిరి

58, గిరి రోడ్
మద్రాసు-600 017

డిసెంబర్ 15, 1978

హైదరాబాదు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలలో మంత్రిగానూ,—ఆ తర్వాత నేను భారత అధ్యక్షుడుగా ఉన్నప్పుడు—కేంద్ర ఉక్కు గనుల మంత్రిగానూ డా. చెన్నారెడ్డిగారు నాకు రెండు దశాబ్దాలుగా పరిచితులు. ఆయన ప్రతిభావంతమైన పరిపాలనాదక్షుడు. రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలలో ఉదాత్తమైన సేవ చేస్తున్నారు. నేను భారత అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఆయన ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా ఉండేవారు. ఆ సమయంలో **BIJNOR** విషయంలో ఆయన ఎంతో సహాయ సహకారా లందించారు. ఉద్యోగ విరమణ చేసిన సైనికుల కుటుంబాల కోసం అడవిని ఛేదించి ఆ ప్రదేశంలో ఒక కాలనీ ఏర్పాటు చేశాము. దీనివల్ల అక్కడ ప్రస్తుతం వేలాది సైనికుల కుటుంబాలకు స్థిరనివాసం లభించింది. డా. చెన్నారెడ్డిగారు గవర్నరుగా లక్షలాది రూపాయల నిధిని కేటాయించడమే కాకుండా వ్యవసాయం చేయడానికి పొలాలు కూడా మంజూరు చేశారు. రామ గంగానది నుంచి కాలువలు త్రవ్వి నీటి సరఫరా చేయడంతో ఒకప్పుడు పులులు, పాములు నిలయంగా ఉండిన అరణ్య ప్రాంతం ఈనాడు సస్యశ్యామలంగా అలరారుతోంది. డా. చెన్నారెడ్డిగారి సహాయంతో, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నీటి పారుదల మంత్రుల సహాయ సహకారాలతో ఈనాడు అక్కడివారు గోధుమను సమృద్ధిగా పండింప గల్గుతున్నారు. దీనితోపాటు, ఉద్యోగ విరమణ చేసిన సైనికుల పిల్లల కోసం ఒక కళాశాల నిర్మింపబడింది. అక్కడ వేలాది మంది చదువుతున్నారు.

డా. చెన్నారెడ్డిగారు ఈ విషయాలలో శ్రద్ధతో వారి అవసరాలు తీర్చడానికి, సహాయపడడానికి ఎల్లప్పుడూ సంసిద్ధులుగా ఉండేవారు. అందుకు ఉత్తర ప్రదేశ్ ప్రజలు తమ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ఇవాళ ఆయన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కావడంలో ఆశ్చర్యం లేదు. అక్కడి సామాన్య ప్రజల ప్రయోజనాలకు ఆయన ఎన్నో నిర్మాణాత్మక పథకాలు రూపొందించగలరని ఆశిస్తున్నాను. ఆయన నిండుగా నూరేళ్లు జీవించి మాతృదేశ సేవ చేయగలరని విశ్వసిస్తున్నాను.

వి. వి. గిరి

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

కె. సి. అబ్రహామ్
గవర్నర్
ఆంధ్రప్రదేశ్

రాజ్ భవన్
హైదరాబాదు-500 041
డిసెంబర్ 20, 1978

వయసూ పరిపక్వత ఒకే నాణానికి రెండు ప్రక్కలన్నా విడదీయలేనివి. అయితే కొందరి విషయంలో ఈ పరిపక్వత వయసును అధిగమించి మేధస్సుతో పరిమళించి సాంఘిక స్థితిగతులు, జీవితంలోని సంక్లిష్ట సమస్యల పట్ల ప్రగాఢమైన అవగాహన ఏర్పరచుకునే దృష్టిని అందిస్తుంది. అదే మనిషిని మహనీయునిగా చేసి, తాను ఏ రంగంలో ఉన్నప్పటికీ తోటి మానవులను వెలుగుబాటలో నడిపించడానికి కావలసిన శక్తిని ప్రసాదిస్తుంది.

డా. ఎం. చెన్నారెడ్డిగారు సహజమైన తన నాయకత్వ గుణాలతో, పరిపాలనా దక్షత, సామర్థ్యాలతో కోట్లాది తెలుగు ప్రజా హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకోగలిగారు. ఆయనతో నాకు స్వల్ప పరిచయమే. ఈ కొద్ది పరిచయంలోనే నన్నెంతో ఆకట్టుకున్నారు. సూక్ష్మదృష్టి, శక్తి సామర్థ్యాలు, సునిశితమైన మేధా సంపత్తితో రాష్ట్రాన్ని సమున్నత సౌభాగ్య శిఖరాలకు నడుపుతున్నారు. ఈ విశేషాంశాలు—సేవానిరతియే ఆయన ప్రాణం, ఊపిరి అని చాటుతున్నాయి. ఆయన మొక్కవోని ధైర్యం, ఉత్సాహం, సేవానిరతి, అన్నిటికన్నా మించి సాటిలేని దూరదృష్టి—రాష్ట్రానికి సరియైన మార్గం నిర్దేశించి ప్రకాశవంతమైన భవిష్యత్తును దృఢతరం చేస్తున్నాయి.

షష్టిపూర్తి జరుపుకుంటూన్న ఈ శుభసమయంలో డా. చెన్నారెడ్డిగారికి, శ్రీమతి చెన్నారెడ్డిగారికి నా హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ ఉత్సవాలు జయప్రదం కావాలని ఆశిస్తున్నాను. ఆయురారోగ్యాలు, శాశ్వతమైన శక్తి సామర్థ్యాలు, అంతులేని ఆనందం ప్రసాదించి మునుముందు రానున్న సంవత్సరాలలో కూడా ఆయన ప్రజాసేవను కొనసాగించడానికి ఆశీర్వదించాలని సర్వ శక్తియుతుడైన దేవుని ప్రార్థిస్తున్నాను.

కె. సి. అబ్రహామ్

❋

కె. బ్రహ్మానంద రెడ్డి
పార్లమెంటు సభ్యుడు
లోక్ సభ

11, ఫిరోజ్‌షా రోడ్
న్యూ ఢిల్లీ-110 001
డిసెంబర్ 1, 1978

జీవితంలో షష్టిపూర్తి ఒక విశిష్టమైన సంఘటన. సంఘటనాత్మకమైన అరవై యేళ్ళ పూర్తి చేసుకోనున్న సమయంలో డా. చెన్నారెడ్డిగారిని సన్మానించడం సముచితం.

ప్రజా జీవితంలో సన్నిహితుడిగా, మంత్రి మండలిలో సహచరుడిగా ఆయన నాకు రెండు దశాబ్దాలుగా తెలుసు. కొన్ని సందర్భాలలో కటువుగా వ్యవహరించినట్లు కనిపించినప్పటికీ ఆయన శక్తి సామర్థ్యాలతో కష్టపడి పనిచేసేవారు. ఆయన నాతో ఉన్నారు. నాకు వ్యతిరేకంగానూ ఉన్నారు. ఎలా ఉన్నా ఆయనకు ఆయనే సాటి.

నేను వయసులో పెద్దవాణ్ణి కాబట్టి ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో భావి కార్యక్రమాలలో శక్తివంతంగా జయప్రదంగా పాల్గొనాలని ఆశీర్వదిస్తున్నాను.

కె. బ్రహ్మానంద రెడ్డి

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

డి. దేవరాజ్ అర్స్
ముఖ్యమంత్రి
కర్ణాటక

విధాన సౌధ
బెంగుళూరు-560 001

డిసెంబర్ 16, 1978

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సముచిత రీతిలో జరుపబడుతుందని తెలుసుకొని సంతోషిస్తున్నాను.

జీవితంలో షష్టిపూర్తి మరువరాని మైలురాయి. చెన్నారెడ్డిగారు వంటి బహుముఖ ప్రజ్ఞాశాలి విషయంలో ఈ వేడుక జరపడం ఆయన మిత్రులకు, అనుచరులకు ఆయన పట్ల గల ప్రేమాభిమానాలను వ్యక్తం చేయడానికి మాత్రమే కాదు. అందరికీ ఆయనను ప్రేమపాత్రునిగా చేసిన ఆయనలో ఉన్న సహృదయత, సుగుణాలను తమలో పెంపొందించుకోడానికి పోటీ పడాలి.

వివిధ పదవులలో ఉంటూ దేశానికి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలతో సమున్నత స్థానం పొందారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికొక లక్ష్యం, మార్గం చూపారు. ఆయనలోని ఉదాత్తమైన శక్తిసామర్థ్యాలు పేదలను, దళిత వర్గాలను ఉద్ధరించడంలో ఆయనకు ఉన్న ఉద్వేగభరితమైన సేవానురక్తి, ఉత్సాహం ఎందరికో ప్రేరణ కల్గించి మార్గదర్శకంగా కొనసాగగలదు.

ఈ ఆనంద శుభ తరుణంలో చెన్నారెడ్డిగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

డి. దేవరాజ్ అర్స్

❋

ఉమాశంకర్ దీక్షిత్

1, హజ్రత్ మహల్ రోడ్
కంటోన్మెంట్
లక్నో

డిసెంబర్ 27, 1978

డా. చెన్నారెడ్డిగారి శక్తి సామర్థ్యాలను గురించి వినివున్నప్పటికీ, పదేళ్ళ క్రితమే— ఆయన ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆయనతో ప్రత్యక్షంగా పరిచయం ఏర్పడింది. ఆనాటి మా పరిచయం క్రమక్రమంగా అభివృద్ధి చెంది వ్యక్తిగత స్నేహంగా, రాజకీయ మైత్రిగా వికసించింది. డా. రెడ్డిగారు చాలా ధైర్యశాలి. ఆంధ్రప్రదేశ్ సాంఘిక, ఆర్థిక ప్రగతికి, సర్వతోముఖాభివృద్ధికి దీక్షతో కృషి చేస్తున్నారు. తెలంగాణా పురోగతికి ఆయన ఎంతో పాటుపడ్డారు. అందువల్ల ఎన్నో అపోహలకు గురి అయ్యారు. అవరోధాలను ధైర్యంగా ఎదుర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలయిన రాయలసీమ, సర్కారు జిల్లాల ప్రగతికి కూడా కృషి చేస్తున్నారు. ప్రజల విషయంగా ఒక నిబద్ధత యేర్పరచుకున్న తర్వాత రాజీపడడ మనేది ఆయనకు చాలా కష్టమైన పని. నిజానికి నాకు తెలిసినంతవరకు ఆయన ఎప్పుడూ రాజీపడలేదు. నాయకత్వ లక్షణాలన్నీ ఆయనలో ఉన్నాయి. ఆయన అనుభవశాలియైన పరిపాలనాదక్షుడు. అనుకున్నది సాధించగల సమర్థుడు.

డా. చెన్నారెడ్డిగారు విభిన్న రాజకీయ, సాంఘిక, ఆర్థిక వర్గాల సుహృద్భావం మన్నన పొందగలిగారు. సమర్థవంతులైన ఆంధ్ర ప్రదేశ్ ప్రజల మేధాశక్తికి అనుగుణంగా ఆయన పరిపాలనలో శాశ్వతమైన సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తూంది. భారత దేశ చరిత్రలో ఆయనకు చిరస్మరణీయమైన స్థానం ఉంటుందనడంలో సందేహం లేదు.

ఉమాశంకర్ దీక్షిత్

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

చంద్రశేఖర్
పార్లమెంటు సభ్యుడు
లోక్ సభ

3, సౌత్ ఎవెన్యూ రోడ్
న్యూ ఢిల్లీ-110 011
డిసెంబర్ 1, 1978

డా. ఎం. చెన్నారెడ్డిగారి అరవై ఒకటవ జన్మదిన శుభ సమయంలో నా శుభాకాంక్షలు ఆనందంతో అందజేస్తున్నాను.

ఒకరి అభిప్రాయాలు, ఆలోచనలు, ఉత్సాహం మాత్రమే కాకుండా వారు సమాజానికి, దేశానికి చేసిన సేవ, సాధించిన విజయాలు వివరంగా తెలుసుకోడానికి వారి అరవై యేళ్ల జీవితం ఉపకరిస్తుంది. డా. చెన్నారెడ్డిగారి సేవానిరతికి, నాయకత్వ లక్షణాలకు మనం కృతజ్ఞతలు తెలుపుకోవాలి.

ఇంకా అనేక సంవత్సరాలు ప్రేరణాత్మకమైన సేవ చేయాలని ఆయనకు నాతోపాటు అందరూ శుభాకాంక్షలు అందజేయగలరని నాకు తెలుసు.

చంద్రశేఖర్

కె. సి. పంత్, ఎం. ఏ.
జనరల్ సెక్రటరీ
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ

3, రాయ్‌సినా రోడ్
న్యూ ఢిల్లీ-1
డిసెంబర్ 12, 1978

డా. ఎం. చెన్నారెడ్డిగారిని 'షష్టిపూర్తి' సందర్భంగా జనవరి 13, 1979న సన్మానించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలుసుకుని చాలా సంతోషిస్తున్నాను.

డా. రెడ్డిగారు నాకు అనేక సంవత్సరాలుగా పరిచితులు. కేంద్ర మంత్రిగా, తెలంగాణా ఉద్యమ నాయకులుగా, ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా, ఇవాళ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన్ను చూస్తున్నాను. శక్తివంతమైన వ్యక్తిత్వం, నిర్వహణా దక్షత గల వారాయన. తెలంగాణా పోరాట సమయంలో ఆయనతో ఎన్నో సుదీర్ఘమైన సంప్రదింపులు జరిపాను. అందువల్ల ఆయన పట్టుదల, అప్పటి పరిస్థితులమీద ఆయనకున్న అదుపు అర్థమయింది. ఒకమాట చెప్పారంటే చాలా క్లిష్టపరిస్థితిలో కూడా దానిని తప్పేవారు కారు. ఈ శుభసమయంలో వెలువరించనున్న సన్మాన సంచిక ఆయన దేశ సేవలను వెలుగులోకి తేవడంలో విజయవంతం కాగలదని విశ్వసిస్తున్నాను.

ఉత్సవం జయప్రదం కావాలని ఆశిస్తున్నాను.

కె. సి. పంత్

కర్పూరి ఠాకూర్
ముఖ్యమంత్రి
బీహార్

పాట్నా
డిసెంబర్ 21, 1978

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి మహోత్సవాలు జరుగుతున్న ఈ శుభ సమయంలో నా శుభాకాంక్షలను, అభినందనలను తెలియజేస్తున్నాను. ఆయన ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించి దేశసేవ చేయాలని ఆశిస్తున్నాను.

కర్పూరి ఠాకూర్

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఎస్. బి. పవార్
ముఖ్యమంత్రి
మహారాష్ట్ర

క్యాంప్
నాగపూర్
డిసెంబర్ 4, 1978

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి షష్టిపూర్తి సందర్భంగా జనవరి 13, 1979 న అభినందన సభ ఏర్పాటు చేస్తున్నారనీ, దీనికి జ్ఞాపకంగా డా. రెడ్డిగారి జీవిత విశేషాలను సాధించిన విజయాలను వివరిస్తూ పలువురు ప్రముఖుల రచనలతో అభినందన సంచిక వెలువరిస్తున్నారనీ తెలుసుకుని సంతోషిస్తున్నాను.

సమర్థవంతమైన, శక్తివంతమైన డా. రెడ్డిగారి నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రతి రంగంలోనూ ముందడుగు వేస్తూ ఉంది. ఈ శుభ సమయంలో డా. రెడ్డిగారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో సౌభాగ్యవంతమైన జీవితం కొనసాగించాలని ఆశిస్తున్నాను.

ఎస్. బి. పవార్

❋

బాబూభాయి జె. పటేల్
ముఖ్యమంత్రి

సచివాలయ
గాంధీనగర్-382 010
డిసెంబర్ 26, 1978

డా. ఎం. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి ఉత్సవం జరుపనున్నారనీ, ఈ సందర్భంగా అభినందన సంచిక వెలువరించ నున్నారనీ తెలుసుకుని సంతోషిస్తున్నాను.

డా. రెడ్డిగారి రాజకీయ జీవితం ఆంధ్ర యువజన సమితి, విద్యార్థి కాంగ్రెస్ స్థాపనతో ఆయన విద్యార్థి దశలోనే ప్రారంభ మయింది. హైదరాబాద్ రాష్ట్రంలో వ్యవసాయ శాఖామంత్రిగా ఉంటూ, 1953 సం. రోమ్ నగరంలో జరిగిన ప్రపంచ వ్యవసాయదారుల మహాసభలో భారతీయ ప్రతినిధి బృంద నాయకులుగా పాల్గొన్నారు. 1955 సం. రోమ్ నగరంలో జరిగిన ఎఫ్. ఏ. వో. మహాసభకు భారతీయ ప్రతినిధి బృంద ఉపనాయకులుగా పాల్గొన్నారు. కొన్నాళ్ళు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రిగాను, కేంద్రంలో ఉక్కు, గనుల శాఖామంత్రిగానూ, తర్వాత ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గానూ ఉన్నారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఈవిధంగా డా. రెడ్డిగారు వివిధ పదవులను నిర్వహించి రాష్ట్రానికి, దేశానికి ఎంతో సేవ చేశారు. దేశసేవలో ఆయనకు ఆయురారోగ్యాలు ఆశిస్తున్నాను.

బాబూభాయి జె. పటేల్

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

పి. కె. వాసుదేవన్ నాయర్
ముఖ్యమంత్రి
కేరళ

తిరువనంతపురం
డిసెంబర్ 12, 1978

షష్టిపూర్తి సందర్భంగా జనవరి 13, 1979 న డా. చెన్నారెడ్డిగారు సన్మానింప బడ మన్నారని తెలిసి చాలా సంతోషిస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ఆర్థికాభివృద్ధికి, సంక్షేమానికి డా. రెడ్డిగారు చేసే కృషి సుప్రసిద్ధమైనది. సామాన్య మానవుని అభ్యున్నతికి ఆయన తన సుదీర్ఘమైన రాజకీయ జీవితం అంకితం చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ప్రగతికి దేశ ప్రజల శ్రేయస్సుకు పాటుపడుతూ ఫలప్రదమైన సుదీర్ఘ జీవితం కొనసాగించాలని ఈ శుభ సమయంలో నా శుభాకాంక్షలు అందజేస్తున్నాను.

వాసుదేవన్ నాయర్

❋

ఎస్. జి. కకోడ్కర్
ముఖ్యమంత్రి
గోవా, డామన్ & డయ్యు

సెక్రటేరియట్
పనాజీ
డిసెంబర్ 4, 1978

జనవరి 13, 1979 న జరుగనున్న డా. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి వేడుకల ఆహ్వానం అందింది. అందుకు నేను ఆనందిస్తున్నాను.

ఇంతకుముందే నిర్ణయించుకున్న కొన్ని అనివార్య కార్యక్రమాల ఒత్తిడివల్ల ఉత్సవంలో పాల్గొనడానికి అవకాశం లేకుండా పోయింది. పి ముఖ్యమంత్రి జీవితంలో ప్రధానమైన ఈ శుభ సందర్భంలో నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆయనకు విజయం ఆశిస్తున్నాను.

ఎస్. జి. కకోడ్కర్

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఎం. జి. రామచంద్రన్
ముఖ్య మంత్రి
తమిళనాడు

ఫోర్టు సెయింట్ జార్జ్
మద్రాసు-600 009
డిసెంబర్ 23, 1978

డా. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సందర్భంగా జనవరి 13, 1979 న సన్మానించ నున్నారని తెలుసుకుని సంతోషిస్తున్నాను. భారతమాత సేవలో విశిష్టుడుగా పేరు తెచ్చు కున్న ప్రముఖునికి ఇలా సన్మానం జరగడం సముచితమే. భారత ప్రజానీకానికి ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అమూల్యమైన సేవలు చేసి విశిష్టమైన విజయాలు సాధించిన జీవితం ఆయునది. జాతీయ స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను ఎన్నో పదవులను అలంక రించి సమర్థవంతంగా నిర్వహించా రాయన. డా. చెన్నారెడ్డిగారు ప్రారంభ దశలో విద్యార్థి కాంగ్రెసు ఉద్యమాలు జరపడం; ఆంధ్ర మహాసభ, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వహించడం ఇవాళ చరిత్రలోని భాగా లయినాయి. వ్యవసాయ, ఆహార శాఖా మంత్రిగా, ప్రణాళికా పునరావాస శాఖా మంత్రిగా ఆయన చేసిన సేవలు సుప్రసిద్ధమైనవి. భారతీయ వ్యవసాయ రంగంలోని సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన గల ఆయన 1953—సం. రోమ్ నగరంలో జరిగిన ప్రపంచ వ్యవసాయదారుల మహాసభలలో—భారత ప్రతినిధి బృందానికి నాయకులుగా పాల్గొన్నారు. 1955 సం. రోమ్‌లో జరిగిన ఎఫ్. ఏ. వో. మహాసభకు భారతీయ ప్రతినిధి బృంద ఉప నాయకులుగా పాల్గొనే గౌరవం ఆయనకే దక్కింది. ఇంతకుముందు మంత్రిగానూ, ప్రస్తుతం ముఖ్యమంత్రిగానూ తన స్వరాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్‌కు సేవ చేస్తున్నారు. పరిపాలనా రంగంలో ఆయన అనుభవం చాలా విస్తృతమైనది. ఏ పదవిని చేపట్టినా దాని నిర్వహణలో ఆయన ప్రత్యేకమైన ముద్ర కనిపిస్తుంది. కేంద్ర ప్రభుత్వంలో ఆయన ఉక్కు, గనుల శాఖామంత్రిగా ఉన్నది స్వల్ప కాలమే. అయినా ఆయన సాధించిన విజయాలు చెప్పుకోదగినవి. ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా కొంతకాలం ఉత్తమమైన సేవ చేశారు. ఇవాళ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, రాష్ట్ర రాజకీయ రంగంలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ ప్రముఖ పాత్ర వహిస్తున్నారు.

ఆయన ఎప్పుడూ ఆదృష్టవంతులుగా ఉండాలని, ఆయన ప్రయత్నాలన్నీ విజయ వంతం కావాలని ఆశిస్తూ—భారతీయ ప్రజా సేవలో ఆయన మరిన్ని పుట్టిన రోజులు జయప్రదంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను.

ఎం. జి. రామచంద్రన్

❋

మోహన్ ధారియా

న్యూఢిల్లీ
డిసెంబర్ 23, 1978

డా. చెన్నారెడ్డిగారు అరవైయేళ్ళు పూర్తి చేస్తున్నారని, ఈ సందర్భంగా సన్మాన సంచిక వెలువరించ నున్నారనీ తెలుసుకుని చాలా సంతోషిస్తున్నాను.

వ్యక్తిగతమైన బంధాలు, కుటుంబ సంబంధమైన బాధ్యతలు లేకుండా అనుభవం ద్వారా సాధించిన పరిపక్వతతో సంఘ సంక్షేమ కార్యక్రమాలకు తమ్ము అర్పించుకునే వయసు అరవైయేళ్ళు—అన్నది సంప్రదాయ అభిప్రాయం. అంటే ఆరోగ్యవంతుడైన అరవైయేళ్ళ మనిషి సామాజిక సంపద అన్నమాట. ఇంకా డా. చెన్నారెడ్డిగారు లాంటి ఉన్నతమైన వ్యక్తి సమాజానికి మరెంతో విలువైన సంపద లాంటివారు.

డా. చెన్నారెడ్డిగారు ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షిస్తున్నాను.

మోహన్ ధారియా

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

బి. గోపాల రెడ్డి

'సుదర్శన మహల్'
నెల్లూరు
డిసెంబర్ 4, 1978

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సంతోష సమయంలో నా హార్దిక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఆయన రాజకీయ జీవిత పథంలో ప్రజానాయకుడుగా, మంత్రిగా ప్రజల సమస్యలను ముఖ్యంగా రైతుల సమస్యలను ఆకళింపు చేసుకోగలిగారు. డా. చెన్నారెడ్డిగారికి తెలంగాణా జిల్లాలలో వ్యక్తిగత అనుచరులు ఎందరో ఉన్నారు.

డా. రెడ్డిగారు శక్తి సామర్థ్యాలకు, నాయకత్వానికి పేరు గాంచినవారు. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషలలో అనర్గళంగా ఉపన్యసించి ప్రేక్షకులను ఆకట్టుకోగల మంచి వక్త. రాజకీయ జీవితంలో కొన్ని అవరోధాలు ఎదురైనప్పటికీ డా. చెన్నారెడ్డిగారు శక్తి సామర్థ్యలతో, సంకల్పబలంతో వాటిని తనకు అనుకూలంగా మార్చుకుని ముందడుగు వేయగలిగారు. కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగానూ, ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గానూ ఆయన పదవులు నిర్వహించారు. స్వరాష్ట్ర రాజకీయాలలో తీవ్రంగా పాల్గొనవలసి రావడంతో గవర్నర్ పదవిలో పూర్తి కాలం ఉండలేక పోయారు. 1978 మార్చిలో జరిగిన సాధారణ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి అయ్యారు.

డా. రెడ్డిగారు ఆధ్యాత్మిక చింతన గలవారు. కానీ రాజకీయాలలో తీవ్రంగా పాల్గొంటున్నారు. ఆయన శిక్షణ పొందింది వైద్య వృత్తిలో. అంచేత విజ్ఞానం, మతం, రాజకీయాలు కలబోసిన వ్యక్తిత్వం ఆయనది. ఆయన కోపంగానూ ఉండగలరు. ప్రశాంతంగానూ ఉండగలరు. ఆయన పరిపాలనాదక్షుడు మాత్రమే కాదు. పోరాట వీరుడు కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే డా. చెన్నారెడ్డిగారిలో నాయకత్వ లక్షణాలన్నీ ఉన్నాయి.

ప్రజాసేవలో ఆయనకు సర్వ విజయాలూ కోరుకుంటున్నాను.

బి. గోపాల రెడ్డి

❋

సి. వి. నరసింహన్
యునైటెడ్ నేషన్స్
న్యూయార్క్. ఎన్. వై. 10017

క్యాంప్ : మద్రాసు
డిసెంబర్ 6, 1978

డా. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సందర్భంగా ఆయన మిత్రులు, అభిమానులు కొందరు సన్మాన కమిటీని ఏర్పాటు చేశారని తెలుసుకుని ఆనందిస్తున్నాను.

కొన్ని దశాబ్దాలుగా ఆయన ప్రజా జీవిత అభిమానిగా ఉంటూన్న నేను ఈ సంతోష సమయంలో ఆయనను అభినందించడంలో అమితానందం పొందుతున్నాను. క్షణం తీరిక లేని రాజకీయ జీవితంలో ఉంటూనే సాంఘిక, సాంస్కృతిక కార్యకలాపాలకు కూడా కొంత సమయం కేటాయించడం ఆయన ప్రత్యేకత. రాజకీయ నాయకులుగా ఉంటూనే రాజకీయాలలోని తక్షణ అత్యవసరాలకు లోనుకాకుండా తనకంటూ ఒక పద్ధతి, ప్రవర్తనా నియమావళి ఏర్పరచుకుని దానిని అనుసరించి తన రాజకీయ కార్యకలాపాలను, వ్యక్తిగత జీవితాన్ని పరిదిద్దుకుంటూ "దార్శనికుడు—రాజు" ఆదర్శాన్ని అనుసరించే వారాయన!

క్లుప్తమైన ఈ సందేశం ద్వారా ఈ సంతోష సమయంలో డా. చెన్నారెడ్డిగారికి నమస్కరించి, హృదయపూర్వక ఆశీస్సులు హార్దిక శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

రానున్న దశాబ్దాలలో ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాకుండా యావద్భారత రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో ఆయన మహోన్నతమైన కృషి కొనసాగగలదని విశ్వసిస్తున్నాను.

సి. వి. నరసింహన్

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

గోడె మురహరి
డిప్యూటీ స్పీకర్
లోక్ సభ

25, తుగ్లక్ రోడ్
న్యూ ఢిల్లీ-110011

డా. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సందర్భంగా జనవరి 13, 1979 న సన్మానించ మన్నారని తెలుసుకుని సంతోషిస్తున్నాను.

డా. చెన్నారెడ్డిగారు స్వాతంత్ర్య సమర యోధులుగా, రాజకీయ నాయకులుగా మొదట హైదరాబాద్ రాష్ట్రంలోనూ, ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనూ ఎన్నో సాధకబాధకాలు చవిచూశారు. విసుగుచెందని ప్రయత్నంతో, నిర్విరామ కృషితో, త్యాగంతో రాజకీయ రంగంలో రాణించారు. ఆవిధంగా ఎందరినో తన అనుచరులుగా చేసుకోగలిగారు. ఆయన చేసే ప్రతి పనిలోనూ వ్యక్తిగతమైన ప్రత్యేక శ్రద్ధ కనబడుతుంది. ఆయన అనుచరులూ అంతే. అందువల్లనే వారు అన్ని ఒడుదుడుకులలోనూ ఆయన నాయకత్వం అంగీకరిస్తున్నారు.

రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ మంత్రిగా డా. చెన్నారెడ్డిగారు చెరగని ముద్ర వేశారు. తర్వాత ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా విభిన్న వర్గాల మధ్య సమైక్యత యేర్పరచ గలిగారు. తెలుగుతోబాటు ఉర్దూలోనూ, హిందూస్తానీలోనూ ఆయన మంచి వక్త కావడం మరో అనుకూలమైన విషయం. కాంగ్రెస్ నాయకులుగా, మంత్రిగా, గవర్నర్‌గా దేశం మొత్తంమీద ఎందరో అనుచరులను సంపాదించుకో గలిగారు.

తెలంగాణా విభజన పోరాటం జరిపినప్పటికీ, సమైక్య ఆంధ్ర ప్రదేశ్ పిలుపు వినడంతో దానిని అంగీకరించారు. అదీ ఆయన ప్రత్యేకత. ఇవాళ రాష్ట్రాన్ని ఎంతో సమర్థ వంతంగా పరిపాలిస్తున్నారు.

రాజకీయ జీవితంలో ఎన్నో సాధక బాధకాలు అనుభవించిన డా. చెన్నారెడ్డిగారు అరవైయేళ్ళు పూర్తి చేసుకుని జనవరి 13, 1979 న కొత్త జీవితంలో అడుగుపెట్టడం చాలా ముదావహమైన విషయం. దేశసేవలో ఆయన మరిన్ని సంవత్సరాలు విజయవంతంగా కొనసాగాలని దేశ ప్రజలతోపాటు నేనూ ఆశిస్తున్నాను.

గోడె మురహరి

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

వై. షైజా
ముఖ్యమంత్రి
మణిపూర్

ఇంఫాల్
డిశెంబర్ 10, 1978

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డిగారి 'షష్టిపూర్తి' సందర్భంగా జనవరి 13, 1979 న వారిని సన్మానించ నున్నారని తెలుసుకుని సంతోషిస్తున్నాను.

నిజానికి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన మాటలతో ఎటువంటి సందేశమూ ఇవ్వ నవసరంలేదు. ఆయన గత తొమ్మిది నెలా నాలుగు రోజులుగా రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రముఖ పాత్ర నిర్వహించడం ద్వారానే రాష్ట్ర ప్రజానీకానికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సందేశం అందిస్తున్నారు.

ఇవాళ్టి రోజులలో ఒక ముఖ్యమంత్రి—పేదరికాన్ని రూపుమాపి, నిరుద్యోగ సమస్యను నిర్మూలించి దేశ పౌరు లందరిలోనూ సౌభాగ్యం, సమానత వెల్లివిరియడానికి కృషి చేయాలి. నిర్వహణా దక్షతకు, రాజకీయ చాతుర్యానికి పేరుగాంచిన డా. రెడ్డిగారు ఈ లక్ష్యసిద్ధికోసం చిత్తశుద్ధితో కృషి చేస్తూనే ఉంటారని నా నమ్మకం. అందరూ ఒకే రాజకీయ సిద్ధాంతానికి చెందినవారై ఉండాలనే నిర్బంధం లేదు. మన అందరిదీ ఒకే ఆదర్శం, ఒకే ధ్యేయం. అదే 'మానవ సేవ'. భారత పౌరు లందరిలోనూ సమానత, సోదరభావం సంపాదించడానికే పాటుపడుతున్నాము. ప్రజాసేవతో ప్రపంచ దేశాల మధ్య భారత దేశం అద్వితీయ స్థానాన్ని అందుకునే రోజు ఎంతో దూరంలో లేదు.

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిగారు ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రజా సేవ చేస్తూ వర్ధిల్లాలని ఆశిస్తున్నాను.

వై. షైజా

రవీంద్రవర్మ
పార్లమెంటు వ్యవహారాలు &
కార్మిక శాఖ మంత్రి
ఇండియా

న్యూ ఢిల్లీ-110 001
డిశెంబర్ 23, 1978

డా. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి ఉత్సవం జనవరి 13, 1979 న జరుగనున్నదని తెలుసుకుని సంతోషిస్తున్నాను.

మన దేశ ప్రజానీకానికి ఆయన విశిష్టమైన సేవ కొనసాగడానికి ఆయనకు ఆయు రారోగ్యాలు ప్రసాదించాలని దేవుని ప్రార్థిస్తున్నాను.

రవీంద్రవర్మ

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




భగవాన్ శ్రీ సాయి బాబా

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



అవతార్ శ్రీ మెహర్ బాబా

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



శ్రీ రాఘవేంద్ర స్వామివారు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



జగద్గురు కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ చంద్రశేఖర స్వామివారు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# మంగళశ్రుతి

రాయప్రోలు సుబ్బారావు

---

శ్రీ వేంకటేశ్వరుల దేవతాధేనువులు
పాలీయ నీ వయోభద్రవత్సరమ్మునకు

శ్రీశైల శిఖర మల్లీశోభన వనాలు
పూలంప నీ జన్మ పుణ్యదినపర్వమున

సింహాచలమున పూచిన గులాబీలు శ్రీ
చందనము పూయ నీ జయకీర్తి కౌముదికి

గోల్కొండ గనులెత్తు కోహినూర్ రత్నాలు
నీ మనోరథ శిఖరదామంబుపై మెరయ

మజ్జికుల వర్ధన కుమారమౌళి వగుచు
వేయి పున్నములను చూచి వెలయుమయ్య

ఏలవయ్య చెన్నారెడ్డి! ఈ మహాంధ్ర
రాష్ట్ర, మైదుకోట్ల జనులను రక్తి మెలగ.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# ఊపద

తుమ్మల సీతారామమూర్తి

---

అఱువదియేండ్ల కేమి శతహాయనముల్ మహనీయపీఠముల్
పరమసుఖమ్ములున్ గనుము భారతదీప్తికి సాంద్రకీర్తికిన్
మెఱుఁగులుదిద్దుచున్ జనసమీహితధర్మభరమ్ము నోర్చుచున్
సరసకవి ప్రశంసల నెసంగుము మఱ్ఱికులైకభూషణా !

రవితో సాగెదు లోకమున్ గొలువ గార్లన్ జెర్లలో రాణ్మహం
ప్రవరక్షోణి హేమదుర్గ నగరిన్ రాపూరిలో గుత్తిలో
నవనిర్మాణ విధానముల్ గఱపి చెన్నారెడ్డి ! రేపొద్దు వ
త్తువు గోల్కొండ సభా ప్రసంగమున కెందున్ గాన నియోగమున్.

కటకమునుండి కంచిదనుకన్ నిఖిలాంధ్రము తావకాన్వయుల్
పటుతరదీక్ష సర్వజనభావుకసాధకదృష్టి నేరి దిక్
తటముల నింపినారు కవితామయముల్ జయగాథ ; అమ్మహా
ద్భటులఁ దలంతు సిద్ధగుణభద్రు నినున్ దిలకింతునట్టునన్.

నలఁగి నలంగి తెచ్చుకొనినారము నిన్న సమగ్రరాష్ట్ర ; మీ
కలిమిని జీల్చు టొప్పు నను కర్ణకఠోర వివాదముల్ బయ
ల్వెడలె నిదేమి నేఁ ; డిది వివేకము గా దని చాటి నెయ్యముల్
నిలుపుము జాతివైభవము నిల్పుము నిల్పుము తెల్గుతేజమున్.

'పొరపులు పొరులున్ మఱచి పూనుఁడు కర్మము, నెందఱో దొరల్
చిఱుకఱుముక్కచెక్కలుగఁ జేసిన గడ్డకు నొక్కయేల్బడిన్
మెఱవణి గూర్పుఁ డన్న !' అని మేని కవోష్ణపు నెత్తుటఁ గృతుల్
వఱపినవాఁడ నాట నిటు పల్కెద డెందము కొందలింపఁగన్.

గంగను గౌతమిన్ గలుపుకాల మదెప్పుడొ కాని గౌతమీ
తుంగతరంగ సహ్యసుతతోడను గృష్ణతరంగ పెన్నతో
సంగడి సేయునట్లు కృషిసల్పుము, కార్మికహాలికప్రజా
మంగళదాతవై మనుము, మంత్రిమణీ ! సకలార్థసారణీ !

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# జీవిత రేఖాచిత్రం

పి. యశోదారెడ్డి

'మరో జన్మ అంటూ మళ్ళీ ఉంటే
మహాభోగాల స్వర్గం నాకు వద్దు
ప్రజల కోసం ప్రజల మధ్య
ప్రజల సేవకై జీవిస్తాను.'

ప్రజానాయకుడు డా. మర్రి చెన్నారెడ్డిగారు ప్రజల ముందు చేసిన ప్రతిజ్ఞ ఇది. ప్రజల ఆశలకూ, ఆశయాలకూ ప్రాతినిధ్యం వహించటమే జీవన ప్రవృత్తిగా చిన్నప్పటినుండీ తమ జీవితాన్ని మలచుకుంటూ అభ్యుదయ పథంలో ఎన్నో విజయాలను సాధించుకుంటూ, సాధించిన ప్రతి విజయాన్నీ సమాజ శ్రేయస్సుకు అంకితం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఆశాకిరణంగా రాజకీయ రంగంలో ధ్రువతారలా వెలుగొందుతున్న ప్రజాబంధువు డా. చెన్నారెడ్డిగారు. పుట్టుకతోనే వచ్చిన ఉత్సాహ శక్తీ, బాల్యంలోనే ప్రకటితమైన వజ్రసంకల్పదీక్షా, నూనూగు మీసాల నూత్న యౌవనంలోనే అంకురించిన ఉద్యమశీలం, ప్రౌఢ వృద్ధ వయః పరిపాకంలో పరిఢవిల్లిన పరిపాలనాదక్షతా, ఉగ్గుపాల నుంచి నిగ్గుతేలుతూ వస్తున్న ప్రజాసేవా పరతంత్ర భావం, మానవతా దృక్పథం, ఆధ్యాత్మిక చింతనా డా. చెన్నారెడ్డిగారిని ఒక సంపూర్ణ మానవునిగా తీర్చిదిద్దాయి.

కవిత అల్లిన ప్రతివ్యక్తీ కవిగా లెక్కింపబడినా, కమనీయ సాహిత్య దర్శనం చేసినవాడే మహాకవి అయినట్లు, ప్రజల కోసం పాటుపడటం ప్రతి కార్యకర్తకూ ప్రకృతి గుణమైనా, ప్రజాజీవిత ప్రగతినీ, ఉజ్జ్వల దేశ భవిష్యత్తునూ దర్శించి, ఆశయాలను ఆచరణలో పెట్టి, అభ్యుదయాన్ని అనుభవయోగ్యం చేయగల అనంత దీక్షాపరుడే మహానాయకుడు. మర్రి చెన్నారెడ్డిగారిని దర్శించిన ప్రజ ఆయనలో ఒక మహానాయకుణ్ణి ప్రత్యక్షంగా చూడగలుగుతుంది. రెడ్డిగారి జీవిత చరిత్ర ప్రజాసేవా దీక్షకు స్వీయచరిత్ర!

**కొమ్మలు సాచిన మర్రి**

అది ఇరవయ్యో శతాబ్దపు తొలి దశను. పారతంత్ర్యపు కాళరాత్రులను చీల్చుకుంటూ అరుణరేఖల్లా స్వాతంత్ర్య సమరయోధులు ఉదయించిన ఉజ్జ్వల తరుణమది. ఆ చైతన్యం అప్పటి హైదరాబాదు సంస్థానంలో అంకురించింది. ఆ సంస్థానంలోని అన్ని ప్రాంతాల్లో అడుగు ముందుకు వేసిన జిల్లా 'అత్రాఫ్ బల్దా'. అందులో చెన్నారెడ్డిగారి జన్మస్థలం సిరిపురమనే గ్రామం. ఆ చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల్లో రైతులు పుడమితల్లితోపాటు, చదువుల తల్లిని కూడా కొలిచేవారు. తెలుగూ, ఉర్దూ భాషల్లో ప్రావీణ్యతలు సాధించేవారు. కొందరు స్వతంత్రంగా న్యాయవాద వృత్తులను కూడా నిర్వహించేవారు. మగవాళ్ళకెందులోనూ తీసిపొయ్యేవారు కారు మగువలు. వాక్శుద్ధిగల పండితులు ఇళ్ళల్లో భారత భాగవతాలను బోధిస్తూంటే మగవాళ్ళకంటె ఆడపిల్లలే తెలుగువాణికి ముద్దుబిడ్డలనిపించేవారు. ఆ గ్రామంలో కొండావారిది వెండికొండలాంటి వంశం. శ్రీ కొండా రంగారెడ్డిగారు ఆ కుటుంబంలో పేరుమోసిన పెద్ద. ఆయన తోబుట్టువు శ్రీమతి శంకరమ్మగారు. భారత భాగవతాలు ఆమె నాలుకమీద లాస్యం చేస్తుండేవి.

కొండావారికి దీటైన వంశం మర్రి వారిది. దానికి కుదురైన గొప్ప రైతుబిడ్డ మర్రి లక్ష్మారెడ్డిగారు. ఆయన అన్నివిధాలా అర్ధాంగిగా లభించింది కొండావారి ఆడపడుచు శ్రీమతి శంకరమ్మ. కొండ కున్న సౌన్నత్యం, మర్రి కున్న వ్యాపకత్వం అద్వైత ప్రణయసిద్ధిని సాధించాయి ఆ జంటలో. ఆ దంపతుల తపఃఫలమే శ్రీ మర్రి చెన్నారెడ్డి. ఒక



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

మహాబోధి బీజరూపంగా భాసించిన బాలుడు ఆనాడు పుట్టింట వెలసిన ఆ పాపడు. కాళయుక్తినామ సంవత్సరం ఈ వెలుగు రేడు పుట్టటంతో కళాయుక్తగా కళకళ లాడింది.

అల్లారుముద్దుగా ఆ బాలుడికి అమృతరెడ్డి అని నామకరణం చేసుకొన్నారు అమ్మా నాన్నలు. అమృతరెడ్డి ఆగడాన్ని, చురుకుదనాన్ని చూసి మాతామహులైన కొండా వెన్నారెడ్డిగారు మనుమడికి మహోజ్జ్వల భవిష్యత్తు ఉందని ఎంతో మురిసిపోయేవారట! ఆ తాతగారి తరువాత శంకరమ్మగారు తన తండ్రిగారి పేరే ముద్దులొలికేటట్టు ముద్దుగా పెట్టుకొని పిలిచేవారట! అంతటితో అసలు పేరు అడుగున పడిపోయింది; ముద్దుపేరు పద్దుల్లో కెక్కింది.

వెన్నారెడ్డిగారు చిన్నతనంలోనే అందరికీ తలలో నాల్కలాగా నడయాడేవారు. అందరిలోనూ—మేనమామగారైన శ్రీ కొండా రంగారెడ్డిగారికి మేనల్లుడంటే ఎంతో మమకారం. ఆస్తిపాస్తి ఎలా ఉన్నా పల్లెటూరివారిలో ఉండే మోటుతనం మేనల్లుడికి రాకూడదని పట్నానికి తెచ్చి తమ స్వగృహమైన 'శ్రీ సదన్' లో ప్రవేశపెట్టారు రెడ్డిగారిని. విజ్ఞానికి ఆ అవకాశం అయాచితంగా కలిసివచ్చిన కలిమిలా రెడ్డిగారికి ఉపకరించింది. హైదరాబాదు నగరంలో అక్షరాభ్యాసం సాగించిన వెన్నారెడ్డిగారి ప్రతిభకు పట్టుదల తోడై డబుల్ ప్రమోషన్లు సాధిస్తూ, ఉన్నత పాఠశాల విద్యలో ఉన్నతోన్నత శ్రేణుల నందించింది.

రైతుబిడ్డలు హాలంతోపాటు క్రొత్తగా కలం పట్టనేర్చిన రోజు లవి. రెడ్డి విద్యార్థి వసతిగృహం స్థాపించిన కాల మది. చదువుకొనేందుకు బడి, ఉండేందుకు వసతి దొరుకగా మారుమూల గ్రామాల నుండి కాపు పిల్లలు చదువులకై నగరం చేరుతున్న సమయ మది. రాచరిక పాశవిక దృక్పథాన్ని పోషిస్తున్న నిజాం ప్రభుత్వ విధానాలకు విసిగి, స్వార్థాన్ని మరచి, వర్గభేదాల నంతగా పాటించక, సేవాభావంతో ప్రజలు పరస్పరోన్నతికి పాటుపడుతుండే తరుణ మది. తెలంగాణంలో అక్షరపు మొక్కలను నాటిన శ్రీ రాజబహద్దూరు వేంకటరామారెడ్డిగారి ఆభిముఖ్యం తెరమరుగు నుండి కొండంత బలాన్ని అందిస్తూంటే శ్రీ కొండా రంగారెడ్డిగారూ, శ్రీ మాడపాటి హనుమంతరావుగారూ, శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారూ మొదలైన పెద్దలంతా జాతిని వెలుగుబాటలో నడిపించే ప్రణాళికలు వేస్తున్న వాతావరణమైన కాల మది. పువ్వులకు మధుమాసం లాగా ఆ చైతన్యం వెన్నారెడ్డిగారిలో ఉత్సాహ శక్తిని జాగృతం చేసింది.

తొమ్మిదేళ్ల వెన్నారెడ్డిలోనే కొమ్మలు సాచింది స్ఫూర్తి. చదువుల్లో ఏకసంథాగ్రాహి; ఆటపాటల్లో జట్టు కట్టి జయం సాధించే మేటి; నాటకాల్లో ఆడ పాత్రలను కూడా అవలీలగా నటించి ఆదరాభిమానాలు పొందే అభినయ సూత్రధారి; పుస్తకాలతోపాటు మస్తకంలో జీవితగ్రంథాన్ని చదువనేర్చిన సూక్ష్మబుద్ధి; అందరితో ఎప్పుడూ ఏదో పని చేయించగలిగే కార్యశీలి; ఇంటింటా గ్రంథాలయం విజ్ఞానపు పంటగా వెలియాలని ఉద్యమంగా విద్యార్థుల మధ్య వెలుగును వెదజల్లిన వివేకశాలి; పట్టుదల, పోరుపటిమ వెన్నతో పెట్టిన విద్యల్లా వెలార్చిన విద్యార్థి నాయకుడు. చిన్నతనంలోనే చిచ్చుబుడ్డిలా రవ్వలు చిమ్మిన వ్యక్తిత్వం రెడ్డిగారిది.

**కోరుకొన్న పెళ్లి**

వెన్నారెడ్డిగారి చినమేనమామ కొండా నారాయణరెడ్డిగారు. వారి ముద్దులపట్టి—కుమారి బుచ్చమ్మ. బంధువు లందరూ 'సావిత్రి' అని పిలిచేవారు. ఆమె మనసున్న మగువ. బావను ప్రాణంగా ప్రేమించింది; జీవితనాథునిగా వరించింది. వెన్నారెడ్డిగారు కలిమికంటే చెలిమిని వలచే మనిషి. వారిద్దరి మధ్య మనసులు మాట్లాడుకున్నవి; చెలిమి చిగిర్చింది. అయినా, తగిన సమయం కోసం ఇద్దరూ అంతస్తమప్పు సాగించారు. చినమేనమామ తన చిరంజీవిని వెన్నారెడ్డిగారి చేతుల్లో పెట్టి చరితార్థుడు కావాలని సంకల్పించాడు. కాని, ఆ కోర్కె తీరకుండానే కన్నుమూశారు. వెన్నారెడ్డిగారు ఆ తరువాత ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై, మెడిసిన్‌లో సీటుతోపాటు, స్కాలర్‌షిప్పులను కూడా సాధించి విద్యాధికులైనా, కోరితే కోరినంత కట్నంతో కలవారి కన్యలను వివాహమాడే అవకాశం ఉన్నా, మనసిచ్చిన మగువను మరచిపోని మానవతామూర్తిగా, మేన మరదలినే పెండ్లాడుతా నని మాట నిలుపుకున్న ప్రేమమూర్తి. వారి కోర్కె ననుసరించి, తమ్ముని కోర్కె ఫలించేటట్లు శ్రీ రంగారెడ్డిగారు సావిత్రీదేవిగారిని వెన్నారెడ్డిగారి కిచ్చి వివాహం చేసి, ముద్దుముచ్చటలు జరిపారు. తొలినాటి ప్రణయం బలమైన బంధమని నిరూపించిన దంపతులు సావిత్రీ వెన్నారెడ్డిగారలు.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

చెన్నారెడ్డిగారు ఎం. బి. బి. యస్., పట్టాన్ని పొంది వైద్యవృత్తి నారంభించారు. వైద్య విద్యార్థిగా రెడ్డిగారు విద్యాగురువుల మన్ననలు పొంది పెద్ద పేరు సంపాదించారు. రెడ్డిగారి ఆచార్యులైన డా. సయ్యదలీ—వారి వ్యక్తిత్వంలోని ప్రతిభావ్యుత్పత్తులను దర్శించి ఇలా ప్రశంసించారు—" **His scholastic career as a medical student was superb. At the age of seventeen he had the characteristics of a great leader of a great land and people............In addition to his extra-curricular activities he stood first and graduated himself at the age of twenty two due to his supernatural intelligence and brilliance".** విద్యార్థిలో ఆనాడు చేకూరు దర్శించిన దేశనాయకత్వదీప్తులు కాలాంతరంలో అక్షర సత్యాలై సాక్షాత్కరించాయి. గురువుల భవిష్యద్దర్శనానికి పరువు నిలబెట్టిన ప్రజ్ఞాశాలి డా. చెన్నారెడ్డి. వైద్యులుగా డా. రెడ్డిగారు అపరధన్వంతరిగా ప్రశంసలు పొందారు. హస్తగుణం మంచిదని ప్రజలు ఆయన దగ్గరకు వచ్చేవారు. మందులతోపాటు మందహాసాన్ని రంగరించి రోగులకు ఆరోగ్యంతోపాటు ఆనందాన్నీ అందించేవారు. వృత్తిలో కీర్తితోపాటు అర్థమూ కూడా పెరిగింది. డాక్టరుగా రెడ్డిగారు వైద్యశాలకే అంకితమై పోతే ఆయన కోటికి పడగెత్తి ఉండవచ్చు; కాని, ప్రజాకోటి పిలిచే పిలుపు ఆయనను ఉద్బుద్ధుణ్ణి చేసింది; జాతిని దుస్థితి నుండి చైతన్యంలోకి నడిపించే అవసరాన్ని గుర్తించా రాయన. వృత్తికంటె ప్రజా సేవాసక్తి ముఖ్యమని భావించి రాజకీయ రంగంలో ప్రవేశించారు.

**రాజకీయరంగ ప్రవేశం**

రెడ్డిగారు రాజకీయ రంగంలో ప్రవేశించటం ఆర్థికంగా లాభదాయకం కాదని ఆప్తులు మొదట అభ్యంతరాన్ని ప్రకటించారట! 'మంచి డాక్టరుగా ఎంతో వృద్ధిలోకి రావలసిన యువకుడు ఈ సంఘసేవలో పడుతున్నాడే' అని విద్యార్థి దశలోనూ, 'అయ్యయ్యో! రెండు నర్సింగ్ హోములు తెరిచి రెండు చేతులా డబ్బు సార్జిస్తూ, సిరిరా మోకాలొడ్డినట్లు ఈ ప్రాక్టీసు వదలుకుంటారా?' అని డాక్టరు వృత్తిని వదలినప్పుడూ శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారే ఎంతో బాధ పడ్డారని శ్రీమతి తుంగభద్రమ్మగారు చెప్పారు. కాని, రెడ్డిగారికి వ్యక్తి కంటె దేశం ముఖ్యమని, పారతంత్ర్యం కంటె స్వాతంత్ర్యం శ్రేయమని, 'వందేమాతరం' పిలుపు వారిలో విజయశంఖారావం చేస్తున్నదని ఆ తరువాత వారే గుర్తించారు. ఉద్యమ ప్రారంభాసక్తి, ఉద్యమాలు నడిపేసే శక్తి, నూతన వ్యవస్థను స్థాపించాలన్న సాహసం వారి సహజ స్వాతంత్ర్య ప్రవృత్తికి తోడై వృత్తినుండి రాజకీయ రంగ ప్రవేశానికి ప్రస్తావన నిర్వహించాయి.

1935లో డా. చెన్నారెడ్డిగారు ఆంధ్ర మహాసభా సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్ర మహాసభ అంటే దాదాపు కాంగ్రెసుకు పూర్వరూపం అని చెప్పవచ్చు. నిజాం ఏలుబడిలో కాంగ్రెస్ పేరుతో ఒక సంస్థను స్థాపించడానికి ఎవరూ సాహసించలేని రోజు లవి. రాజకీయోద్యమం అంటే ఆ కాలంలో చేయరాని నేరంగా పరిగణించబడేది. అందుకే ఆంధ్ర మహాసభల పేరుతో ఏటేటా మహాసభలు జరిపి, ప్రజానీకాన్ని జాగృతం చేసేవారు. గ్రంథాలయోద్యమం, విద్యావ్యాప్తి, స్త్రీజన ప్రబోధం, వెట్టి చాకిరి తొలగించటం, సొంత బావుల ద్వారా సాగుచేస్తున్న భూములపై అదనపు పన్ను రద్దు చేయటం, జిల్లా అధికారుల ప్రాబల్యాన్ని తగ్గించటం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండేవారు. ఈమాత్రపు ప్రగతిని, చైతన్యాన్నీ కూడా అప్పటి ప్రభుత్వం సహించేది కాదు. మిన్ను విరిగి తలపై పడ్డట్లు అధికార వర్గమంతా ఏకమై అడుగడుగునా అవరోధాలు కల్పించేవారు. చేయబోయే ఉపన్యాసం కూడా వ్రాసి ఇవ్వవలసినంతటి దుస్థితి ఉండేది. అట్టి విషమ పరిస్థితులలో, ఉడుకురక్తం ఉప్పొంగే రోజుల్లో, ఉత్సాహాన్ని మించిన పట్టుదలతో, పట్టుదలకు తోడు వెనుకడుగు చూడని సాహసంతో, అప్పటిని మించిన అదృష్ట వైభవంతో ప్రజారంగంలో డా. రెడ్డిగారు కాలుంచినారు. నాటినుండి వాలంటీరుగా, సమావేశ కర్తగా, ఖాదీ ప్రచారకుడుగా, గాంధేయుడుగా, విద్యార్థి నాయకుడుగా, ఆంధ్ర విద్యార్థి కాంగ్రెస్ వ్యవస్థాపకుడుగా, కార్యకర్తగా అనేక అంతస్తులలో పనిచేసి, అన్నింటా అనుభవాన్ని సంపాదించుకొని, రాజకీయ రంగంలో కష్టనష్టాలను రుచిచూచి రాటుదేలినారు. తాము తలపెట్టిన పనిని కాదన్నప్పుడు ఎదుటి వ్యక్తి ఎంతవాడైనా సరే, ఘర్షణపడి జయాన్ని సాధించటం శ్రీ రెడ్డిగారికే చెల్లింది. ఏదో ఒక ఉద్యమం ప్రారంభించి, దానికి అడ్డు చెప్పినవారినే దానికి బాధ్యులుగా నిల్పి, ఆ పనిని వారిచేతనే చాకచక్యంతో సులభంగా జరిపించటం వారికి వెన్నతో పెట్టిన విద్య.

మహాస్త్రాన్ని చేపట్టి, దాని ప్రయోగోపసంహార రహస్యాలను సమగ్రంగా అభ్యసించి, ప్రయోగించి కూడా సత్ఫలితాలను సాధించే మహావీరుడు డా. రెడ్డిగారు. అది సామాన్యమైన శక్తి కాదు. కణకణమని మండుతున్న నిప్పు నిప్పుకల



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఎంటి ప్రతిపక్షం ఎదుట ఉన్నా సరే జంకూ గొంకూ లేకుండా ముందుకుపోయే సాహసం వారిది. అట్టి సాహసంతోనే 1938 లో జైలు శిక్షకు కూడా భయపడకుండా ఆంధ్ర విద్యార్థి కాంగ్రెస్ స్థాపన సందర్భంలో రెడ్డి హాస్టలులో సభచేసి, కొత్వాలుగారినే ఎదిరించి, ఎనలేని పలువురి కెంతో ప్రశంసాపాత్రులైనారు. ఇట్లే 'వందేమాతరం' ఉద్యమానికి ఆధిపత్యం వహించి, కళాశాలలను బహిష్కరించిన ఉస్మానియా ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకు నాగపూర్‌లో ప్రవేశం కల్పించే సందర్భంలో టి. పి. మిశ్రాగారి కెంతో సన్నిహితులైనారు.

**ఉద్యమానికి ఊపిరి**

ఆంధ్ర మహాసభ తెలంగాణా ప్రాంతంలో ఉన్న వివిధ దృక్పథాలవారందరికి కూడలియయ్యేట్లుగా ఉండేది. కాని, పరిస్థితుల ప్రభావంతో దేశం అన్ని చోట్లా వలెనే ఈ ప్రాంతంలో కూడా వివిధ పార్టీలు—అంటే అభ్యుదయవాదం, కమ్యూనిస్టు, కాంగ్రెస్ అంటూ—వేరువేరుగా రూపొంది బలపడ్డాయి. ఆ సందర్భంలో యువకులూ, ఉత్సాహవంతులూ అయిన రావి నారాయణరెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డిగారలు కమ్యూనిస్టు సిద్ధాంతాలను ఆమోదించి ఆయావైపు మొగ్గి ప్రచారం ప్రారంభించారు. ఆ కారణంగానే ఆత్రాఫ్ బల్దా జిల్లా అధ్యక్ష పదవికి పోటీచేసిన శ్రీ రావి నారాయణరెడ్డిగారు ఓడిపోవటం సంభవించింది. వీరికి ప్రత్యర్థిగా శ్రీ చెన్నారెడ్డిగారు శ్రీ నరకాంతం గోపాలరెడ్డిగారిని బలపరచి గెలిపించి, విజయశంఖం పూరించారు. ఎన్నికలో ఇలా మొదలైన విజయపరంపర మరల ఆంధ్ర మహాసభ ఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారు ఓడి, శ్రీ కె. వి. రంగారెడ్డిగారు గెలుపొందటంతో స్థిరపడింది.

దీని తరువాత గాంధేయులైన తెలంగాణా రాజకీయ కురువృద్ధులు కలిసి 'నేషనలిస్టు ఫ్రంట్' స్థాపించగా దానికి సంయుక్త కార్యదర్శి శ్రీ చెన్నారెడ్డిగారే. ఈ సందర్భంలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవలసి వచ్చింది. సభ్యు లందరికీ అనేక విషయాలలో ఏకాభిప్రాయం కుదిరేదికాదు. కొందరు ఉద్యమాన్ని తీవ్రతరం చేయక కొంత మితవాద భావంతో మొగ్గుతూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌తో సాధ్యమైనంత దూరంగా ఉండాలనే అభిప్రాయంలో ఉండేవారు. ఒక్కొక్కప్పుడు భాషా విషయకంగా, ఖాదీ సత్యాగ్రహాన్ని పురస్కరించుకొని, లా కోర్సు బహిష్కరించే విషయంలో, ఎప్పుడు ఎట్లా జైళ్లకు వెళ్లాలనే విషయాలపై వాదోపవాదాలు జరిగేవి. ఈ సందర్భంలో శ్రీ రెడ్డిగారు దృఢవిశ్వాసంతో ప్రజానీకాన్ని ఉద్యుక్త పరచే కార్యక్రమాన్ని రూపొందించవలెనని చెప్పి పెద్దతరంతో పెద్దయై, పథకాలను సిద్ధపరచారు. అంతేకాదు, సంపూర్ణంగా ఉద్యమంలో లీనమైనవారై, ఒక ప్రభంజనంవలె, ఒక కాంతిరేఖవలె ఊరూరా తిరిగి, పల్లెపల్లె చొచ్చి, తెలంగాణా ప్రాంతాన్ని రూపుదిద్దిన ఒక ఉద్యమమూర్తివలె భాసింపజేసినారు. ప్రజ్ఞావగలు చెప్పినవారు, గెల్చినవారు, మెప్పినవారు నిజాం పోలీసు బందోబస్తుతో సిద్ధమై మారణాయుధాలతో చుట్టు ముట్టినా సరే, చెక్కుచెదరని దీక్షతో, తోటి స్నేహితులనే డయస్‌గా ఉపయోగించి ఉపన్యాసం సాగించే ధైర్యం, సమయస్ఫూర్తి, తెంపు, ఎందరి కుంటాయి? ఈ గుణాలు, ఉన్నత ఆరోహణకు రెడ్డిగారికి ఒక సోపానపంక్తిగా ఉపకరించాయి.

ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చింది; కాని, హైదరాబాదు మాత్రం చక్రబంధానికి లోనవనే ఉంది. రజాకారు ఉద్యమం ముమ్మరంగా సాగింది. మతోన్మాదంతో దోపిళ్ళు, హత్యలు, మానభంగాలు, సజీవదహనాలు లెక్కకు మించినవి. నాయకులు జైళ్లలో కూర్చున్నారు. అయినా స్నేహానికి ప్రాణం ఇచ్చే స్నేహితులుగా ముస్లిం సోదరులు కొందరు ఉండేవారు. ఆనాడు ఈ పవిత్ర స్నేహం ఇరువర్గాలను కాపాడింది. చివరకనుకున్నంతటే చెన్నారెడ్డిగారు బందీ అయ్యారు. కాని, పోరాటం ఆపే దెవరు? జైలునే ఒక సెక్రటేరియట్‌గా మార్చి కార్యక్రమాన్ని సాగించారు. సర్ మిర్జా ఇస్మాయిల్ సంస్కరణల పథకాన్ని వ్యతిరేకించిన ఈ నాయకులు, అప్పుడు మీర్ లాయక్ అలీగారి ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తున్నారు. 'ఇండియన్ యూనియన్‌తో హైదరాబాదు కలిసి ప్రజా ప్రభుత్వం స్థాపించడమొక్కటే మేము మార్గాన్ని హర్షిస్తాం' అని ఆందోళన ప్రారంభించారు. జైలునుండి విడుదలైన చెన్నారెడ్డిగారు విజయవాడలో కేంద్ర కార్యాలయం ఏర్పరచుకొని, భయభీతులై బ్రిటిష్ ఆంధ్రాకు కాందిశీకులై వెళ్లిన తెలంగాణా తెలుగువారికి సౌకర్యాలు కల్పించే బాధ్యత వహించారు. ఈ సందర్భంలోనే వీరు 'హైదరాబాదు' అనే తెలుగు వారపత్రికను ప్రారంభించారు. ఈ పత్రిక ప్రజాబాహుళ్యానికి ఒక కనువిప్పుగా, పార్టీవారికి ఒక ప్రచారసాధనంగా ఉండేది. అయినా, చచ్చే చీమలకు రెక్కలు పుట్టినట్లుగా దుండగుల దురంతాలు, అత్యాచారాలు హద్దు దాటాయి. పోలీసుచర్య జరిగింది. హైదరాబాదు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

## పదవులూ : బాధ్యతలూ

సముజ్జ్వలమైన వాతావరణంలో శ్రీ చెన్నారెడ్డిగారు ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యులుగా, పార్టీ ఎంపీగా పని చేశారు. స్టేట్ అసెంబ్లీ ఎలెక్షన్‌లో గెలుపొంది, 1952 లో శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి మంత్రివర్గంలో మంత్రిగా పదవిని స్వీకరించారు. నాటినుండి వీరు బాధ్యతాయుతమైన ఉన్నత పదవులను ఎన్నిటినో సమర్థవంతంగా నిర్వహించారు. హైదరాబాదు మంత్రివర్గంలోనే కాక, ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన తరువాత కూడ 1962 లో శ్రీ సంజీవరెడ్డి మరియు 1964 లో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గంలో ప్రధానమైన వేరువేరు పోర్టుఫోలియోలను చేపట్టి హేమాహేమీలకు సరిదీటుగా పదవులను నిర్వహించారు. కేవలం మంత్రిగా మాత్రమే కాక తెలంగాణా రీజినల్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా, ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్‌గా, రిహాబిలిటేషన్ కమిటీ చైర్మన్‌గా, ఉస్మానియా విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులుగా ఉండి గణనీయమైన కృషి సల్పినారు. 1967 లో శ్రీమతి ఇందిరాగాంధీగారి కేంద్ర మంత్రివర్గంలో ఉక్కు శాఖ మంత్రిగా (1967 లో) ఉన్న కొంతకాలంలోనే తనవారిని మర్చిపోక, కేవలం తనవారినే కాక దక్షిణ ప్రాంతాని కంతటికీ మేలు చేకూర్చే పథకాన్ని ఆలోచించి, మూడు ఉక్కు కర్మాగారాలను స్థాపించే నిర్ణయం తీసుకున్నారు. అనేకమారులు స్విట్జర్లాండు, ఇంగ్లాండు, జర్మనీ మొదలైన దేశాలు పర్యటించి, రోమ్, పారిస్ మొదలైన నగరాలలో అంతర్జాతీయ సభా వేదికలలో పాల్గొని, అనుభవాన్ని సంపాదించుకొని తమ వ్యక్తిత్వానికి మెరుగులు దిద్దుకున్నారు.

ఉన్నత పదవుల నధిరోహించిన వీరు పల్లెటూరి ప్రతినిధిగ ఉన్నారు. అందుకే వెనుకబడిన ప్రాంతాలలోని ఉన్న గ్రామాలకు వెలుగు చూపించారు. పోటీలు లేకుండా ఎన్నికలు జరిపించే పద్ధతికి ప్రజలను అలవాటు చేశారు. సాంస్కృతికంగా వారికి అభ్యున్నతి కలిగించేందుకు వారికి సులభంగా బోధపడే బుర్రకథలు, పదాలు, కోలాటాలు, నాటకాలు ప్రదర్శింపబడగా దానికి అవసరమైన పరికరాలు ఏర్పాటు చేశారు. పల్లెటూళ్ళలో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహవంతంగా పెరగటానికి శారీరకంగా మానసికంగా పుష్టి అవసరం. అందుకే పలురకాలైన ఆటలు ఆడటానికి సౌకర్యం చేకూర్చారు. ఈ అలవాటు వారికి విద్యార్థిగా, విద్యార్థి నాయకులుగా ఉన్నప్పటినుండే సంక్రమించింది. ఇంతవరకే టెంపరెన్స్ హాస్టల్ తరఫున త్రాగుడువలని చెడుగులను ప్రచారం చేస్తూ ఎన్నో నాటకాలు ప్రదర్శించారు, అందులో స్వయంగా పాత్రలు నిర్వహించారు. మొదట ప్రచార రీత్యా మొదలైన ఈ నాటకాభిమానం క్రమంగా ఒక కళాభిరుచిగా రూపొందింది. వీరి ఆధ్వర్యంలో, అధ్యక్షతలో నాటక కళా సమితి ఏర్పడి నాటకరంగంలో తగిన ప్రగతిని సాధించింది. ఈవిధంగా ఏర్పడిన కళాభిమానమే శ్రీ చెన్నారెడ్డిగారిని సినిమా రంగానికి కూడా చేరువ చేసింది. 1955–56 ప్రాంతాలలో హైదరాబాదులో చలనచిత్రాలపై చర్చాసదస్సు జరిగినప్పుడు వచ్చిన ప్రసిద్ధ తారాగణాన్ని చూసి మింటిపూలు నక్షత్రాలను చూసినంత అబ్బురాన్ని అనుభవించింది ప్రజానీకం.

## వికసించిన వ్యక్తిత్వం

నిరంతరం ఆలోచనలతో, పని ఒత్తిడితో సతమతమౌతున్నా సరే పసిపిల్లవాడిలా నవ్వగలుగుతారు డా. రెడ్డిగారు. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో ఆటవిడుపుగా ఉండగలుగుతారు. ఏదో పనితో సిఫారస్ కొరకు రాకుండా నిండు మనస్సుతో వచ్చే స్నేహితులను ఆప్యాయతతో ఆదరిస్తారు. ఎప్పుడూ బారులు తీరి ఉండే విజిటర్స్ వారి ఇంటికి ఒక అలంకారంగా తోస్తుంది. ఆప్తులతో, ఇష్టులతో వారి సంభాషణ చాల చలోక్తులతో కలసి నవ్వుతూ సాగుతుంది. అప్పుడప్పుడు చిరుకోపం వస్తుంది; అయినా వెంటనే సర్దుకుంటారు.

శ్రీ రెడ్డిగారు అలంకారప్రియులు. ఇంటి చుట్టుప్రక్కల వాతావరణాన్ని కంటికి ఇంపుగా ఏర్పాటు చేసుకుంటారు. మంచి తివాసీలు, మెత్తని సోఫాలు, తీరు తీరు దేవతా విగ్రహాలు, సుగంధంతో మనస్సుకు హాయిని ఇచ్చే అగరు వత్తులు, రంగురంగుల పరదాలతో ఇల్లు ముచ్చటగా ఉంటుంది. ఆటలోనైనా సరే గెలుపు తనకే దక్కాలని. పేకాటలో మంచి ప్రవేశం ఉంది. ఫుట్‌బాల్, హాకీ, గోల్ఫ్ ఆడేవారు. మొన్న మొన్నటిదాకా బాడ్మింటన్ ఆడేవారు. గవర్నరుగా ఉన్నప్పుడు గుర్రపు స్వారీ చేసినట్లు వినికిడి.

సులభంగా, సుఖంగా సాగే పనిని మెచ్చి చేపట్టే తత్వం కాదు వీరిది. కష్టసాధ్యమైన పనిని స్వీకరించి దాన్ని సమర్థవంతంగా సాధించడమే నేర్పరితనం అని భావించి, దృఢసంకల్పంతో కృషి చేస్తారు. 25 సంవత్సరాలకు పూర్వం వ్యవసాయోత్పత్తి చాల క్లిష్టమైన సమస్య. అందుకే ప్రభుత్వంలో ఆ శాఖను చేపట్టి రైతులకు ఎన్నో సదుపాయాలు



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

కల్పించారు. సాహసంతో నిర్ణయాలు తీసుకున్నారు. అప్పుడు ఆదరణలో ఉన్న జపాను పద్ధతి వ్యవసాయానికి గవర్నమెంటు స్థాయిలో ప్రచారం కల్పించి, రైతుకు ధాన్యం ధర పెంచి, లెవీలు మాఫీ చేయించి, పంటల అభివృద్ధికి తోడ్పడ్డారు. రేషనింగ్ వార్డులను ఏర్పాటు చేయించారు. అప్పుడే అనాబె-షాహీ ద్రాక్షతోట హైదరాబాద్ ప్రత్యేకంగా రూపొందింది. ఇంటింటా రెండు ద్రాక్షమొక్కలన్న నినాదం నగరమంతా ద్రాక్ష పందిళ్ళుగా అల్లుకుని, అందని ద్రాక్షలు అందరికీ అందు బాటుగా చేసింది. ప్లానింగ్ పోర్టుఫోలియో తీసుకుని రాజేంద్ర నగరులోని వ్యవసాయ విశ్వవిద్యాలయ వ్యవస్థాపకు లయ్యారు.

వైద్య పట్టభద్రులైన రెడ్డిగారికి ఆ వృత్తిపై అభిమానం ఎక్కువ. అందుకే కాన్సర్ హాస్పిటల్, రేడియం ఇన్‌స్టిట్యూట్ల స్థాపనలో ఎంతో సాయపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషల్ సర్వీసుకు ఎంతో ధనసహాయం చేశారు. వీరి ప్రత్యక్ష సహకారం వల్లనే ఈనాడు 200 మంది స్పెషలిస్టులు స్థిరపడ్డారు. ఆచార్య పదవుల స్థాయిలో ఎన్నో ఉద్యోగాలు కల్పించబడ్డాయి. ఇంగ్లండు, అమెరికాలలో వలె డాక్టర్లకు జీతాలు పెంచబడ్డాయి. అన్నిటికన్నా ప్రధానంగా నిరుపేదలకు, దళిత వర్గాలవారికి ఆరోగ్య సౌకర్యాలు కల్పించబడవలెనని కృషి చేశారు.

శ్రీ చెన్నారెడ్డిగారికి గుళ్ళు, గోపురాలు, స్వాములు, దైవజ్ఞులంటే ప్రేమా, భక్తీ మెండు. అందుకే ప్రణాళికల మంత్రిగా ఉన్నప్పుడే శ్రీశైల, త్రిపురాంతక దేవాలయాలకు రోడ్లు వేయించారు. వారి ఊరైన సిరిపల్లిలో సాంబ సదాశివ, గౌరీ ఆలయాలు సొంతంగా నిర్మాణం చేయించారు. ధర్మపురి, రాజగోపాలపురం, కీసరగుట్ట, దాక్షారామ దేవా లయాలను పునరుద్ధరింప చేశారు. కొన్నిటిని క్రొత్తగా నిర్మింప జేశారు. ఈ నిర్మాణాలకు వాస్తుశాస్త్ర నిపుణులైన స్థపతిని, ఆగమ శాస్త్రవేత్తను నియమించారు. ఆసేతు హిమాచల పర్యంతమైన దేవాలయా లన్నిటినీ దర్శించారు. అది వారి పూర్వజన్మ సుకృతంగా భావిస్తారు దంపతులు. నైమిశారణ్య సత్ర యాగాలను చూచి ధన్యులైనారు. అడగబోయిన తీర్థ మెదురైనట్లుగా వీరు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా ఉన్నప్పుడే అలహాబాదులో కుంభమేల కలిసివచ్చుట కూడా విశేషమే. ప్రతినిత్యం ఉదయం స్నానంచేసి పట్టుపంచెతో, రుద్రాక్షమాలతో, విభూతిధారణ చేసిన శ్రీ చెన్నారెడ్డిగారిని శ్రీనాథుడు చూచివుంటే "భస్మహో ప్రమథుడు వాల నొప్పారు శంభు నర్చనము చేయునపుడు రెండవ శంభునట్లు" అని వర్ణించి ఉండేవాడు.

## మహానాయకుడు

చెన్నారెడ్డిగారు ఎంత శక్తిమంతులో వారి ఆలోచనాపరిధి అంత విస్తృతంగా ఉంటుంది. ఆ చూపు కొన్ని తరాలు ముందుకు చూస్తుంది. ఆ ఆలోచనాపరిధిని వేగాన్ని అందుకోవటం సామాన్యులకు శక్తి చాలదు. ఇది కేవలం భగవద్దత్తమైన వరం. విద్యుత్తు వంటి చురుకుదనం, జలపాతం వంటి వేగం వారిని కుదురుగా ఉని కూర్చుండనివ్వవు. వాడి వంటి పదునైన బుద్ధికి మరో పదును కత్తి ఎదురైనప్పుడు ఘర్షణ తప్పదు. అందుకే శ్రీ చెన్నారెడ్డిగారు తిరుగుబాటు మనిషిగా పేరుపొందారు. క్రొత్తక్రొత్త పేర్లతో పార్టీలను స్థాపించారు. ఆ పార్టీకి నామకరణం మొదలుకొని సకలోపచారాలూ చేస్తారు; మెరుగులు దిద్దుతారు. అది ప్రతిపక్షాలకు ప్రక్కలో బల్లెంగా, సింహస్వప్నంగా పరిణమిస్తుంది. చెన్నారెడ్డిగారికి చేతినిండా పని ఉంటేనే విందు అన్నా రెవరో. అంతేకాదు, ఆయన పదవిలో ఉంటేనే అధికార పక్షానికి లాభం; అవతల ఉంటే ఝంఝామారుతం వంటివారు. అందుకే ఆయన మంత్రిమండలిలో ఉన్నా, ప్రజా ఉద్యమాలు నడిపినా మహా నాయకుడే. ఆయనది భల్లూకపు పట్టే. కేవలం పట్టుదల మాత్రమే కాదు, 'ఒక కంట నిదురించి, వేరొకంట జాగరణ చేసే' అన్నట్లు భల్లూకపు జాగృతి కూడా ఉంది వారిలో.

డాక్టరుగారు వేదిక ఎక్కితే ప్రజాసమూహం తండోపతండాలుగా తరలి వస్తారు. నిండు పున్నమివేళలో పొంగే సముద్రంవలె జనబాహుళ్యం కదులుతుంది. మన్ను జల్లిన రీతి, మంత్రించినట్లు, సూత్రధారుడు ఆడించిన బొమ్మలవలె, ఆబాలగోపాలం ఆయనకు వశులౌతారు. వీరి సింహగర్జనకు మిత్రమండలి, సుముఖులైన వారు, విద్యాగంధంలేని పామరులేకాక, ఎల్లా ఉంటుందో ఉపన్యాసం అని ప్రతిపక్షీయులు, విద్వాంసులు కూడా వెళ్తారు. ఈ సంఖ్య ఎక్కువ. జనసందో హంగా ఉపకరించడమే కాక ఆ ఉద్వేగంలో, ఆ మాటల ప్రవాహంలో పడి కొట్టుకొని పోయి, వచ్చిన పని మరచి, తోటి వారితోపాటు ఆనందంలో కరతాళధ్వనులు చేసిన సందర్భాలెన్నో ఉన్నవి. ఇది కేవలం పూర్వజన్మ సుకృత విశేషంవల్ల రెడ్డి గారికి దక్కిన మహాభాగ్యం. రానురాను వీరి ఉపన్యాసాలు అనర్గళమై విషయ సమృద్ధితోపాటు భాషాపాటవాన్ని, ఉచితాన్ని సంతరించుకుని ఆశ్చర్యజనకంగా ఉంటున్నాయి. ఉర్దూ, ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషలు కొట్టినపిండి వీరికి.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

### ఆవేశాన్ని మించిన ఆలోచన

నిజాం పరిపాలనలో నవాబులు, జమీందారులు, ఎంత సుఖించి భోగాల స్వర్గాన్ని అనుభవించారో సామాన్యులు అంత బాధపడ్డారు. ఉన్నత వర్గాలవారైనా పలుకుబడి ఉన్నవారు తప్ప తదితరులు ఉద్యోగాలల్లో చేరలేదు. ఆ అవకాశం దక్కలేదు. పొట్ట గడవని వారు పెండుకుని సామాన్యులు ఎక్కువగా చదువుకోలేదు. ఆ సందర్భంలోనే నిజాం ప్రభుత్వం పోయింది. మన రాజ్యం వచ్చిందని తెలంగాణావారు మురిసిపోయారు. తెలుగు పేరు వింటే చాలు ఎవరైనా సరే, కుల మతాలతో ప్రమేయం లేకుండా ముల్కీ, సర్టిఫికేట్లు ఇచ్చింది మావారని పొంగిపోయారు. పెద్ద తరువాతగా వస్తున్న రాజకీయ చైతన్యంతో మేలుకొన్న ఆంధ్ర సోదరులు త్వరత్వరగా కాలేజీలల్లో, ఉద్యోగాలలో చేరిపోయారు. ఈ ప్రాంతంవారు వంక పెట్టి ఓనమాలు దిద్దుకునే వరకు అన్ని గదులు నిండిపోయాయి. పాపం ఎవరికైనా కడుపుచిచ్చే. కలతలు పెరిగసాగింది. ఏదో ఉద్యమ రూపంలో విద్యార్థులు ఊరేగింపులు చేశారు. సంప్రదింపులు జరిగి, తిరిగి ఎవరికి వారు కలిసికట్టుగా అన్నదమ్ముల్లై మెలగినారు. కాని, ఉన్నట్టుండి 1968 లో ప్రత్యేకపు తెలంగాణావు వాదనలు వ్యాపించి, సెగలు మారుతూ మిణుగురులు పొడసూపినవి. ఇంతలో డా. రెడ్డిగారు ఢిల్లీ నుండి వచ్చి ఈ ఉద్యమ సారథ్యాన్ని వహించారు. అది పట్టణంలోనే కనని వినని ఉద్యమంగా విరిసిపోయింది. నాయకుడు ఎంత ప్రతిభ కలవాడైనా దూరదృష్టి కలవాడు ఉద్యమాలను చాలకాలం సాగించకూడదు. అది ప్రజా జీవితానికి, పిల్లల చదువుకి, నైతికపు విలువలకు, స్థాపిత వ్యవస్థకు గొడ్డలిపెట్టుగా ఉంటుంది. అందుకేనేమో ఈ ఉద్యమం విరమించబడింది. ఈ సందర్భంలోనే తెలంగాణా ప్రజా సమితి అనే పార్టీని (T. P. S.) శ్రీ రెడ్డి గారు స్థాపించారు. 1971 లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఈ పార్టీవారు 14 స్థానాలల్లో పోటీచేసి గెల్చుకున్నారు. ఈ ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకుని కాబోలు ప్రత్యేక ఆంధ్రా ఉద్యమం వచ్చింది. ఏమైతే నేం, ఎన్నో ఒప్పందాలతో, ఒడంబడికలతో, రాజకీయపు షరతులతో గట్టి ముడి వేశారు. రాయలసీమ, తెలంగాణా, సర్కారు జిల్లాలవారు కలిసి ఇప్పుడు ఐదుకోట్లు అయ్యారు. ఎన్ని ప్రాంతీయ భేదాలున్నా, భాషలో యాసలు వేరైనా, మనం తెలుగువారం, మన భాష ఒకటే, సాహిత్యం ఒకటే, జాతి ఒకటే. ఈ సౌభాగ్యం ఎన్ని నోముల పంట! శ్రీ చెన్నారెడ్డిగారు ఉద్యమపు రోజుల్లోనే తన ఇంటికి కోడలుగా ఆంధ్ర ప్రాంతపు అమ్మాయిని స్వీకరించారు. ఇది వారి హృదయ వైశాల్యానికి గీటురాయి అని చెప్పవచ్చు. చెన్నారెడ్డిగారు ఉత్త ఉద్వేగి కాదు, ఆలోచనాపరుడు కూడా అనే విషయం ఈ ప్రత్యేక తెలంగాణా ఉద్యమ ఉపసంహారంతో రుజువైంది.

### గంగా గోదావరి సంగమం

అప్పుడే కేంద్రంలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా ఉంటున్న రోజులు. ప్రజ్ఞాపాటవం ఉన్న రాజకీయ వేత్త ఆమె. నిప్పును మూటగట్టినట్టుగా ఈ అగ్నిపిడుగును బాధ్యతారహితంగా ఉంచకూడదని తలచి 'మణులకు కోడెకు వేలు మనుగడాడు' అని ఉత్తర ప్రదేశ్ గవర్నరు పదవిని ఇచ్చి సన్మానించింది. అందరూ హర్షించారు. పదవుల్లో వెళ్ళిన తరువాత ఉన్నత సింహాసనం ఎక్కి లాంఛనప్రాయంగా అధికార దర్పాన్ని ధరించి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సుఖించవలసిన పదవి ఇది, అందుకు ఈ కోడె లొంగేనా ? అని శ్రీ చెన్నారెడ్డిగారి ఆత్మలక్షణం గుర్తించిన స్నేహితులు కలుకుపడ్డారు. కొందరు 'అదృష్టవంతులను పదవులు అన్వేషిస్తూ వస్తాయి' అని తృప్తిపడ్డారు. ఏమైతే నేం 1974 అక్టోబరు 24, విజయదశమినాడు ఉత్తరప్రదేశ్ రాజ్యపాల్‌గా పదవీస్వీకారం చేశారు. ఆ సందర్భంలో నిష్కర్షగా **"As the first citizen of the state I shall do my very best to serve the people of the state"** అని అన్నారు. ఈ నిర్ణయాన్ని ఏదీ హర్షించినట్లుగా ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన వచ్చింది. పరిపాలనాధికారం, రాష్ట్రంలో ఉన్నత పగ్గాలు చేతి కందాయి. రాత్రింబవళ్ళు శ్రమించి ఒక నైతికపు జబ్బును పట్టించ జేశారు. ఈ ప్రచండ మారుతానికి అడ్డెక్కడ? అని మరికొన్నా ప్రజల మనస్సులో స్థానం సంపాదించుకొన్నారు. బాలభవన్ స్థాపించి, ఉచితంగా రక్తాన్ని సరఫరాచేసే పద్ధతిని అమలు పెట్టి, గోవర్ధన పరిశ్రమలు చేసి, ఆనందమాయికి అనుగుణ్యమై, పెద్ద దాదా మనుష్యు లేని, సంస్కృత విద్యాలయాలకు భూములను కల్పించి, అందరి దృష్టిలో తామైనారు. అప్పటికన్న మిన్నగా వీరు ఉత్తరప్రదేశ్‌లో 17 విశ్వవిద్యాలయాలకు చాన్సలరుగా ఉంటూ ఉత్తమ సంప్రదాయాలను నెలకొల్పినారు. వీరి కాలంలోనే ఉత్తర ప్రదేశ్ విశ్వవిద్యాలయాలు దాక్షిణాత్యులైన ప్రసిద్ధ కవులను, విద్యాంసులను డి. లిట్., బిరుదాలతో




CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

సన్మానించి ఔచిత్యాన్ని ప్రదర్శించినవి. ఈ విషయాన్ని పురస్కరించుకొని అక్కడి పత్రికలు ప్రశంసిస్తూ "గవర్నర్ డా. చెన్నారెడ్డి ఉత్తర ప్రదేశ్ కే రాజ్యపాల్ కే రూప్ మే అప్నే కార్యకాల్ కే ప్రారంభ్ సే హీ ఉత్తర్ ఔర్ దక్షిణ భారత్ కే బీచ్ సేతూకా కామ్ కర్ రహే హై" అని ప్రకటించినవి. ఈ విధానంవల్ల ఉత్తర దక్షిణ ప్రాంతాలల్లో ఉండే సాహితీ వేత్తలకు మధ్య ఉన్న అడ్డుగోడలు తొలగి పరస్పర భావ వినిమయంతో సాన్నిహిత్యం పెరిగి సాహిత్య పురోభివృద్ధికి మార్గం సుగమ మౌతుంది. అందుకే ఆమోదనీయమైన ఈ పద్ధతి గంగా గోదావరీ సంగమ కార్యక్రమంగా పేరు మోసింది. ఈవిధంగా అన్ని రంగాల్లో వారి వ్యక్తిత్వాన్ని కనబరుస్తూ నూతన కార్యక్రమాలను చేపట్టి ఉత్తర దక్షిణాల మేలు కలయికకు తొలి నారు నాటిన కీర్తిని దక్కించుకున్నారు.

## ఉక్కుమనిషిలో వజ్రసంకల్పం

రాజకీయ రంగం విచిత్రంగా మారింది. అనూహ్యమైన పరిణామాలొచ్చాయి. శ్రీ చెన్నారెడ్డిగారి రాజకీయ జీవితం మరొక్క మలుపు తిరిగింది. దైవనిర్ణయం వేయి దీపికలతో వెలిగింది. చెన్నారెడ్డిగారు 1977 అక్టోబర్‌న ఉత్తరప్రదేశ్ గవర్నరు పదవికి రాజీనామా చేసి హైదరాబాదుకు తిరిగి వచ్చారు. అన్ని రాజకీయ రంగాలల్లో సంచలనం ప్రారంభమైంది. దైవికంగా వారి మనసులో ఏమి భాసించిందో తెలియదు. కాంగ్రెస్ (ఐ) అను పార్టీగా నిర్ణయించుకున్నారు. 1978 జనవరి 18 వ నాడు కాంగ్రెసు (ఐ) అధ్యక్ష పదవిని స్వీకరించారు. ప్రచారం ప్రారంభమైంది. 'ఈ పార్టీకి ముక్కూ మొగం ఇంకా లేదు! దారా బొంగరం లేకుండా ఈ చెన్నారెడ్డి గెలిచి పార్టీని గెలిపిస్తాడట' అని అమాయకులు ముక్కుమీద వేలేసుకున్నారు. ఆ ముక్కుమీది వ్రేలు తీయకుండానే 180 స్థానాలు గెలిచి, మార్చి 6 వ నాడు ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసి, వారి నోటిని, కంటిని స్వాధీనం చేసుకున్నారు. పలుకువెంట క్రియ నడిచినట్లుగా దైవం వారి పట్ల తోడుపడి కార్యక్రమాన్ని నడిపిస్తుంటే అడ్డే దెవరు? దైవం సాకారమై పురుషకారాన్ని నడిపించిన రీతికి ఉదాహరణం ఇది.

ముఖ్యమంత్రిగా వారికి సాధారణమైన **Dynamic Political Leadership** తో నిలువెల్లా కన్నులుగా, ఒడలెల్లా చేతులుగా, 24 గంటలూ పనులుగా పని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలకు నూతనాకృతిని కల్పిస్తూ, ప్రాథమిక పాఠశాలలను అభ్యుదయ విద్యా కేంద్రాలుగా తీరుస్తూ, హరిజనులకు తలలో నాలుకవలె, దళిత వర్గాలకు పట్టుకొమ్మవలె వారి శ్రేయస్సుకు పాటుపడుతూ, జీవికకు ఉపాధులు కల్పిస్తూ, కర్షకులను కనిపెడుతూ, పండితులను సంతోషింపజేస్తూ, మతాచార్యులను సేవిస్తూ, కవులనూ కళాకారులనూ సన్మానిస్తూ, నీటిపారుదలకు వసతులు కల్పిస్తూ, పెద్ద పరిశ్రమలకు చేయూత నిస్తూ, కళాశాలలకు శంకుస్థాపనలు చేస్తూ, వసతి గృహాలకు పునాదులు వేస్తూ, నిరుపేదలకు వసతి సౌకర్యాలు కల్పిస్తూ, వృత్తి విద్యలను ప్రోత్సహిస్తూ, వైదిక విద్యలను ఆరాధిస్తూ, సన్మానాలు పొందుతూ, తులాభారాలు తూగుతూ క్రొత్త పాతల మేలు కలయికతో ముందుకు సాగిపోతున్నారు. అందుకే వీరిని గూర్చి ఎవరు ఎక్కడ చెప్పినా ఉక్కు మనిషిలో వజ్రసంకల్పం కలవాడనీ, మూర్తీభవించిన ఉత్సాహశక్తి అనీ, ఉరుములోని మెరుపనీ అంటారు. నన్నడిగితే- వారి నోముల సుకృతం భగవదనుగ్రహ విశేషంగా పరిణమించి కాలప్రభావం నడిపిస్తున్న పాత్ర అంటాను. ఈ శుభ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి యైన డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారికి భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధుల్ని నొసంగి కాపాడుతూ, వారిని ఉత్తమపథమందే నడిపించవలె నని ఆ మహాశక్తిని ప్రార్థిస్తున్నాను.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# శస్త్రాన్ని అస్త్రంగా ప్రయోగించిన ప్రజ్ఞాశాలి

**గొట్టిపాటి బ్రహ్మయ్య**

ప్రియమిత్రుడు, మన ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డిగారికి అరవై సంవత్సరాలు నిండినవా? యువతరంలోని శక్తిసామర్థ్యాలు, ఉత్సాహం, చురుకుదనం, నేను వీరిలో ఇప్పటికీ ఏమీ తగ్గినట్లు లేదే! పట్టుదల, కార్యనిర్వహణ కౌశలము యథాతథంగానే ఉన్నవి. మాట్లాడే తీరుతెన్నులు, ప్రజా వశీకరణ శక్తి మొక్కవోలేదు. భారత పితామహ శ్రేణిలోని పరమపూజ్యులు మదనమోహన మాలవ్యాగారివలె వీరు ఆయుర్వేద చికిత్స పొందినట్లు వినలేదు. తల్లిదండ్రుల నియమబద్ధ జీవిత ప్రభావమునకు తోడు వస్తుతః డాక్టరు. వీరికి గల అపారమైన దైవభక్తి, పెద్దలయెడ గల వినమ్రత, మిత్రుల యెడ చూపు ప్రేమ ప్రశంసనీయమైనవి. కాబట్టే ఈయనకు దేవుని దయ, పెద్దల ఆశీర్వచనములు, మిత్రుల తోడ్పాటు కొల్లలుగా సిద్ధించినవి.

చెన్నారెడ్డిగారితో నాకు పరిచయం 1946 లో ఆచార్య రంగాగారు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులుగా ఉన్నప్పుడు. రాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశాలకు, రైతు కాంగ్రెసు సమావేశాలకు వీరు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి చర్చలలో పాల్గొనేవారు. ఆనాడు వీరితో ఏర్పడిన పరిచయం తరువాత సన్నిహిత మైత్రిగా వృద్ధి అయినది.

ఈయన తెలివిగల విద్యార్థిగా, ప్రభుత్వ సహాయసంపత్తి పొందుతూ స్వయంశక్తిచే విద్యాధికుడై, సమర్థుడైన డాక్టరుగా మంచి సంపాదనతోపాటు, పేరు ప్రతిష్ఠలను సహితం ఆర్జించుకునే రోజులలో రాజకీయాలవైపు ఆకర్షితుడై తెలంగాణాలో ప్రముఖ రాజకీయ నాయకులలో ఒకరైనారు. అప్పటికే రాజకీయాలలో సమర్థుడైన నేతగా, ప్రజా రంజకుడుగా, పట్టుదల గల కార్యసాధకుడుగా ప్రసిద్ధిగాంచి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఉపముఖ్యమంత్రి అయిన కె. వి. రంగారెడ్డిగారు వీరి మేనమామ. వారి అండదండలు వీరికి ఉండేవి.

స్టేట్‌కాంగ్రెసునాయకులలో ప్రముఖులై హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో ఒక భాగంగా ఉండాలని, ప్రజాస్వామ్యం ప్రవేశపెట్టబడాలని తీర్మానించి చెన్నారెడ్డిగారు జయభేరి ప్రమోగించారు. హైదరాబాదు స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు. శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి మంత్రివర్గంలో మంత్రి అయి ప్రజల మన్ననలను పొందారు.

బహుభాషావేత్త, రాజకీయాలలో ద్రష్ట అయిన శ్రీ బూర్గుల వారి ఉవాచ: "చెన్నారెడ్డిని విశ్వసించి, ప్రభుత్వంలో భాగస్వామిని చేసి, ఎంత బరువు బాధ్యతలు అప్పగించినా, అహర్నిశలు కష్టించి, తన బాధ్యతలను శక్తివంతంగా నిర్వహించి, తనకు, ప్రభుత్వానికి, తన నాయకునికి గౌరవప్రతిష్ఠలు సంపాదించి పెట్టగలడు. అట్లు గాక ఆయనను గుర్తించక బైట ఉంచితే నానాతిప్పలు పెట్టగలడు."

రెడ్డిగారు తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషలలో మంచి వక్త. ఈయన వాదన, ప్రతివాదభయంకరుడైన మన డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని జ్ఞాపకం చేస్తుంది. మంచి పరిపాలనాదక్షుడు. శాసనసభలో ప్రశ్నలకు సమాధానా లిచ్చుటలో ఈయనకు ప్రథమస్థానం లభించేది. తెలంగాణాలో అన్ని జిల్లాలలో ఈయనకు విస్తృతమైన పలుకుబడి గలదు. ప్రజా సమీకరణ శక్తియున్నా అధికమే. నేటి మన రాష్ట్రపతి పూజ్యశ్రీ సంజీవరెడ్డిగారు రెండవసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈయన ప్లానింగ్, పంచాయితీరాజ్ మంత్రిగను, శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో పరిశ్రమలు, ఆర్థికశాఖ మంత్రిగను ఉండి ఎంతో రాణించారు. తరువాత కేంద్ర ప్రభుత్వంలో ఉక్కు—గనులు శాఖామంత్రిగా సమర్థవంతంగా వ్యవహరించారు.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఈయనతో కలిసి పర్యటన చేయుటం చాల ఆనందంగా ఉండేది. అనేక సభలకు, సెమినార్లకు, సమ్మేళనాలకు అధ్యక్షులుగాను, ప్రారంభకులుగాను ఆహ్వానించుట, మేము పాల్గొని ఆనందించుట జరిగేది. మనకు పాకిస్తాన్‌తో తటస్థించిన యుద్ధ సమయంలో డిఫెన్స్ నిధి వసూలునకు మేము కలిసి జిల్లాలలో పర్యటించి నిధి వసూలుచేసి యుంటిమి.

రెడ్డిగారు మిత్రులకు మంచి మిత్రుడు. కష్టనష్టాలను లెక్కచేయకుండా శ్రమించి సహాయం చేయుట తమ విధిగా భావిస్తారు.

అయితే, ఈయన శత్రువులకు మంచి శత్రువు కూడా. అయినా సందర్భములందు నీతి నిజాయితీలను వదలకుండా హుందాతనంతో మాట్లాడుతారు.

ఈయనలో మంచి రాజకీయ చతురత కలదు. నేల విడిచి సాముచేసే ప్రవృత్తి ఏమాత్రం కాదు. కార్యనిర్వహణకు సామదాన భేదోపాయాలను ప్రయోగించే ప్రజ్ఞాధురీణుడు. మహాత్మా గాంధీ ప్రభావం ఈయనపై పడకపోతే అచ్చంగా మహామంత్రి చాణక్య పథానువర్తియై ఉండేవారు. ఈయనలో రాజసం పాలు హెచ్చు. ప్రజాస్వామ్యమే ఈయన ఏకైక లక్ష్యం అయినా యుగంధరుని రాజకీయపు ఎత్తుల ఛాయలు కలవు. డాక్టరుగా ఉపయోగించే శస్త్రాన్ని అస్త్రంగా జయప్రదంగా ప్రయోగించే కార్యసాధకుడుగా ప్రతిష్ఠ నార్జించిన ఈ ప్రియమిత్రుని శక్తి సామర్థ్యములన్నీ ఒక వైపున ఉంచి, మరొక వైపున ఈయన చిన్నవాడు మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడై, పై చదువులకు ఉద్యుక్తు డగుచున్న సమయాన అన్ని విధాల సహాయసంపత్తి నివ్వగల పెద్ద మేనమామ శ్రీ కె. వి. రంగారెడ్డిగారు తన కుమార్తెను ఈయనకు ఇచ్చి మేనల్లుని అల్లునిగా చేసుకొనవలెననే భావం వెలిబుచ్చినపుడు, జంకు గొంకులు లేకుండా ఖండితంగా "నేను బుల్లిమామయ్యగారి అమ్మాయిని (చిన్నవాడు తండ్రి చనిపోగా తన తల్లితో కలిసి పెదతండ్రిగారి ఇంటనే పెరుగుచున్న వి. ల. సా. సావిత్రమ్మను) చేసుకుంటాననీ చెప్పిన బాలచెన్నారెడ్డిలోని ఉదాత్త మానవత్వం ఆయనను ఇంతవానిగా చేసినదని నేను అంటాను. వి. సా. సావిత్రమ్మ తన చిటికెనవ్రేలును చిరంజీవి చెన్నారెడ్డిగారికి అందజేసిన శుభముహూర్తబలం తోడై ఈయనను ఇంతవానిగా చేసినదని పెద్దల వాక్కు.

చిరంజీవి చెన్నారెడ్డి డాక్టరు చెన్నారెడ్డిగా రూపురేఖలు దిద్దుకొని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అఖిలభారత ప్రతిష్ఠ నందుకొనుచున్న సమయాన ఈయన ఉన్నత విద్యకు తోడ్పడి ఆశీర్వదించిన కీర్తిశేషులు కొత్వాలు శ్రీ వెంకటరామా రెడ్డిగారి ఆత్మకు జోహారు లర్పించుట నా విధిగా భావిస్తున్నాను.

మిత్రులు డాక్టరు చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సమయాన ఈ దంపతులకు, వీరి సంతతికి పరమేశ్వరుని కృపా కటాక్షములు ఎల్లప్పుడూ ఉండాలని కోరుచున్నాను. నాది బ్రహ్మవాక్కు అగునుగాక!

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# మహామనీషి

దాశరథి

అన్నా ! చెన్నారెడ్డి !
మిన్నంటెడి కీర్తితోడ మెలగెడి నీ వీ
మన్ననయుం గల మనుజుల
నెన్నడు మరువవు ప్రజాహితేచ్ఛువు వగుటన్.

ఒకవైపు వేద మంత్రోచ్చారణలు విందు వాధ్యాత్మిక ప్రభావాభిరక్తి,
ఒక్కరేవ కవితా కళకు జోత లిడెదవు బహుభాష లెరిగిన వాడ వగుట,
ఒకవంక నీవు గాయక సార్వభౌముల గాన మాధుర్యమ్ము నానగలవు,
ఒకజాడ నర్తకీ సుకుమార నవనాట్య భంగీ తరంగాల పొంగగలవు,
ధార్మికమ్ము, సకల కళా మార్మికమ్ము, కార్మికము, కర్షకము నీ జగమ్ము సుమ్ము ;
అయిదు కోట్ల తెలుంగుల కధిపతి వయి, అందరికి మేలు గావించుచుందు వీవు.

రెండుమార్లు వచ్చెలే కాళయుక్తి ! నీ
షష్టిపూర్తి జరుగు సమయమునకు ;
మరల మరల వచ్చి తరుణత్వముల తెచ్చి
ఇచ్చుగాక ! నిన్ను మెచ్చుగాక !

ఉక్కుమంత్రి వైతి వొకనాడు కేంద్రాన ;
ఉత్తర ప్రదేశ ముల్లసిల్ల
రాజ్యపాలుడ వయి రాజిల్లినా వీవు ;
వలచె ముఖ్యమంత్రిపదవి నేడు.

వటభూజం బిది నీడ కొందరికె ; సేవాబాహువుల్ సాచి నీ
విటు కోట్లాది జనాళికిన్ విలువ గూడే కాదు కూ డిచ్చి సం
కటముల్ వాపి జయేందిరాశిషములన్ గైకొన్న వీరుండ, వు
త్కట మేధావివి నీవు ; గైకొనుము నా కావ్యాంజలిన్, మిత్రమా !

చతురాననుడే చతుర్వేదముల
చతుర్దిశలలో చదువుచుండగా
చరితార్థుం డగు చన్నారెడ్డికి
షష్టిపూర్తి ఉత్సవము జరిగెగా !


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# వెలుగుబాట

పుట్టపర్తి నారాయణాచార్యులు

---

కం. ఏ నిన్ను జూచి యెఱుఁగను
గానీ, నీయశము సురభికమనీయం బై
వీనులఁ బడినది, ధైర్య
చ్ఛిన్నాహిత హృదయ, మర్రి చెన్నారెడ్డీ !

సీ. పలుకులో గాండీవ ప్రవిముక్త పార్థశ
రాసారముల నేచినట్టి వాడి
పనులలో కాలయాపన పైచనట్టి వి
శృంఖల కఠోరంబైన సాహసంబు
మనసులో వల్లకీ మధుర తంత్రీ నిస్వ
నమ్ముల మున్న గానముల ఫణితి
తలపులో దేశ సంతత నవ్య భద్రాజి
హర్ష, వార్ధక్య విస్ఫూర్తితమ్ము

తే. గీ. అభ్యుదయపంథ నీవు నాయకుండ వగుట
తెలుఁగుజాతికి నీతివి వెలుగుబాట
రెడ్డిరాణ్మణీ ! బ్రదుకు సుశ్రీక మగుచు
జరుగుగావుత, నీకు నిష్కంటకమ్ము.

శ్లో. సర్వ వైభవ సముచ్చయాంచిత, శ్వేతశైల శిఖరాధి వాస్తవః
వర్ధతు త్వయి నితాంత సమ్మదం, దుగ్ధవార్ధిలహరీ సుధాంచితం.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సందర్భాన
# డా. మర్రి చెన్నారెడ్డిగారి సందేశం

❖

"ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జాతీయ సంఘటనలలో చాల గొప్పది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రభుత్వం మన దేశప్రజల సహకార అభిమానాలను ఆకర్షించడానికి అనేక ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమానికి అట్లాంటి ఆకర్షణ లేదు కాని, భాషాభిమానం ప్రతివ్యక్తిపైన ఎంతో ప్రభావాన్ని కలిగి ఉండి, దేశంలో అనేకచోట్ల అనేక విధాలుగా రూపం దాల్చింది. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వ ప్రభావం కలిగి కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఈ చిక్కు సమస్యలనన్నిటిని అలవోకగా, సమరసంగా పరిష్కరించగలిగింది.

ఆంధ్రప్రదేశ్ అవతరణ తీర్మానం అయేసరికి మాకు అనేక ఆందోళనలు కలిగి తెలంగాణము విడిగా ఉండిపోతే బాగుండునని తోచింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతున్నందుకు ఇవాళ చాలా సంతోషంగా ఉన్నది. అభివృద్ధి పథంలో ప్రజల గమనం నిర్నిరోధంగానే సాగుతుందనే నమ్మిక, సంతృప్తి కలిగాయి.

ఆంధ్ర నాయకత్వం ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి తగు ఔదార్యంతో వ్యవహరించింది. భవిష్యత్తులో కూడా ఆంధ్ర తెలంగాణాల భేదభావం లేకుండా ఆంధ్రప్రదేశ్‌గా వ్యవహరించడానికి ఇదే విధమైన సహకారం ద్యోతకమవుతుం దని నా నమ్మిక; ఆంధ్రప్రదేశ్ ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చెందాలని నా ఆకాంక్ష! మన రాష్ట్రప్రారంభం శ్రీ నెహ్రూ దీవనతో జరగడం శుభావహం!!

మన ప్రజలకు తగు ఉత్సాహం, శక్తి కలిగించాలని, వారు బాగుపడాలని భగవంతునికి నా ప్రార్థన."

(ఆంధ్రపత్రిక, నవంబరు 1, 1956)



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

## ఆశీః

దివాకర్ల వేంకటావధాని

శ్రీరామప్రియుఁడున్ సరోజభవుఁడున్ శీతాద్రిజామాతయున్
భూరిప్రాభవమున్ సుఖంబును శ్రుతిప్రోక్తాయురారోగ్యముల్
ధీరోదాత్తత నిత్యమంగళప్రశస్తిం గూర్చి మంత్రీంద్రు చె
న్నారెడ్డిన్ సకుటుంబకున్ మనుచుతన్ షష్ట్యబ్దపూర్త్యుజ్జ్వలున్.

పలికెడివల్కు లాజ్ఞలుగ భాసిల, చేసెడిచేఁత లన్నియున్
తెలుఁగు ధరిత్రికిం బ్రగతి తెన్నులు తీర్పఁగ, చూపుఁగల్వ లా
పుల నధికృత్యమాజమును ముంప కృపామధువృష్టి, చైత్రునిం
బలె నిడుమా కవోష్ణత శుభంబును చల్లన మంత్రిశేఖరా!

ఒకరికి షష్టిపూర్తి యగు నొక్కరికే మఱి షష్టిపూర్తి యౌ
నకలుష దేశభక్తి, సుజనావనరక్తి, పరార్థపూరణ
ప్రకటిత శక్తి కల్గ మీమువంటి సమర్థుల షష్టిపూర్తి స
ర్వకుతల తుష్టిపూర్తి యయి భాసిలు మఱిపయోధి చంద్రమా!

వైద్యశాస్త్రమునందు వాస్త్వాగమములందు
సమమానపాండితి నందినావు
దేశప్రసూదాస్య పాశ విముక్తికై
సంతతోద్యోగమ్ము సలిపినావు
అనుపమ రాజకీయజ్ఞానసంపద
నగ్రగణ్యుండ వై యలరినావు
మంత్రిముఖ్యుండ వై మఱి కేంద్రమంత్రి వై
రాష్ట్రపాలకుండ వై ప్రబలినావు
భారతీయము సంస్కృతి వైభవమ్ము
ప్రోది సేసి రక్షింపఁగా పూనినావు
సంతతము దైవతముల పూజింతు భక్తి
మఱియు నొక షష్టి పొందుమా! మంత్రివర్య!

సదమల కీర్తికాంతులు దిశాతతికిం దెలిపూఁత కూర్పఁగా
మదమలిన ప్రవృత్తులకు మాన్యచరిత్రము బాట తీర్పఁగా
విదితమతిప్రభల్ భరతపృథ్వికి నభ్యుదయం బొనర్పఁగా
పొదలు మహామతీ! తెలుఁగు భూమికి పెట్టని భూషణంబవై.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



డా॥ చెన్నారెడ్డి దంపతులు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



తమ కుటుంబ సభ్యులతో డా॥ చెన్నారెడ్డి

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# సన్మానసంఘ కార్యవర్గ సభ్యులు



[illegible]
(అధ్యక్షులు)



[illegible]
(ఉపాధ్యక్షులు)



[illegible]
(ఉపాధ్యక్షులు)



[illegible]
(ప్రధాన కార్యదర్శులు)



[illegible]
(ప్రధాన కార్యదర్శులు)

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# ఆధునికాంధ్ర చరిత్రలో డాక్టర్ మఱ్ఱి చెన్నారెడ్డి పాత్ర

ఖండవల్లి లక్ష్మీరంజనం

ప్రజాస్వామ్య పరిపాలనలో వ్యక్తి ప్రాధాన్యానికి అవకాశం లేదు. మంచి చెడ్డలు, తప్పొప్పులు సామూహిక బాధ్యతగానే ఉంటాయి. సహా అంటే ఒక నాయకుడు ముఖ్యమంత్రియో, ప్రధాన మంత్రియో అయితే అతని కాలంలో జరిగిన అభివృద్ధి కాని తిరోగమనం కాని ముఖ్యమంత్రి ప్రధాన మంత్రి నిర్వహణ నైపుణ్యం చేతనూ కార్యదీక్ష చేతనూ జరిగినదని అనుకోవచ్చు. అదైనా ప్రత్యక్షసత్యం కాదు. డా. చెన్నారెడ్డిగారు హైదరాబాదు రాజ్యంలోను, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత దానిలోను అప్పుడప్పుడు అమాత్యులుగా ఉంటూ వచ్చారు. స్వల్పకాలం కేంద్ర ప్రభుత్వంలో ఉక్కు–గనుల మంత్రిగా కూడా ఉండినారు. ఏడెనిమిది నెల్లుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు. డాక్టరుగారు ఆయా కాలాల్లో అమాత్యులుగా ఉన్నప్పుడు ఏయే ప్రణాళికలు వేశారో, అమలు చేశారో, పురోగమనం సాధించారో నికరమైన రికార్డుల సహాయంతో గాని చెప్పడానికి వీలులేదు. అట్టి అంశములు ఇంకా సేకరించబడాలి. రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత నిర్వహిస్తున్న అభ్యుదయ కార్యక్రమాలే మనముందు ఉన్నాయి. యౌవనారంభం నుంచీ వీరు ప్రజా హితోద్యమాల్లో తాల్చిన భూమికలు కొంతవరకు తెలియవస్తున్నాయి. చెదురుమదురుగా లభ్యమవుతున్న వీటినన్నిటినీ పోగుచేసి ఆయన రాజకీయాంతర్యం ఊహించాలి. మన నాయకుల విషయంలో సద్బుద్ధినే సంభావన చేయాలి. వ్యక్తిపరములైన ఆరోపణలూ, వక్రభాష్యాలూ పనికిరావు. చెన్నారెడ్డిగారి ప్రజాహిత జీవిత సన్నివేశాలు లభ్యమైనంతవరకు సమాలోచన చేస్తే కనబడే దేమంటే—'వెనుకబడిన తనాన్ని—అది ఎక్కడ కనబడినా—వెనుకకు నెట్టివేసి, దాని అడుగున పడివున్న ప్రజా నీకాన్ని వెలుతురులోకి తీసుకురావడమే' వారి ఆంతర్యంగా కనబడుతుంది. ఈ ప్రయత్నంలో వారు వీరులుగాను, ఒక్కొక్కప్పుడు నిష్ఠురులుగానూ కూడా ప్రత్యక్ష మవుతారు. అందర్నీ సంతోష పెట్టాలనే రాజకీయ నాయకుల చాపల్యం వారి కున్నట్లు కనబడదు. శ్రీ కృష్ణదేవరాయలవారు రాజ్యాధిపతులకు ఒక సూత్రం చెప్పారు. "నాలుకపై తేనె—మనము కత్తెర"—ఇది నృపాలున కవసరమని ఆయన భావించారు. ఇది రాయలవారి కల్పన కాదు. ప్రాచీన అర్థ శాస్త్రవేత్తలు కొందరు ఈ భావాన్ని ఎప్పుడో ఆవిష్కరించారు. డాక్టరు చెన్నారెడ్డిగారికి ప్రమేతి అభ్యస్తమైనట్లు కాన్పించదు. అందరికీ పథ్యమైనది చెయ్యాలనే వారి సంకల్పం. అందరికీ ప్రీతిగా మాట్లాడడంలో వారి కంత అభినివేశం లేదు. దీంట్లో బలా బలాలు లేకపోలేదు.

శ్రీ చెన్నారెడ్డిగారి ప్రజా జీవితాన్ని తెలంగాణా ఆంధ్ర మహాసభా కాలం నుంచీ ఎత్తుకోవచ్చును. నిజాముల నిరంకుశ పాలనలో హైదరాబాదు ప్రజలు, ఆంధ్ర, మహారాష్ట్ర, కన్నడ ప్రజలు పరిసర ప్రాంతాల ప్రజలకన్న చాలా వెనుకబడి ఉండేవారు. అందులోనూ తెలుగువారు మరీ నిస్తేజస్కులయిపోయారు. ఏడవ నిజాము సర్. మీర్ ఉస్మానలీఖాను గారి కాలంలో నిరంకుశత్వానికి తోడు ముస్లిము మత పాక్షిక దృష్టి ప్రబలిపోయి హిందూ ప్రజలు పెక్కు కడగళ్లకు గురి అయ్యారు. జనసందోహానికి ప్రాథమిక హక్కులైన వాక్స్వాతంత్ర్యము, సమావేశ స్వాతంత్ర్యము, పత్రికా స్వాతంత్ర్యము కనుచూపు దూరంలో లేకుండెను. పాలకుల మతమునకు చెందినవా రవడంచేత ముసల్మానుల స్థితి ఒక మాపువాని మేలుగా ఉండేది. నిజాముల నిరంకుశపాలన క్రింద ఉన్న పెద్ద చిన్న జాగీర్దారులు దేశముఖులు మున్నగువారు ఛోటా సామ్రాజ్యాధిపతులుగా మెలుగుతూ ప్రజానీకాన్ని పలువిధముల పీడిస్తూ అప్పుప పరాన్నభుక్కులుగా ఉండేవారు. అనేక రకాల పన్నులను వేసి ధనార్జన చేసి భోగపరాయణులుగా జీవించేవారు. వీరు పేద ప్రజానీకంపై విధించే పన్నులు చిత్ర విచిత్రంగా



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఉండేదని శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు తమ స్వీయ చరిత్రలో (పుటలు 46, 47 లో) వివరించారు. తొట్టి పన్ను, బూడిద పన్ను, మోటారు పన్ను, గుర్రపు పన్ను, యాత్ర పన్ను ఈవిధంగా లెక్కలేనన్ని మార్గాలలో వీరు పన్నులు రాబట్టే వారు; వెట్టి చాకిరీ చేయించుకొనేవారు. ప్రభుత్వోద్యోగులు దొరలు (క్యాంపు) వెడితే గ్రామ ప్రజలు ప్రతిఫలాపేక్ష లేకుండా వారికి ఆహారపదార్థాలు మొదలైనవి సరఫరా చెయ్యాలి. వర్తకులు నామమాత్రపు ధరలకు సరకులు అందించాలి. లేకపోతే తప్పుడు కేసులలో ఇరికించి వారిని పోలీసు దౌర్జన్యానికి గురి చేసేవారు. సంగ్రహంగా చెప్పాలంటే యూరపులో 18వ శతాబ్దిలోను, బ్రిటిషు ఇండియాలో 19వ శతాబ్దిలోను రూపుమాసిన ఫ్యూడల్ వ్యవస్థ నిజాం రాష్ట్రంలో 20వ శతాబ్ది మధ్యదాకా తిష్ఠ వేసుకొని ఉండేది. ఈ దుస్థితిని శ్రీ మందుముల నరసింగరావుగారు తమ గ్రంథము 'ఏబది సంవత్సరముల హైదరాబాదు' (పుట 136)లో ఇట్లా చిత్రించారు. "బ్రిటిషు ఇండియాలోని రాష్ట్రాలలో 1885 సంవత్సర ప్రాంతమున ఆచరణలో పెట్టబడిన స్థానిక స్వపరిపాలనా పద్ధతిని హైదరాబాదు రాజ్యములో ప్రవేశ పెట్టుటకు 1935 సంవత్సరములో ఆంధ్ర మహాసభ వేదిక నుండి నిజాము ప్రభుత్వము వారిని వేడుకుంటున్నారంటే రాజకీయంగా ఇక్కడి ప్రజలు పరిసర రాష్ట్రాలలో నివసించే తమ సోదరులకన్న 50 సంవత్సరాలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నమాట."

ఇటువంటి రాజకీయాంధకారంలో నుంచి తెలంగాణా ప్రజలను దాటించి సాంఘిక సాంస్కృతిక చైతన్యం వారిలో కల్గించటానికి ఆంధ్ర మహాసభలు ఏర్పడ్డాయి. నిజాము పరిపాలన క్రింద రాజకీయములు అనే పదం స్వప్నంలో అయినా అనుకోవడానికి వీలులేని దినాల్లో, ప్రజానీకంలో జాగృతి కల్గించడం అంటే అదొక కత్తిమీద సాము. గ్రంథాలయములు, పత్రిక సంఘములు, వృత్తి సంఘములు మూలంగా చేసుకొని ఆంధ్ర నాయకులు ప్రజల్లో చైతన్యం కలిగించడానికి అహోరాత్రాలు కృషి చేసేవారు. ఆంధ్ర మహాసభలు జరుపుకోడానికి ప్రభుత్వానుమతి సంపాదించడం అంటే ఆకాశం భూమికి దింపడం వంటిదే. గష్తీ 53 అని చెప్పబడే ప్రచండ శాసనం సభలు సమావేశాల మీద వజ్రాయుధంలా పడేది. తాబేళ్లకన్న ఎక్కువ ఓర్పు, నేర్పు గల ఆంధ్ర నాయకులు ఎట్లో అవమానాలకు లోనయి కూడా తమ లక్ష్యం సాధించు కునేవారు. ఆంధ్ర మహాసభ మొదటి తరం నాయకుల్లో శ్రీ మాడపాటి హనుమంతరావుగారు, కొండా వెంకటరంగారెడ్డిగారు, బూర్గుల రామకృష్ణారావుగారు, మందుముల నరసింగరావుగారు, సురవరం ప్రతాపరెడ్డిగారు చెప్పదగినవారు. వారికన్న వయసులో చిన్నవా రవడంచేత ద్వితీయ శ్రేణి నాయకుల్లో వచ్చేవారు మందుముల రామచంద్రరావు, వల్లూరి బసవరాజు, మాడపాటి రామచంద్రరావు, మర్రి చెన్నారెడ్డి, రావి నారాయణరెడ్డి మొదలయినవారు.

**యువ నాయకుడు**

మర్రి చెన్నారెడ్డిగారు విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఆంధ్ర మహాసభలకు వెడుతూ స్వచ్ఛంద సేవక దళాలను ఏర్పరచుకొని నాయకత్వం వహిస్తూ, వృద్ధ నాయకుల లగేజీ మొయ్యడం దగ్గర నుంచి వారికి పరిచర్యలు చేస్తూ, మంచి శిష్యుడూ, సమర్థుడయిన వ్యవస్థాపకుడూ అని పేరు సంపాదించుకున్నారు. 1936 సంవత్సరం నుంచీ వీరు యువ నాయకుడుగా రాణించారు. ఆ నూత్న యౌవనంలోనే వీరు విప్లవకులు అని కూడా రుజువు చేసుకున్నారు. ఒకప్పుడు వీరు చిన్నతనంలోనే రాజాబహద్దరు వెంకట్రామారెడ్డిగారితో ఒక సమావేశం విషయంలో భేటీపడి, స్థైర్యవర్తనచేత వారి ఆశీస్సు లందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ హిందూ విద్యార్థులు 'వందేమాతరం' గేయాన్ని పాడుకొనే హక్కు కోసమై అప్పటి ప్రభుత్వంతో తలపడి తల్లియూనివర్సిటీని విడిచిపెట్టి నాగపూరు వెళ్లిపోయారు. "పైన రాబున్న వెంటేని చనుట యొప్పు" అని శ్రీనాథు డన్నాడు కదా! వందేమాతరం ఉద్యమంలో చెన్నారెడ్డిగారు పాత్ర వహించినారు. అయితే వీరు వైద్యశాస్త్రం చదువుతూండడంచేత, ఇంజనీరింగు, మెడిసిన్ చదివే విద్యార్థిబృందంతోపాటు హైదరాబాదులోనే ఉండి పోయారు. వాస్తు, వైద్య విద్యార్థులకు నాగపూరులో ప్రవేశ సౌకర్యం లభించలేదు.

ఇది ఇట్లుండగా ఆంధ్ర మహాసభా రథం పీతనడకల్లో అయినా పురోగమిస్తూనే ఉంది. నిరపాయకరమైన గ్రంథాలయోద్యమాన్ని చూసే నిజాం ప్రభువులూ వారి తాబేదార్లు ఉలికిపడేవారు. ఇదేదో కాళభుజంగం అనే వారి భీతి. "మీ ఆంధ్రోద్యమము యొక్క ఉద్దేశము ఈ రాజ్యములో నున్న ఆంధ్ర జిల్లాలను, మద్రాసు ప్రాంతములోని ఆంధ్ర జిల్లాలతో కలిపివేయవలెనని యున్నట్లు ప్రభుత్వమువారికి తెలియవచ్చినది" అని ఒక ఉన్నతాధికారి ఆంధ్ర పితామహ



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

మాడపాటి హనుమంతరావు పంతులుగారిని గద్దించినారట. ఇది 1935 సిరిసిల్ల ఆంధ్ర మహాసభ నాటి ముచ్చట. వాస్తవానికి ఇంత మొదటి దశలో ఆంధ్ర నాయకు లెవ్వరూ ఈ పరిణామం ఊహించలేదు. నిజాంగారి ఛత్రచ్ఛాయ క్రింద బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలి అని తీర్మానం చెయ్యడానికి కూడా వారు వెనుకాడుతూనే ఉన్నారు. కొన్ని షరతులకు లోబడి బాధ్యతాయుత ప్రభుత్వం హైదరాబాదు రాజ్యంలో అమలు జరగాలనే తీర్మానం 1937 సంవత్సరంనాటి ఆరవ ఆంధ్ర మహాసభలో అంగీకరింపబడినట్లు కనబడుతుంది.

హైదరాబాదు రాజ్యంలోని ఆంధ్రులు మహాసభలు నిర్వహించుకుంటూ జాగృతులు అవుతున్నారని గమనించి నిజాం రాష్ట్రంలోని ఇతర వర్గీయులు అనగా మహారాష్ట్రులు, కర్ణాటకులు కూడా మేల్కొని మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతీయ సభలు 1937 నుంచి జరుపుకోవడం మొదలుపెట్టారు. ఈ సభల్లో మొదటినుంచి తెలంగాణ ఆంధ్ర మహాసభల్లో కన్న రాజకీయ చైతన్యం ఎక్కువ మరుదుగా ఉండేది. మహారాష్ట్ర ప్రాంతీయ సభారంగం నుంచే స్వామి రామానంద తీర్థగారు రాజకీయ రంగంలో ముందుకు వచ్చారు. ఇంతవరకూ ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక సభలు వేరువేరుగా జరుగుతుండేవి. రాష్ట్ర ముస్లింలు నామమాత్రంగా అప్పు వీటిల్లో పాల్గొనలేదు. అయితే వారికి సంబంధించిన సంస్థ లేదని కాదు. ఇంచుమించు 1928 నుంచే 'ఇత్తెహాద్–ఉల్–ముసల్మీన్' అను సంస్థ హైదరాబాదు ముసల్మానుల సంఘటిత వ్యవస్థగా ఉండెను. ఇది తరువాత తరువాత బలపడి దుస్సహ మతోన్మాదానికి ఆలవాలమై నిజాం రాష్ట్రంలో కల్లోలం సృష్టించిన వృత్తాంతము ముందు ముందు చెప్పుతాము. మొత్తంమీద హైదరాబాదు రాజ్య ప్రజలందరినీ ఒక తాటిమీదకు తెచ్చి, ఒకే వేదిక నుండి బాధ్యతాయుత ప్రభుత్వం కోసం కృషిచెయ్యడానికై ఒక ప్రజాసమ్మేళనము **(People's convention)** 1937 లో సమావేశ మయింది. దీనికి అబుల్ హసన్ సయ్యదలీగారు అధ్యక్షులుగా ఉండిరి. ప్రభుత్వానికి సమర్పించే మెమొరాండము తయారు చెయ్యడానికి మాడపాటి హనుమంతరావుగారి ఆధిపత్యంలో కమిటీ ఏర్పరిచారు. కాని, ప్రజా సమ్మేళనోద్దేశము ఫలప్రదం కాలేదు. భవిష్యత్తులో ఏర్పడే శాసనసభ మున్నగు సంస్థల్లో ముస్లింలకు నూటికి 50 నిష్పత్తి ఉండాలని ముస్లిం ప్రతినిధులు పట్టుబట్టారు. ఇతర నాయకులు ముస్లింలకు 20 శాతం ప్రాతినిధ్యం ఇవ్వడానికి అంగీకరించినా వారు రాజీకి ఒప్పుకోలేదు. వాస్తవానికి నిజాం రాష్ట్రంలో ముసల్మానులు రాష్ట్ర జనాభాలో 10 శాతము మాత్రమే ఉండిరి. తరువాత ఇత్తెహాదు నాయకుడు బహదూరుయారు జంగ్–మందుముల నరసింగరావు సంభాషణలు కూడా ముస్లింలకు 50 శాతం ప్రాతినిధ్యం ఉండాలనే గొంతెమ్మ కోరికమీదనే భగ్నమయ్యాయి.

## హైదరాబాదు రాజకీయ వాతావరణం

హైదరాబాదు ప్రజల్లో రాజకీయ చైతన్యము స్థిరపడుతూంది. ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటకసభ లని వేర్వేరు ప్రాంతీయ సభలు ఉండడం కన్న ప్రజానీకంలోని ఉత్సాహాన్ని ఏకముఖం చెయ్యడం అవసరమని భావించబడింది. ఈ ఉద్దేశంతోనే అఖిలభారత జాతీయ మహాసభ ఒరవడిలో హైదరాబాదు స్టేటు కాంగ్రెసును స్థాపించవలెననే సంకల్పం నాయకుల్లో కలిగింది. 1938 సం. లో స్టేటు కాంగ్రెసు అవతరించింది. బూర్గుల రామకృష్ణారావుగారు దీని తాత్కాలిక కమిటీకి కన్వీనరుగా ఉండి సభ్యులను చేర్పిస్తూ ఉండిరి. నిజాంగారి ఛత్రచ్ఛాయ క్రింద బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపించడం తమలక్ష్య మనీ, ఇది మత పాక్షిక సంస్థ కాదనీ, రాష్ట్రేతర ప్రాంత మందలి రాజకీయోద్యమంతో స్టేటు కాంగ్రెసుకు సంబంధం లేదనీ, వీరు సోదర ముస్లిం నాయకుల్నీ, నిజాం ప్రభుత్వాన్నీ విశ్వసింప చెయ్యడానికి ఎంతగానో కృషి చేసిరి. కాని, వారి కృషి మహా బధిర శంఖారావం అయింది. ముస్లిం నాయకుల్లో సిరాజుల్ హసన్ తిర్మిజీ వంటి విశాలభావ ప్రేరితులు ఏ కొద్దిమంది మాత్రమో దీనిని హర్షించిరి. హైదరాబాదులో బాధ్యతాయుత ప్రభుత్వం ఏ పేరుతో ఏ రూపంలో ఏర్పడినా అది హిందూ ప్రజల ఆధిక్యతకే దారి తీస్తుందని ముసల్మాను నాయకులు అట్టి ఉద్యమాన్ని ససేమిరా సమ్మతించమని హఠం పూనియుండిరి. బాధ్యతాయుత పరిపాలన అసఫ్‌జాహీ వంశంవారి నిరంకుశ పాలనకు గొడ్డలిపెట్టని భయపడిన నిజాం ప్రభుత్వము స్టేటు కాంగ్రెసును పుట్టుకల్లోనే నిషేధించి తన సంకుచితత్వాన్ని వెల్లడించుకున్నది. గత్యంతరం లేక స్టేటు కాంగ్రెసు కార్యకర్తలు 1938 లోనే రాజకీయ హక్కులకై సత్యాగ్రహం ప్రారంభించారు. గోవిందరావు నానల్ అను మహారాష్ట్ర వృద్ధ నాయకుని నేతృత్వంలో సత్యాగ్రహం మొదలయింది. తెలుగువారిలో రావి నారాయణరెడ్డిగారు, బూర్గుల రామకృష్ణారావుగారు మున్నగువారు జైళ్లకు నడిచారు. త్వరలోనే స్టేటు కాంగ్రెసు ఉద్యమం స్వామి రామానంద



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

తీర్థగారి నేతృత్వంలోకి వచ్చింది. స్వామీజీ అకళంక దేశభక్తులు; కొంత తీవ్రవాదులు. నిజాం ప్రభుత్వాన్ని సవాలు చేయుటకు వీరు వెనుకాడలేదు. పూర్వతరంనాయకులు గొప్ప త్యాగాలు చేసినవారైనా వారు సమన్వయవాదు లగుటచే మిత వాదులుగా ఉండిరి. యువతరం వారు రావి నారాయణరెడ్డి, బద్దం యెల్లారెడ్డి, మందుముల రామచంద్రరావు వంటివారు మహోత్సాహవంతు లవడంచేత 'పదండి ముందుకు' అనే ధోరణిలో సాగిపోయారు.

ఇక్కడ ఒక క్షణము ఆగి స్టేటు కాంగ్రెసు ఏర్పడక ముందు హైదరాబాదు ముస్లిముల రాజకీయ భావాల్ని మనస్తత్వాన్ని ఆకళింపు చేసుకుందాము. దీని విషయమై మందుముల నరసింగరావుగారు ఇట్లా వ్రాశారు: "హైదరాబాదు రాష్ట్రము వరకు ఇక్కడి ముస్లింలు ప్రజాజీవితంలోను రాజకీయాలలోను వేరేనే ఉండసాగిరి. హైదరాబాదు ఒక స్వతంత్ర రాజ్యమనీ, భారత దేశములో, అక్కడి రాజకీయాలలో హైదరాబాదుకు ఎలాటి సంబంధము లేదని వీరి దృక్పథము. ముస్లిములలో అధిక సంఖ్యాకులు జాగీర్దార్లు, మనసబ్‌దార్లు, చాలామంది ప్రభుత్వోద్యోగులుగా జీవితము గడిపేవారు. రాజకీయాలకు దూరంగా ఉండేవారు. 1926 లో ఇత్తెహాదుల్ ముసల్మీన్ అను సంస్థకు పునాదులు వేయబడినవి." నిజాం రాష్ట్రపు హిందూ ప్రజల్లో రాజకీయ సంచలనం కలిగి పౌరసత్వపు హక్కుల కోసం పోరాటం ప్రారంభించగానే నిజాంగారు ఇరకాటంలో పడ్డారు. బాధ్యతాయుత ప్రభుత్వమంటే ఎటు చూసినా సంఖ్యాబలంచేత హిందూ ఆధిక్యతగా కనబడింది. ఇది వారి కొక గడ్డు సమస్యగా తయారయింది. నిజాములతో మునగడానికీ తేలడానికీ సంసిద్ధు లయ్యారు ఇక్కడి ముస్లిం ప్రజలు. ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థ భయాందోళనలో సతమత మవుతూంది. ప్రజా పోరాటము పెచ్చుమైనకొద్దీ ఇత్తెహాదు వారి అభివృద్ధినిరోధక వైఖరి సాంద్రతరం కాజొచ్చింది. అప్పటి వారి బెదిరింపు ధోరణి ఇట్లా ఉండేది.

1. హైదరాబాదు ప్రభుత్వము సర్వ స్వాతంత్ర్యము గల రాజరికంగా ఉండవలెను.

2. దేశాభివృద్ధికై ప్రస్తుత రాజ్యాంగ విధానంలో తప్పక మార్పులు చెయ్యవలసి వస్తే ముస్లింల రాజకీయ ఉన్నతికి దెబ్బతగిలే ఎలాటి మార్పునూ దక్కను ముస్లింలు సహించరు.

3. శాసనసభ, స్థానిక స్వపరిపాలన సంస్థల్లో ముస్లింలు అధికసంఖ్యలో ఉండవలెను.

4. ఉర్దూ భాష అన్ని శ్రేణులలోను బోధనాభాషగా, రాజకీయభాషగా ఉండవలెను.

5. ఉద్యోగాలలో ముస్లిముల ప్రాధాన్యం ఎంతమాత్రం తగ్గరాదు.

ఈవిధంగా ఉండేది ముసల్మానుల రాజీ విముఖ వైఖరి. ఇంతటితో ఆగక ముసల్మానులు ఏలేవారనీ, వీరికి ఏడు శతాబ్దాల అవిచ్ఛిన్న సార్వభౌమత్వం ఉందనీ, దానిని విడనాడుకోరాదనీ ప్రసంగాలు పలికేవారు. ఈ వితండ ధోరణి ఎంతవరకు వచ్చిందంటే ప్రతి ముసల్మానుడూ తానే హైదరాబాదు రాజ్య ప్రతీకగా భావించేవాడు. ఇత్తెహాదు నాయకుడైన బహాదూరు యార్జంగుగారు 'అనల్ మలిక్' అనే సూక్తిని ముసల్మానుల మనస్సుల కెక్కించారు. అనల్‌మలిక్ అనగా "నేనే ప్రభువును." మన వేదాంతులు చెప్పు 'అహం బ్రహ్మాస్మి' వంటిది.

ఈవిధమైన రాజకీయపు ఆటుపోటులతో హైదరాబాదు ప్రజా జీవితము సంక్షుభిత మవుతూంది. డాక్టరు చెన్నారెడ్డిగారు రాజకీయ విద్యార్థిదశనుంచి ఎదుగుతూ వచ్చారు. ఆంధ్ర మహాసభా రంగంలో మితవాద ధోరణి వెనుకపట్టు పడుతూంది. యువకులు తీవ్ర భావప్రేరితు లవుతున్నారు. 1940 సంవత్సరం తరువాత ఆంధ్ర నాయకుల్లో మూడు వర్గాలు ఏర్పడ్డాయి. చట్టబద్ధమైన మార్గాలలోనే ఆందోళన జరపాలనే మితవాదులు. ఇంతకన్నా ప్రముఖముగా ఉండాలనే వర్యావాదులైన జాతీయ వర్గము; దౌర్జన్యమార్గం అవలంబించైనా సరే నిజాం నిరంకుశత్వాన్ని అంతమొందించాలనే తీవ్ర వాదులు. వీరే కమ్యూనిస్టు వర్గము. పదకొండవ ఆంధ్ర మహాసభా కాలానికి ఈ వర్గాలు స్పష్టరేఖల్లో కనబడతాయి. 1944 లో జరిగిన భువనగిరి మహాసభాధ్యక్షత విషయమై పోటీ వచ్చినది. కొండా వెంకటరంగారెడ్డి, రావి నారాయణరెడ్డి గార్ల నడుమ పోటీ నడిచి, జాతీయవాదుల తటస్థభావంచేత వెంకటరంగారెడ్డిగారు వోడిపోయా రని తెలుస్తుంది. రావి నారాయణరెడ్డిగారు 11 వ మహాసభకు అధ్యక్షు లయ్యారు. వీరిది కమ్యూనిస్టు వర్గము. నారాయణరెడ్డిగారు ఇదివరలోనే 1941 లో జరిగిన 8 వ మహాసభాధ్యక్షులుగా కూడా ఉండిరి. కమ్యూనిస్టు ప్రచార విధానాలు, ఉపన్యాసాలు, బుర్రకథలు మొదలగు వాటిచేత భువనగిరి సమావేశము ఆంధ్ర మహాసభల తొల్లిటి ప్రశాంత నిర్మల వాతావరణాన్ని కోల్పోయి ఒక పెద్ద శక్తిజాతరగా తయారైందని ఆంధ్రపితామహులు విమర్శించారు.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

### క్రియాశీలక పాత్ర

ఏమైనను, ఆంధ్ర మహాసభ వంటి ప్రయోజనకరమైన వ్యవస్థ కమ్యూనిస్టుల హస్తగతమైనందుకు మిత వాదులూ జాతీయవాదులూ పశ్చాత్తాపపడి జాతీయదృక్పథంతో పునస్సంఘటితం కావడానికి అవిరళకృషి చేశారు. ఈ ప్రయత్నంలో కొండా వెంకటరంగారెడ్డిగారు, చెన్నారెడ్డిగారు మున్నగువారు జిల్లాలు తిరిగి మెంబర్లను చేర్పించి నిధి సేకరణ చేసినారు. ఇక్కడి నుంచి రాజకీయాల్లో చెన్నారెడ్డిగారి క్రియాశీలక పాత్ర ప్రత్యక్ష మవుతూంటుంది. 12 వ ఆంధ్ర మహాసభ మందుముల నరసింగరావుగారి అధ్యక్షతలో జరిగింది. కమ్యూనిస్టు వర్గంవారు గ్రామీణులను, రైతుల్ని ఉత్తేజపరచడం కోసం జమీందారులతోను భూస్వాములతోను పోరాటం ఆరంభించారు. వీరు హింసాత్మక చర్యలను కూడా అవలంబించేవారు. దీనితో నిజాం ప్రభుత్వము, వారి రాజకీయ భుజమైన ఇత్తెహాదు వారు చెలరేగి ప్రజల్ని హింసించడం మొదలుపెట్టారు. 1944 లో ఇత్తెహాదు నాయకుడు బహద్దూరు యార్‌జంగు మరణించాడు. ఈయన మతపాక్షిక దృష్టి కలవాడైనా కొంతవరకు నిజాయితీపరు డని, తన అనుచరుల్ని అదుపులో పెట్టే శక్తి కలవాడని చెబుతారు. అతని తరువాత సమర్థులు, ఆలోచనాపరులు అయిన నాయకులు లేకపోవుటచే ఇత్తెహాదువారి స్వైరాచారము మితిమీరిపోయింది. రజాకారు లను పేరుతో అశాస సైన్య మేర్పడి హిందూప్రజలను అమానుషంగా హింసించారు. ప్రజాసంరక్షణ చెయ్యవలసిన నిజాం గారు ఉపేక్షాపరులై ఉండిపోయారు. వీరు హిందూ ప్రజలను నమ్మరు. అసఫ్‌జాహీ వంశ సార్వభౌమత్వాన్ని నిలబెట్ట డానికి రజాకార్ల బలాన్ని నమ్ముకున్నారు. 'బొగ్గులకై కల్పతరువు పొడుచుట సుమతీ!' అనే న్యాయం సార్థకమయి, అచిరకాలంలోనే పోలీసు చర్య జరిగి నిజాముల కృతక సార్వభౌమత్వం పేకమేడలా కూలిపోయింది. సామ్యవాదులైన ఆంధ్ర మహాసభ జాతీయ నాయకుల్ని కూడా నిజాంగారు విశ్వసించలేదు. వారు చేసిన రాజీ ప్రయత్నా లన్నింటినీ వమ్ముచేసి నాయకుల్ని నిర్బంధంలో పెట్టారు. వీరిలో చెన్నారెడ్డిగారు కూడా ఉన్నారు.

1946 తరువాత ఆంధ్ర మహాసభలు జరగలేదు. హైదరాబాదు స్టేటు కాంగ్రెసు నిజాం ప్రభుత్వంతో పోరాటం నిర్వహించింది. స్టేటు కాంగ్రెసులో స్వామి రామానందతీర్థగారిది పైచేయి. రజాకార్ల ఆగడాలకు తాళలేక హైదరాబాదు ప్రజలు తమ తమ భాషా ప్రాంతాలకు వలస పోయారు. సరిహద్దు ప్రాంతాల్లో శిబిరాలు ఏర్పరచుకొని స్టేటు కాంగ్రెసు నాయకులు పోరాటం సాగించారు. డాక్టరు చెన్నారెడ్డిగారు విజయవాడ శిబిరం నిర్వహిస్తూ ప్రజల ఉత్సాహం సడలిపోకుండా చేశారు. ఆ సమయంలో వీరు బెజవాడ నుంచి 'హైదరాబాదు' అనే పత్రిక కూడా నడిపారని తెలుస్తుంది. సెప్టెంబరు 1948 లో భారత జాతీయ ప్రభుత్వంవారు హైదరాబాదు మీద పోలీసు చర్య జరిపారు. రజాకార్ల దౌర్జన్యాలు మబ్బులా విరిసిపోయి హైదరాబాదు ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చడం మొదలుపెట్టారు. జాతీయ ప్రభుత్వాన్ని నమ్మక కమ్యూనిస్టు వర్గంవారు 1951 దాకా తమ రైతు పోరాటం సాగిస్తూనే వచ్చి తరువాత విరమించుకున్నారు. సేనాని జె. యన్. చౌదరీగారి మిలిటరీ ప్రభుత్వం 1950 దాకాను, యం. కె. వెల్లోడిగారి సివిల్ ప్రభుత్వం 1952 దాకాను హైదరాబాదులో నడిచాయి. వెల్లోడి కాబినెటులో బూర్గుల రామకృష్ణారావు, వల్లూరి బసవరాజుగార్లకు స్థానం లభించింది. ఇంతలో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగి కాంగ్రెసు పక్షము విజయవంతంగా వచ్చింది. పార్టీ నాయకుని విషయంలో మహారాష్ట్ర నాయకుడైన దిగంబరరావు బిందుగారి పేరు, బూర్గుల రామకృష్ణారావుగారి పేరు ఆలోచనకు వచ్చాయి. చివరకు కొండా వెంకటరంగారెడ్డిగారి సహాయంతో బూర్గులవారు పార్టీనాయకు లయి 1952 లో అవిభక్త హైదరాబాదు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు.

### మొదటిసారి మంత్రి పదవి

రామకృష్ణారావుగారి మంత్రివర్గంలో డా. చెన్నారెడ్డిగారు మొట్టమొదటిసారి అమాత్యులుగా స్థానం పొందారు. వీరు అప్పుడు వ్యవసాయ శాఖకు మంత్రులుగా ఉండిరి. ఈ కాలంలోనే మాకు చెన్నారెడ్డిగారితో విద్యా సాంస్కృతిక కార్యక్రమాల్లో పరిచయం ఏర్పడింది. స్వర్గీయ కొమర్రాజు లక్ష్మణరావు పంతులుగారు తెలుగులో విజ్ఞాన సర్వస్వం నిర్మించాలని ఆరంభించి మూడు సంపుటాలు మాత్రము ప్రకటించ గలిగారు. దాని ప్రణాళిక చాలా పెద్దది. అంతకన్న చిన్న యెత్తుమీద ఒక విజ్ఞానకోశం సిద్ధం చెయ్యాలనే సంకల్పం మాకు కలిగింది. ఈవిధంగా తెలంగాణం నుంచి ఆంధ్ర భాషా సేవ చేసినట్లవుతుందని నేనును, డాక్టరు జీరనభట్ల విశ్వనాథంగారును కలిసి 'సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ' ప్రణాళికను


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

సిద్ధం చేసుకొని యువకులును, అమాత్యులును అయిన చెన్నారెడ్డిగారి సహాయ సానుభూతులను అర్థించాము.' కొమర్రాజు వారితో కలిసి పనిచేసిన ఆదిరాజు వీరభద్రరావుగారు మాకు బాసటగా ఉండిరి. మాడపాటి హనుమంతరావుగారును మమ్మాశీర్వదించారు. చెన్నారెడ్డిగారు మా ఉద్యమానికి హర్షించి, ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారి ఆమోదమును కూడ సంపాదించారు. విజ్ఞానకోశ ప్రణాళికను శాసనసభ్యులు మొదలైనవారికి సిఫారసులు చెయ్యడానికై తమ నివాస గృహమునందు విద్యాధికుల సభను ఏర్పాటు చేశారు. దానిలో ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు తెలుగులో విజ్ఞాన కోశ ఆవశ్యకతను గూర్చి వివరించారు. ఇట్లేర్పడిన సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ సమితికి డా. చెన్నారెడ్డిగారు మొదట్లో ఉపాధ్యక్షులుగాను, డా. బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్ష పదవి నుంచి విరమించిన తరువాత 1965 ప్రాంతం నుండి అధ్యక్షులుగాను మా ఉద్యమాన్ని ఆదుకొన్నారు. ఈ పెద్దల సహాయంతో విజ్ఞాన కోశం 8 సంపుటాల గ్రంథాన్ని 1972 ప్రాంతానికి నిర్విఘ్నంగా పరిసమాప్తి పొందింపగలిగాము.

హైదరాబాదు విమోచనానంతరం నిజాం రాష్ట్రాన్ని విడగొట్టి సోదర ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలతో కలిపివెయ్యాలనే ఉద్యమం బహుళ జనామోదం పొందడం మొదలుపెట్టింది. విశాలాంధ్ర ప్రచారం ముమ్మరం అయింది. తెలంగాణా ఆంధ్రుల్లో కొన్ని భయ సందేహాలు తలచూపాయి. ఆంధ్రరాష్ట్రం ఆర్థికంగానూ, సాంఘికంగానూ, ఇతర రంగాల్లోను కొంత ముందుకు పోయింది. నిజాముల నిరంకుశపాలనముచేత తెలంగాణాలో అట్టి అభివృద్ధి జరుగలేదు. వెనుకబడివున్న తెలంగాణాను నేరుగా ఆంధ్ర రాష్ట్రంతో కలిపితే వద్ను పెరుగు కలిపినట్లవుతుందని వీరు భయపడినారు. అందుచేత తెలంగాణా వేరు రాష్ట్రంగా ఉండాలని కొండా వెంకటరంగారెడ్డిగారు, చెన్నారెడ్డిగారు మొదలైనవారు వాదించారు. బూర్గుల రామకృష్ణారావుగారు కూడా మొదట మొదట ఈ వాదాన్నే బలపరిచారు. స్టేటు కాంగ్రెసులో రామానంద తీర్థ మున్నగువారును, కమ్యూనిస్టు పక్షమువారును దీనిని వ్యతిరేకించి, ఆంధ్ర మహారాష్ట్ర, కర్ణాటక ప్రజలందరు తమ తమ ప్రాంతీయులతో కలిసిపోవడం శ్రేయస్కరమని భావించారు. 1955 లో వచ్చిన ఫజ్లె ఆలీ కమిషనుముందు తెలంగాణ ఆంధ్ర నాయకులు వేరే రాష్ట్రం కోసమే మెమొరాండం సమర్పించారు. కాని, కేంద్ర ప్రభుత్వము భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతానికే అనుకూలంగా ఉండడంచేత రామకృష్ణారావుగారు ఐక్యాంధ్రరాష్ట్రం వైపు మొగ్గారు. ప్రత్యేక రాష్ట్ర వాదుల్ని కేంద్ర ప్రభుత్వం సంప్రదింపుల ద్వారా ఒప్పించింది. ఆంధ్ర తెలంగాణా నాయకులు ఒక పెద్దమనుషుల అంగీకారం కుదుర్చుకొన్నారు. తెలంగాణా అభివృద్ధికై కొన్ని నిర్దిష్ట షరతులు కుదుర్చుకొని ఆంధ్రప్రదేశ్ ఏర్పడుటకు అందరును తథాస్తు అనిరి. పెద్దమనుష్యుల అంగీకార పత్రము (**Gentlemen's Agreement**) పై సంతకము చేసిన వారిలో డా. చెన్నారెడ్డిగా రొకరు. తెలంగాణాకు ఒక ప్రాంతీయ సంఘ ముండాలనీ, ఉద్యోగాల్లో ఇక్కడి వారికి సముచిత ప్రాధాన్యం ఉండాలనీ, తెలంగాణా మిగులు నిధులు తెలంగాణా అభివృద్ధికి వినియోగించాలనీ—ఈ మొదలైనవి కొన్ని తెలంగాణాకు ఇచ్చిన హామీలు.

### మొదటి తెలుగు కళాశాల

1 నవంబరు 1956 నాడు ఆంధ్రప్రదేశ్ అవతరించింది. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు. వీరి క్యాబినెటులో కొండా వెంకటరంగారెడ్డిగారు ఉండిరి. చెన్నారెడ్డిగారికి ఇప్పటి మంత్రాంగంలో స్థానం లభించలేదు. నెహ్రూగారి ఆహ్వానము మీద సంజీవరెడ్డిగారు కాంగ్రెసు అధ్యక్షులుగా ఢిల్లీకి వెళ్లిపోయారు. శ్రీ దామోదరం సంజీవయ్యగారు 1960 లో ముఖ్యమంత్రిగా పదవీస్వీకారం చేశారు. వీరి మంత్రిమండలిలో కూడా చెన్నారెడ్డిగారు లేకుండిరి. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే స్వభావం కలవారు కాకపోవడం చేతను, తమ అభిప్రాయాల్ని ఖండితంగా చెప్పేవా రవడం చేతనూ వీరు ముఖ్యమంత్రుల మనస్సుకు ఎక్కలేకపోయా రనిపిస్తుంది. సంజీవరెడ్డిగారు రెండవమారు ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు చెన్నారెడ్డిగారు క్యాబినెటు మంత్రి అయ్యారు. బ్రహ్మానందరెడ్డి క్యాబినెటులో చెన్నారెడ్డిగారికి ఆర్థికశాఖ అప్పగించబడి వారి ప్రాముఖ్యం గుర్తించబడింది. 1966 లో డాక్టరుగారు ఆర్థిక మంత్రిగా ఉన్నదినాల్లో మరొక కార్యక్రమంలో మాకు వారి సహాయం లభించింది. అది **S. V. E. S.** తెలుగు కళాశాల స్థాపనము. తెలంగాణంలో తెలుగు బోధనాభాషగా చెయ్యడానికై మాడపాటి హనుమంతరావుగారు చాలా సంవత్సరాలనుంచి కృషి చేస్తున్నారు. విశ్వవిద్యాలయ రంగంలో కూడా తెలుగును బోధనా భాషగా చేయించవలెనని వారి సంకల్పము. ఈ మేరకు వారు స్వామి వివేకానంద విద్యాసమితిని ప్రబోధింపగా మేము


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఆర్థిక వనరులు లేకున్నా సాహసించి ఆంధ్రప్రదేశ్‌లోకెల్లా ప్రప్రథమ తెలుగు మీడియం కళాశాల స్థాపించాము. విద్యావేత్త అయిన డాక్టరు డి. యస్. రెడ్డిగారు ఈ కళాశాలకు యూనివర్సిటీ గుర్తింపు ఇప్పించారు. తెలుగు కళాశాల పాలక మండలికి డాక్టరు చెన్నారెడ్డిగారు మొదటి అధ్యక్షులైనారు. అప్పటికి కావలసినన్ని తెలుగు పాఠ్యపుస్తకాలు లేకుండడం గమనించి చెన్నారెడ్డిగారు తమ బడ్జెటులో ఏభైవేల రూపాయలు ఈ పనికై కేటాయించి తెలుగు మీడియం భవిష్యత్తును సురక్షితం చేశారు. ఆర్థిక మంత్రిగా వీరు తలపెట్టిన ఇతర కార్యక్రమాలు రూపు గైకొనేలోపలనే చెన్నారెడ్డిగారు ఉక్కు శాఖ మంత్రిగా కేంద్రానికి వెళ్లిపోయారు. రాష్ట్ర రాజకీయాల్లో తనకంత కార్య స్వేచ్ఛ ఉండదనీ, కేంద్రం నుంచి అయితే కొంత సేవా కార్యక్రమాలు అమలు జరుప వీలవుతుందని వీరు భావించినట్లు జర్నలిస్టు యస్. అప్పయ్యగారి కిచ్చిన సందర్శనంలో సూచింపబడింది. (ప్రభాత జూలై–సెప్టెంబరు). స్టీలు మంత్రిత్వశాఖలో ఏ చిక్కును స్థిమిత పడకుండానే 1967 ఎన్నికల కేసు చెన్నారెడ్డిగారికి వ్యతిరేకంగా తీర్పు అయింది. కేంద్రం నుంచి రాజీనామా చేసి వచ్చేశారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారితో వీరికి మంచి పరిచయము, సంబంధాలు ఉండేవని తెలుస్తుంది. కార్యశూరులు, నిర్వహణ నైపుణ్యం గలవారు అయినప్పటికీ అవకాశాలు లేకుండా పోయాయి.

**నేటి మన ముఖ్య మంత్రి**

ఆంధ్రప్రదేశ్ ఏర్పడే ముందు తెలంగాణాకు ఇచ్చిన రక్షణలు సక్రమంగా అమలు జరగడం లేదని 1961 లో గుసగుసలు మొదలైనాయి. తెలంగాణాలోనే ఇక్కడివారికి ఉద్యోగావకాశాలు, ప్రమోషన్లు, విద్యార్థులకు ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు లభించడం లేదని, ఇవన్నీ ఆంధ్రులే లాక్కుంటున్నారని ప్రచారం సాగింది. ఉద్రేక స్వభావం కల విద్యార్థులు సిటీ యుశాలరంగా పెద్ద పెద్ద ఆందోళన లేవదీశారు. తెలంగాణా ప్రత్యేక హక్కుల కోసం పోరాడటానికై తెలంగాణా ప్రజాసమితి పూనుకొంది. సంజీవరెడ్డి కాలంలోనే, తెలంగాణాకు ఉపయోగించే పోచంపాడు ప్రాజెక్టుకు 1963 లో శంకుస్థాపన జరిగినా ఇది ఏమీ ముందుపడలేదు. నాగార్జున సాగరు ఎడమ కాలువ–తెలంగాణా జిల్లాలకు ప్రాణప్రదమైన నీరు సప్లయి చేసేది–ఉపేక్షింపబడిందనే అనుమానం, తెలంగాణా ప్రత్యేక నిధులు ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు చెయ్యబడుతున్నాయనే భావన ఇవన్నీ కలిసి తెలంగాణాఆంధ్రులను కోపోద్రిక్తుల్ని చేశాయి. ఒక ఆవేశం వచ్చినప్పుడు సత్యాసత్యాలు తెలుసుకునేటంత ఓర్పు ప్రజలకు ఉండదు. నాయకులైనవారు స్థైర్యంతో నిజానిజాలు విచారించి ప్రజావెల్లువకు అడ్డుకట్ట వెయ్యాలి. తెలంగాణా రక్షణలు చిత్తశుద్ధితో అమలుపరచబడలేదని చాలామంది ఒప్పుకున్నారు. ఈ దశలో డా. చెన్నారెడ్డిగారు తెలంగాణా ప్రజాసమితికి అధ్యక్షులై ప్రత్యేక తెలంగాణా ఉద్యమ సారథ్యం వహించి, కునికిపాట్లు పడుతూన్న ఉద్యమానికి విద్యుచ్ఛక్తి కలిగించారు. వారు 1956 నుంచీ చిన్న రాష్ట్రాలు ప్రజాక్షేమకరములు అనే వాదాన్ని నమ్మినవారు. ఒక భాషకు రెండు రాష్ట్రాలు ఉన్నా ప్రమాదం లేదని వీరి విశ్వాసము.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఆంధ్ర జాతికి, ఆ తాపి తెలంగాణాకు లాభదాయకం కాదని కొన్ని వర్గాలు భావించారు. ఈ వాదాన్ని శ్రీ రావి నారాయణరెడ్డిగారు తమ 'వీర తెలంగాణా' అనే గ్రంథంలో చక్కగానే ప్రతిపాదించారు. 'వీర తెలంగాణా నాది–వేరు తెలంగాణా కాదు' అనే సూక్తి కూడా శాంతంగా ఆలోచిస్తే ఉచితంగానే కనిపిస్తుంది. ఈ ఉద్యమ సందర్భంలో ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చినవారిమీద జరిగిన కక్షసాధింపుచర్యలు తెలుగువా రందరికీ బాధాకరంగా ఉన్నాయి. తెలంగాణాలో ఇతర భాషావాదుల కున్నంత మాత్రం క్షేమం, రక్షణ ఆంధ్ర ప్రాంతపు తెలుగువారికి లేదనే అపకీర్తికి దారేర్పడింది. ఇదొక వికృత సన్నివేశం. అనతికాలంలోనే ఉభయప్రాంతాలవారు ఆవేశాలు కొంచెం తగ్గించుకొని కేంద్ర ప్రభుత్వం సహాయంతో ఒక రాజమార్గం తిరిగి అన్వేషించారు. ప్రధాని ఇందిరా గాంధిగారి పంచసూత్ర ప్రణాళిక తెలంగాణా రక్షణల క్రియాత్మక అమలుకై ఒక బాట వేసింది. బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రి పదవి నుంచి విరమించి శ్రీ పి. వి. నరసింహారావుగారు 1970 ప్రాంతంలో ముఖ్యమంత్రి అయ్యారు. పంచసూత్ర ప్రణాళిక అమలులో ముల్కీ నిబంధనల విషయమై సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా కలతలు జనించి ఆంధ్ర ప్రాంతీయులు ఆగ్రహావిష్టులై 'ప్రత్యేకాంధ్ర రాష్ట్ర' నినాదంతో పెద్ద యెత్తున ఆందోళన లేవదీశారు. ఇది కూడా ప్రజా సమర 'హింస'లతో ఆంధ్రప్రదేశ్‌ను దద్దరిల్లజేసింది. తిరిగి కేంద్ర ప్రభుత్వం కలుగజేసుకొని ఆంధ్ర, తెలంగాణా నాయకులతో సంప్రదించి కొన్ని మార్పులు చేసింది. రాష్ట్ర రాజధానిలో తాము రెండవ తరగతి పౌరులుగా మారిపోయామని ఆంధ్రులు భావించారు. ఆంధ్ర పౌరులకు ఇతరులకు



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

హైదరాబాదులో ఉన్నత విద్యావకాశాలు విస్తృతం చెయ్యడానికై మరొక విశ్వవిద్యాలయం 'హైదరాబాదు యూనివర్శిటీ' పేరుతో నెలకొల్పడానికి కేంద్రం అంగీకరించింది. ఇది స్థాపించబడింది కూడా. ఉద్యోగాల విషయంలో ఆరు సూత్రాల విధానం సంకల్పించారు. దానాదీనా ఆంధ్రుల్లో చెలరేగిన అశాంతి కొంత వల్లారి ఉద్రేకాలు ఉపశమించాయి. ప్రత్యేకాంధ్ర ఉద్యమ సందర్భంలో చెన్నారెడ్డిగారు తొందరపడక నిర్మాణాత్మక సమాలోచనల్లో పాల్గొన్నారని తెలుస్తూంది. 1971 లో జరిగిన పార్లమెంటు ఎన్నికలకు తెలంగాణా సంతు అయిన 14 సీట్లలో చెన్నారెడ్డిగారి నాయకత్వం క్రింద ప్రజాసమితివారు 10 సీట్లను గెల్చుకొన్నారు. తెలంగాణావరకు శ్రీ రెడ్డిగారు మకుటంలేని నాయకు డని మరొకమాటు రుజువయింది. తెలంగాణా ప్రజాసమితి ఏ ప్రయోజనాల కోసం ఏర్పడిందో అవి సిద్ధించాయని భావించి ఆ వ్యవస్థను కాంగ్రెసులో సంలీనం చేశారు.

ఈ సందర్భంలో మనము అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిగారి ఆలోచనా నైర్మల్యాన్ని, నీతి చతురతను ప్రశంసించక తీరదు. **ఝుంఝూ**మారుత సదృశములైన రెండు తుఫానులు రెండు ప్రక్కల నుంచి విజృంభించి ఆంధ్రప్రదేశ్ అనే దుర్బల నౌకను ఛిన్నాభిన్నం చేసే ఆపదనుండి తప్పించి ఉపాయంగా పడవను రేవు చేర్చిన ఆమె నీతికౌశలం కొనియాడ దగినదే. సుప్రీం కోర్టువారు ముల్కీ నియమాలపై ఇచ్చిన తీర్పు తుదివాక్కు కాదని పి. వి. నరసింహారావుగారు అన్నారని అంటారు. ఒకవేళ తొందరపడి అన్నారేమో. మనుష్య కల్పితమైన ఏ వ్యవస్థ కూడా నిర్దోషం అనడానికి వీలులేదు. భ్రమ ప్రమాదాదులు ఉండనే ఉంటాయి. మనుష్యయత్నాల్లో భరతవాక్య మనేది ఉండనే ఉండ దనిపిస్తుంది. ఆంధ్రలో రేగిన కల్లోలం శాంతించిన తరువాత డాక్టర్ చెన్నారెడ్డిగారు ఉత్తరప్రదేశ్ గవర్నరుగా నియమితు లయ్యారు. ఆంధ్రులు నలుగురు ఉత్తర ప్రదేశ్ గవర్నర్లుగా వెళ్లారు. బూర్గుల రామకృష్ణారావు, బెజవాడ గోపాలరెడ్డి, అక్బరు అలీఖాను, చెన్నారెడ్డిగార్లు. ఆంధ్రదేశపు సంస్కృతికి రాయబారులైన వీరు తెలుగుకీర్తిని ఉత్తరాదిలో పెంచడానికి ఏమి చేశారో తెలుసుకోవడం కుతూహలం కలిగిస్తుంది. 1978 లో జరిగిన ఆంధ్ర శాసనసభ ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెసు పక్షాన కాంగ్రెసువారు మంచి మెజారిటీ సంపాదించారు; చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా పదవి స్వీకారం చేశారు.

## ప్రజాహిత కార్యధోరణి

ఈ వ్యాసారంభంలో శ్రీ చెన్నారెడ్డిగారి రాజకీయ సామాజిక లక్ష్యాల్ని ఇట్లా అంచనా వేశాము.—"వెనుకబడిన తనాన్ని వెనుకకు నెట్టివేసి, దాని అడుగున పడివున్న ప్రజానీకాన్ని వెలుతురులోకి తీసుకురావడము." తమ లక్ష్యాల్ని క్రియా రూపంలో పెట్టడానికి చెన్నారెడ్డిగారికి కొంత ఆలస్యంగా అవకాశం దొరికింది. గత ఎనిమిది తొమ్మిది మాసాలుగా మాత్రమే వారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ స్వల్ప కాలంలోనే వారు ఎత్తుకొన్న ప్రజాహిత కార్యధోరణి చూస్తే చెన్నారెడ్డిగారు తమ ఆశయాల్ని ఆచరణలో పెట్టగలరనే విశ్వాసం దృఢమవుతూంది. సమాజంలో ఇప్పుడు వెనుకబడినవారు హరిజనులు, గిరిజనులు, సన్నకారు రైతులు, నిరుద్యోగులు మొదలైనవారు. వెనుకబడిన ప్రాంతాలు కూడా చాలా ఉన్నాయి. వెనుకబడిన జనులు సమాజంలో 52 శాతం ఉన్నారని అంచనా. దుర్బల వర్గాల ఆర్థికాభివృద్ధికి వేరే వేరే కార్పొరేషన్లు స్థాపించి తగినన్ని నవర్లు వాటి ఆధీనంలో ఉంచారు. బ్యాంకులు కూడా ఈ వర్గాల సంపాదన పెంచే కార్యక్రమాలకు నిధులు సమకూరు స్తున్నాయి. తను మాత్రం విద్య ఉండి, నిరుద్యోగులుగా ఉన్న వారికి నిరుద్యోగభృతి ఇవ్వాలనే ఆలోచన ఉంది. ఊరికే కూర్చుండబెట్టి నిరుద్యోగభృతి చెల్లిస్తే సమాజంలో సోమరితనం అలవాటయి పోతుంది; అటువంటి యువకులకు ఏదైనా ఉపయుక్తమైన వృత్తి శిక్షణ యిచ్చి, శిక్షణా కాలంలో స్టయిపెండ్లు ఇవ్వడం ఉభయత్రా లాభదాయకమని, ఇప్పు డీస్కీము అమలు పెడుతున్నారు. సన్నకారు రైతులమీద పన్నుల భారం తగ్గించడం ఒక ముఖ్యలక్ష్యం. మాగాణి భూమికి 2½ ఎకరాల వరకూ, మెట్ట భూములకు 5 ఎకరాల దాకాను భూమి శిస్తు మినహాయింపు ఇవ్వబడుతూంది. అదనపు వృత్తులు చేసుకొని ఆర్జన పెంచుకోడానికి కూడా వీరికి పథకాలు ఉన్నాయి.

భూమి లేనివారికి కొంతకొంతైనా కొంప్ర లభించడానికి భూసంస్కరణలు నిక్కచ్చిగా అమలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమం క్రింద 17 లక్షల ఎకరాల మిగులు భూమి మన రాష్ట్రంలో సేకరించ వీలవుతుంది. ఇప్పటికే మూడు లక్షల ఎకరాల భూమిని సంపాదించి ఒక లక్ష పైన భూమిలేని రైతులకు, కూలీలకు అధీనం చెయ్యడం జరిగింది. దేశంలో శీతాతపాల నుంచి తలదాచుకోడానికి పూరిగుడిసెకైనా నోచుకోని దీనులు అపారంగా ఉన్నారు. చిన్నచిన్న ఇళ్లు కట్టుకోడానికి



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

వివేక వృత్తులుగా, నిర్మాణ వ్యయం క్రింద కొంత ధనమూ ప్రభుత్వం వీరికి అందజేస్తుంది. ఇంచుమించు 66 వేల కుటుంబీకులు ఇట్టి సహాయం పొందినట్లు తెలుస్తోంది. రాష్ట్రం మొత్తంమీద ప్రభుత్వంవారు 57470 ఇళ్ళు కట్టించి ఇవ్వడానికి నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి జీవితభీమా సంస్థవారు 10 కోట్ల రూపాయల నిధి చేకూర్చినట్లు తెలుపుతున్నారు. ఇది చాలా ప్రశంసనీయమైనది. పేదల జీవితం ఆరోగ్యవంతము కావాలంటే, వీరు నివసించే మురికివాడలన్నీ నివాస యోగ్యంగా చెయ్యాలి. ప్రభుత్వం ఈ విషయమై మునిసిపాలిటీలకు ఆదేశాలిచ్చింది. వర్షాభావం చేతనూ, ఎక్కువ సారవంతం కాని రాతినేలచేతనూ మన దేశంలో ఎన్నో ప్రాంతాలు తరతరాలుగా వెనుకబడి ఉన్నాయి. ఇటువంటి విషాద ప్రాంతాలను కనిపెట్టి వాటి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. సాధారణంగా రాయలసీమ జిల్లాలు, తెలంగాణాలో నల్లగొండ, మహబూబునగరం జిల్లాలు, కోస్తాప్రాంతంలో ప్రకాశంజిల్లా, శ్రీకాకుళం జిల్లా కూడా కావచ్చును,—వరుణదేవుని కటాక్షానికి అంతగా నోచుకోని ప్రాంతాలుగా గుర్తించారు. ఇక్కడి కష్టజీవుల కాయక శ్రమ వ్యర్థం కాకుండా ప్రణాళికలు అమలు జరుపుతున్నారు. మన పల్లెసీమలు అవసరాన్ని మించి వెనుకబడి ఉండడానికి ఒక ప్రబల కారణం వాటికి రాకపోకల సౌకర్యాలు లేకపోవడం. 'జీర్ణ మంగే సుభాషితమ్' అన్నట్లు వారి శ్రమఫలము లాభదాయకమైన మార్కెట్లకు చేరదు. రాకపోకల వ్యవస్థను మెరుగుపరచడానికై చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. మన రాష్ట్రంలోని 32460 గ్రామాలకు కూడా బస్సు రవాణా సౌకర్యం కలిగిస్తామని ముఖ్యమంత్రిగారు దీక్ష గైకొన్నారు. అప్పుడే 15 వేల గ్రామాలకు బస్సు మార్గం ఏర్పరచారని తెలుస్తోంది.

విద్య లేనిదే జనుల జీవితంలో వెలుగు లేదు. ప్రాథమిక విద్యను విస్తృతము, ప్రయోజనాత్మకమూ చెయ్యడానికి చెన్నారెడ్డిగారు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. వీరి ఆధ్వర్యం క్రింద 'అభ్యుదయ ప్రాథమిక విద్యాసంస్థ' అనే నూతన వ్యవస్థ పని చేస్తోంది. ఈ పాఠశాలల్లో మామూలు పాఠ్య ప్రణాళికతోపాటు నైతికవిద్య, యోగాసనాభ్యాసం కూడా నేర్పుతారు. శ్రీ మర్రి చెన్నారెడ్డిగారు లౌకికధర్మవాదులైనా పరమ ఆస్తికులు. వీరు కేసరిగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి భక్తులు. ఉత్తర ప్రదేశ గవర్నరుగా ఉన్నప్పుడు 'నైమిశారణ్య ప్రవచనాలు' అనేపేర వేద, ఉపనిషద్ వాఙ్మయాన్ని ప్రచురించడాన్ని ప్రోత్సహించారు. వేదములు ఎవని నిశ్వసితములో ఆ పరమేశ్వరుడు శ్రీ రెడ్డిగారికి పూర్ణాయుర్దాయమునూ, క్రియాసిద్ధినీ ప్రసాదించుగాక!



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# అభినవ శుభాకాంక్షలు

"కరుణశ్రీ"

పన్నీరై ప్రజ కన్నుదోయికి ; మహా భాగ్యోదయ శ్రీలకున్
మున్నీరై ; ప్రతిభా ప్రదర్శనముతో ముందంజయై ; జాతికిన్
వన్నెల్ దిద్దు సమైక్య కౌతుక కళా వాల్లభ్య సమ్రాట్టు ; మా
చెన్నారెడ్డి అమాత్యమౌళికి జయశ్రీలున్ !! చిరాయుష్యముల్ !!

సభ్యత కాటపట్టు ! సరసత్వము పెన్నిధి ! రాజనీతి వా
ల్లభ్యము పట్టుకొమ్మ ! జయలక్ష్మికి వీరపతాక ! న్యాయ సా
రభ్యము వైజయంతి ! అభిరామ గుణంబుల మేలుబంతి ! నీ
వభ్యుదయంబు లందుకొనుమా ! ప్రజ మెచ్చిన ముఖ్యమంత్రివై !!

"ఆకున కొక్క కృష్ణునిగ" ఆంధ్రుల హర్షపయోధిఁ దేల్చు సు
శ్రీకర మైన మఱ్ఱి ! విలసిల్లు త్రిశాఖల చెల్మికల్మి వే
దాకృతి గాంచి మేలుకొలుపై పాలుపై బలుపైన మఱ్ఱి ! క
న్నా కగు మఱ్ఱి ! వర్ధిలు ప్రజాళికిఁ జల్లని నీడ లిచ్చుచున్ !!

అక్షయ వటవృక్షమై గయా క్షేత్రాన
మించి భక్తులఁ గటాక్షించు "మఱ్ఱి"
తనయాకు కదలిపై తలిరాకుపానుపై
గోపాలు మాయేల లూపు "మఱ్ఱి"
అవని "అణోరణీయాన్ మహతో మహీ
యాన్" సూక్తికి ప్రతీక మైన "మఱ్ఱి"
మోక్షప్రదాత యౌ దక్షిణామూర్తికి
జ్ఞాన పీఠస్థాన మైన "మఱ్ఱి"

ముఖ్యమంత్రికి కడు నాభిముఖ్య మూని
చల్లనగు నీడలను వెదజల్లు "మఱ్ఱి"
జరుపుకొనుచుండె నిపు డొక షష్టిపూర్తి
జరుపుకొనుగాక మరియొక షష్టిపూర్తి !!



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# హైదరాబాదు స్వాతంత్ర్యోద్యమ వీరుడు

డి. రామలింగం

ఆంధ్ర దేశంలో అగ్రశ్రేణికి చెందిన నాయకులలో ఒకరైన డా. ఎం. చెన్నారెడ్డిగారు వైద్యవృత్తిని వదిలివేసినప్పటి నుంచి పూర్తిగా రాజకీయ రంగంలోనే నిమగ్నులై ఉంటూ వచ్చారు. వారిని తరచు కొందరు అడిగే ప్రశ్న: "మీరు రాజకీయాలలో ఎప్పుడు చేరారు?" అని. ఈ ప్రశ్నకు ఇదమిత్థమని జవాబు చెప్పడం కష్టమని అంటూ "స్వాతంత్ర్యం వచ్చేటంతవరకూ ప్రజాహిత జీవితం, రాజకీయ జీవితం రెండూ ఒకటిగానే ఉండేవి. రెండూ పర్యాయపదాలుగా ఉండేవి. అర్థం ఒకటే. బహుశా ఇంకా చాలాకాలం వరకూ ఈ దేశంలో అట్లాగే ఉంటాయేమో" అన్నారు రెడ్డిగారు ఒకసారి.

**అరుణరేఖలు**

అయితే వారు ప్రజా జీవితంలో ప్రవేశించే సూచనలు వారి బాల్యంలోనే గోచరించాయి. తొమ్మిదేళ్ల బాలుడుగా నాల్గవ తరగతి చదువుతున్నప్పుడు కొందరు స్నేహితులతో, బంధువుల పిల్లలతో కలిసి యువజన వక్తృత్వ సంఘం నెలకొల్పారు. అందులో వారు ఇచ్చిన మొదటి ఉపన్యాసం సత్యమును గూర్చి. "అప్పుడు నేను నా మేనమామలైన శ్రీ కె. వి. రంగారెడ్డి, శ్రీ కె. నారాయణరెడ్డిగారలతో ఉండేవాణ్ణి. ఆ కుటుంబంలో నా వయస్సులో ఉన్న పిల్లలు చాలామంది ఉండేవారు. ఇంకా కొందరు బంధువుల పిల్లలు కూడా ఉండేవారు. ఆ వాడలో మరికొందరు బంధువులు ఉండేవారు. అందరం కలిసి ఆ సంఘం నెలకొల్పాము. ఆ సంఘం ఆధ్వర్యాన మేము వసూలుచేసిన చందాలతో చిన్న గ్రంథాలయం పెట్టాము. దానికి నేను వ్యవస్థాపక కార్యదర్శిని. నా పని, మేము కొన్న పుస్తకాల జాబితా తయారుచేయడం, వాటిని ఒక క్రమంలో ఉంచడం, సంఘసభ్యులకు వాటిని ఇవ్వడం, తిరిగి పుచ్చుకోవడం. ఇందువల్ల గ్రంథాలయంలో ఉన్న తెలుగు, ఇంగ్లీషు పుస్తకాలు దాదాపు అన్నిటినీ చదివే సదవకాశం నాకు కలిగింది. రామాయణం, మహాభారతం, ఇంకా ఇతర పురాణ గ్రంథాలు కూడా చదివాను"—అంటూ తమ బాల్య జీవితాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు రెడ్డిగారు.

కొన్ని రోజులు గడిచేసరికి యువజన వక్తృత్వ సంఘం విస్తరించి పెద్ద సంస్థ అయింది. ఇతర వాడల పిల్లలు కూడా ఆ సంఘంలో చేరారు. అప్పుడు సంస్థ పేరును 'రెడ్డి యువజన సంఘం' అని మార్చారు. వారాని కొకసారి వక్తృత్వ సమావేశాలు జరపడమే కాక ఇతర కార్యకలాపాలు కూడా ఆరంభించారు. వ్యాసరచన పోటీలు, ఆటలు, గృహక్రీడలు, పిక్నిక్‌లు, ఇంకా ఇతర సాంస్కృతిక వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండేవారు. రెడ్డి యువజన సంఘం తన కార్యకలాపాలను ఇతర రంగాలకు కూడా విస్తరింపజేసి విద్యార్థులలో ఇతరులలో ఒక శక్తిమంతమైన సంస్థగా రూపొందింది. నాలుగైదేండ్లు గడచిన తర్వాత ఉత్సాహవంతులైన యువకు లెందరో సభ్యులుగా చేరారు. అప్పుడు సంస్థ పేరును 'ఆంధ్ర యువజన సమితి' అని మార్చారు.

**ఆంధ్ర మహాసభల్లో యువ ప్రభ**

ఇట్లా ఉండగా 1934 లో చెన్నారెడ్డిగారు మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసయ్యారు. ఆ రోజులలో 'ఆంధ్ర మహాసభ' అనే పెద్ద సంస్థ ఉండేది. అది నిజంగా కాంగ్రెసుకు పూర్వపు సంస్థ అని చెప్పవచ్చు. హైదరాబాదు రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థ ఆవిర్భావానికి అది మూలం వ్యవస్థగా పనిచేసింది. కాంగ్రెసు పార్టీ తన కార్యకలాపాలను 'బ్రిటిషు ఇండియా' అని వ్యవహరింపబడే ప్రాంతంలో మాత్రమే నిర్వహిస్తూ ఉండేది. దేశీయ సంస్థానాలలో అది తన శాఖలను నెలకొల్పలేదు. పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో మూడు వేర్వేరు భాషా ప్రాంతాలు ఉండేవి. తొమ్మిది తెలుగు జిల్లాలు తెలంగాణా ప్రాంతమని,



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఐదు మరాఠీ జిల్లాలు మరాట్వాడా అనీ, మూడు కన్నడ జిల్లాలు కర్నాటక అనీ వ్యవహరింపబడుతూ ఉండేవి. ఈ మూడు ప్రాంతాలకూ మూడు సంస్థలు ఉండేవి: 1. ఆంధ్ర మహాసభ, 2. మహారాష్ట్ర పరిషత్తు, 3. కర్నాటక పరిషత్తు.

శ్రీ చెన్నారెడ్డిగారు 1935 లో ఖమ్మంలో జరిగిన మూడవ ఆంధ్ర మహాసభ బహిరంగ సమావేశానికి హాజరయ్యారు. తెలంగాణా ప్రాంతంలో అదొక జిల్లా కేంద్రం. ఆంధ్ర ప్రాంతానికి చేరువగా ఉండడంవల్ల అక్కడ ఆ రోజుల్లోనే రాజకీయ చైతన్యం కనిపిస్తూ ఉండేది. "మే మందరమూ హైదరాబాదు నుంచి ఒక బస్సులో వెళ్ళాము. హైదరాబాదు నుంచి ఖమ్మం 125 మైళ్ళ దూరం. మహాసభలకు హాజరవుతూ ఖమ్మంలో మూడు రోజు లున్నాము. ఆ రోజులు చిత్రమైనవి. తలచుకుంటే అదొక వింతగా ఉంటుంది. బహిరంగసభలలో ఉపన్యాసాలపై విధి నిషేధా లుండేవి. గస్తీ నెంబరు 53 అని ఒక సుప్రసిద్ధమైన సర్క్యులర్ అమలులో ఉండేది. దాని ననుసరించి బహిరంగ సభలపై నిషేధాలు విధిస్తూ ఉండేవారు. అటువంటి సభలలో ఇచ్చే ఉపన్యాసం పాఠాన్ని ముందుగా అప్పుడు తాలూక్దారు అని వ్యవహరింపబడే జిల్లా కలెక్టరుకు సమర్పించుకోవలసిన అగత్యం ఉండేది. ఆయన దాన్ని ఆమోదించిన తర్వాతే సభ జరుగవలె; ఇచ్చిన ప్రతి ప్రకారం ఉపన్యాసాలు జరగాలె" అంటూ ఆ రోజులను గూర్చి చెన్నారెడ్డిగారు చెప్పుకుపోయారు.

ఆంధ్ర మహాసభ నిర్వాహకులకూ, జిల్లా అధికార్లకూ ప్రతి విషయంలో పేచీ వస్తూ ఉండేది. కొంత ఘర్షణ జరుగుతూ ఉండేది. ఉపన్యాసాలలో నుంచి కొన్ని భాగాలను తొలగించాలని అధికార్లు పట్టుబట్టుతూ ఉండేవారు. అవి ఉండాలని మహాసభవారు కోరుతూ ఉండేవారు. "ఇప్పుడు ఇంతకాలం తరువాత వాటిని తలచుకుంటే ఆ విషయాలు అప్రధానమైనవిగా కన్పించవచ్చు. కాని, అప్పు డవి చాలా ముఖ్యమైనవి. ఇప్పుడు పార్లమెంటులో జరిగే వాద వివాదాలకన్నా ముఖ్యమైనవేమో. జిల్లా అధికార్లకూ మహాసభ ప్రతినిధులకూ మధ్య వస్తూవుండే ఇటువంటి విభేదాలనూ, చిక్కులనూ పరిష్కారం చేయడంలో ముఖ్య పాత్ర వహించిన వ్యక్తులు నాకు జ్ఞాపక మున్నారు. ఒకరు కీ. శే. శ్రీ మాడపాటి హనుమంత రావుగారు. రెండవవారు కీ. శే. శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు. ఈ రెండవ వారిని "బుడ్డా" అనీ, "గిడ్డా" (అంటే పొట్టిమనిషి) అనీ వ్యవహరించేవారు. ఆనాటి ఆంధ్ర మహాసభ ప్రతినిధులు వారిని "భీష్ముడు" అనీ, "అభిమన్యుడు" అనీ గౌరవాదరాలతో చెప్పుకునేవారు" అన్నారు రెడ్డిగారు.

ఆంధ్ర మహాసభలు ప్రతి యేటా జరుగుతూ ఉండేవి. కార్యనిర్వాహక వర్గం ఏడాది పొడుగునా తరచు సమావేశమై సంస్థ కార్యక్రమాన్ని నడుపుతూ ఉండేది. గ్రంథాలయాలు, పఠనాలయాలు నడపడమే కాక సభలు, సమావేశాలు ఏర్పాటుచేస్తూ ఉండేది. వివిధ సమస్యలను పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నాలు జరుపుతూ ఉండేది. ఆనాడు గ్రామ ప్రాంతాలలో రెండు ముఖ్య సమస్యలు ఉండేవి. ఒకటి: "జేర బావులీ". అంటే ప్రైవేటు బావుల క్రింద సాగు అయ్యే వ్యవసాయ భూములపై అదనపు భూమి శిస్తు చెల్లింపు. ఆ శిస్తును రద్దు చేయవలెనని ఒక ఉద్యమం లేవదీయబడింది. ఎందుచేతనంటే బావులు ప్రైవేటు బావులు. వాటి క్రింది భూములపై మామూలు మెట్ట శిస్తు గాక, అదనపు పన్ను విధించే అధికారం ప్రభుత్వానికి లేదు. రెండవది వెట్టి చాకిరీ. ఇవిగాక గ్రంథాలయాలు నెలకొల్పడం, జిల్లా అధికార్లు ముఖ్యంగా వర్తకుల వ్యాపార విషయాలలో అనవసరంగా జోక్యం కలిగించుకొని కఠినంగా వ్యవహరించే వైఖరిని ఎదిరించడం, హరిజనులు వర్తకులు వంటి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం—ఈ పనులను కూడా కార్యవర్గం చూస్తూ ఉండేది.

ఆంధ్ర మహాసభ ఐదవ సభలు మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్‌లో జరిగాయి. ఆ సందర్భంలో వలంటీర్ల వ్యవస్థను చెన్నారెడ్డిగారికి అప్పగించారు. వారు రైలుస్టేషన్‌లో సభలకు వచ్చే ప్రతినిధులకు స్వాగతం చెప్పి, ప్రతినిధుల శిబిరంలో వారి బస విషయంలో ఏర్పాట్లన్నిటిని అజమాయిషీ చేస్తూ ఉండేవారు. వారి భోజన సౌకర్యాలనూ, సమావేశాల ఏర్పాట్లను కూడా రెడ్డిగారు చూచేవారు.

"ఆ సభలు ఇప్పటికీ నాకు బాగా గుర్తు. హైదరాబాదు నగరం నుంచి 400 మంది ప్రతినిధులతో, పదిమంది వలంటీర్లతో ఒక ప్రత్యేక రైలు వచ్చింది. వారి సామానుల బాధ్యత నేను వహించాను. వారి పెట్టెలు, బెడ్డింగులు వగైరాలను మేము తలలపై పెట్టుకొని రైలునుంచి బైట వేసివున్న బండ్లదాకా మోసుకువెళ్ళాము. ప్రతి ఒక్క ప్రతినిధి సామాను వారు ఉండే శిబిరంలో వారికి భద్రంగా అందేట్టు జాగ్రత్త వహించాము" అని చెప్పారు రెడ్డిగారు ఆ సభలను జ్ఞాపకం చేసుకుంటూ.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

1936 లో ఒకరోజు ఖాదీ అమ్మకాల పోటీ జరిగింది. ఒక్కొక్కరు ఖాదీని భండార్ నుంచి తీసుకొని దానిని తమ భుజాల మీదనో, తల మీదనో, సైకిళ్ళమీదనో పెట్టుకొని నగరంలో తిరిగి సాయంకాలందాకా తాము అమ్మగలిగినంత దానిని అమ్మాలి. ఆ పోటీలో చెన్నారెడ్డిగారు ఒక్కరోజున రు. 2000 ల ఖాదీని అమ్మి ప్రథమస్థానం పొందారు. అప్పటి నిజాం రాష్ట్రంలోని పరిస్థితులను బట్టి చూచినట్లయితే ఇది ముఖ్య విశేషమే అని చెప్పాలి. ఆ రోజుల్లో కార్యకర్తలు చేసే పనిని ప్రభుత్వం ఒక కంట కనిపెడుతూ ఉండేది. ఎన్నో నిర్బంధాలు విధిస్తూ ఉండేది. ప్రజల్లో చైతన్యం, జాగృతి కల్పించేది కావు. మరి రెడ్డిగారు ఖాదీని అమ్మడానికై పోలీసు అధికార్ల ఇళ్లకే వెళ్లారు. చిత్ర మేమిటంటే, అప్పటోళ్లకున్న పోలీసు కమీషనర్ ఇంట్లో అత్యధికంగా విక్రయం చేయగలిగారు. ఆరోజు రాత్రే ప్రథమ బహుమతి అందుకున్నారు. "నా ప్రజాహిత జీవితంలో దానిని ముఖ్య సంఘటనగా భావిస్తాను" అన్నారు రెడ్డిగారు సగర్వంగా.

పిదప ఆంధ్ర మహాసభ మల్కాపూరులో జరిగింది. దానికి చెన్నారెడ్డిగారు కొంచెం పెద్ద ఎత్తున వలంటీర్ల దళాన్ని ఏర్పాటు చేశారు. ఎందుకంటే అప్పటికి ఆంధ్ర మహాసభ అనే సంస్థ పెరిగి పెద్దదైంది. దాని ప్రభావమూ అధికమైంది. ప్రతినిధులుగా వచ్చే వేలాది మందికి ఏర్పాట్లు చేయాలి. తమకన్న అనుభవజ్ఞులైన శ్రీ కె. జనార్దనరెడ్డిగారిని కెప్టెన్‌గా ఉండమని చెప్పి తాము వైస్ కెప్టెన్‌గా అన్ని ఏర్పాట్లూ చూచారు. ఒక విశేష మేమిటంటే శ్రీ జనార్దనరెడ్డిగారు చెన్నారెడ్డిగారికి గత మూడు దశాబ్దాలుగా సన్నిహిత సహచరులై ఉన్నారు. చెన్నారెడ్డిగారు ప్రత్యేక తెలంగాణా కోసం పెద్ద ఉద్యమాన్ని ఆరంభించి తామే అధ్యక్షులుగా తెలంగాణా ప్రజాసమితిని నెలకొల్పినప్పుడు, దాని కార్యదర్శులలో జనార్దనరెడ్డిగారు ఒకరు.

**విద్యార్థి సంఘాలు: వెలుగు రవ్వలు**

ఆ రెండు మూడేండ్లలో చెన్నారెడ్డిగారు విద్యార్థుల సమావేశాలు ఏర్పాటు చేయ నారంభించారు. ప్రత్యేకంగా విద్యార్థి మహాసభ నొకదానిని ఏర్పాటు చేశారు. దీనితో రెడ్డిగారికి, జిల్లా అధికార్లకూ ఘర్షణ మొదలైంది. వీరు అధికార్లతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు. స్వయంగా అధికార్లను కలుసుకొని మాట్లాడేవారు. ప్రతి సందర్భంలో వీరు తిరుగుబాటు వైఖరి వహించవలసి వచ్చేది.

అది 1938వ సంవత్సరం. ఆంధ్ర విద్యార్థి కాంగ్రెసును స్థాపించడానికై చెన్నారెడ్డిగారు రెడ్డి హాస్టల్ హాలులో విద్యార్థుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అప్పుడు రెడ్డి హాస్టలుకు హైదరాబాద్ నగర పోలీసు కమీషనరే కార్యదర్శిగా ఉన్నారు. ఆయన అటువంటి సమావేశానికి అభ్యంతరం తెలిపారు. అందు కాయన రెండు కారణాలు చూపారు. ఒక టేమిటంటే సమావేశం జరుపడానికి రెడ్డిగారు రెడ్డి హాస్టల్ కమిటీవారి అనుమతి పొందలేదు. రెండవది దానికి పోలీసు శాఖవారి అనుమతి కూడా లేదు. రెడ్డిగారు కార్యదర్శిగారితో ఎంతో వాదించారు. చివరకు ఏమి జరిగినా సరే, తాము సమావేశం జరిపి తీరుతామనీ, తమను అరెస్టు చేయదలచుకుంటే అందుకు తాము సిద్ధంగా ఉన్నామనీ ఖండితంగా చెప్పారు. ఆ సమావేశం జరగకపోతే అది వారి వ్యక్తిగత లోపంగా ఎంచబడుతుందనీ, విద్యార్థులు యువకులు అయినవారి ఉద్యమాన్ని ఆపడంలో వారు బాధ్యులు కావడం వారికే సిగ్గుచేటు అని వారితో స్పష్టంగా చెప్పారు.

చెన్నారెడ్డిగారు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పోలీసు కమీషనర్‌గా ఉన్న రెడ్డి హాస్టల్ కార్యదర్శి ఏ చిక్కూ తెచ్చిపెట్టలేదు. ఈ పోలీసు ఆఫీసర్ పేరు రాజాబహద్దూర్ వేంకటరామారెడ్డి. మంచి లోకజ్ఞుడుగా, యుక్తిపరుడుగా, చతురుడుగా, అతిసమర్థుడైన పోలీసు ఆఫీసరుగా ఈయనకు గల పేరు అనన్యమైనది. నిజాం రాజుకు ఈయనపై ఎనలేని విశ్వాస ముండేది. వివిధ ప్రజాసంస్థలకు చెందిన కార్యకర్తలు కూడా ఈయనను విశ్వసించేవారు. ఆ తరువాత చెన్నారెడ్డిగారు వీరికి బాగా సన్నిహితులయ్యే అవకాశం కలిగింది. పోలీసు ఆఫీసరుగా ఆయన వ్యవహరించే పద్ధతి రెడ్డిగారికి చాలా నచ్చింది. 1952 లో చెన్నారెడ్డిగారు మొదటిసారిగా క్యాబినెట్ మంత్రి అయినప్పుడు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మొదట వేంకటరామారెడ్డిగారి భవనానికి వెళ్లి వారి ఆశీస్సులను కోరారు. "నా జీవితంలో ఆ రోజును మహిమాన్వితమైనదిగా ఇప్పటికీ జ్ఞాపకం పెట్టుకుంటాను. అన్ని విషయాలలో, ముఖ్యంగా రాజకీయ పరిపాలనా సంబంధమైన విషయాలలో ఆయనను ఆదర్శంగా పెట్టుకుంటూ రావడానికి సతతము ప్రయత్నిస్తూ వచ్చాను" అంటారు రెడ్డిగారు.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఈ విద్యార్థి సంస్థ ద్వారానే చెన్నారెడ్డిగారు, వారి మిత్రులు వయోజన విద్యావ్యాప్తికై పాఠశాలలు నడపడం, వివిధ గ్రంథాలయాలలో పనిచేసేవారి కార్యకలాపాలను సమన్వయపరచడం, గ్రంథాలయాలను పునర్వ్యవస్థీకరించడమంటి అనేక కార్యక్రమాలను చేపట్టారు. అదిగాక మామూలుగా వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తూ ఉండేవారు. "అప్పటి మద్రాసు రాష్ట్రంలో ప్రముఖ కాంగ్రెసు నాయకులైన ఆంధ్రులు శ్రీ కడప కోటిరెడ్డిగారు, వారి సతీమణి శ్రీమతి రామసుబ్బమ్మగారు హైదరాబాదు నగరానికి విచ్చేయడం నాకు జ్ఞాపక మున్నది. శ్రీమతి రామసుబ్బమ్మ జిల్లా బోర్డు ప్రెసిడెంటు. బహుశా మొత్తం భారత దేశంలో జిల్లాబోర్డు ప్రెసిడెంటు పదవి నలంకరించిన మొట్టమొదటి మహిళ ఆమెయే నేమో! శ్రీ కోటిరెడ్డిగారిని అనేక పర్యాయాలు మంత్రివర్గంలోకి తీసుకున్నారు. వారు హైదరాబాదు వచ్చినప్పుడు ఇక్కడ పోలీసు ఆఫీసరుగా పనిచేస్తున్న వారిబంధువు ఇంట్లో బస చేశారు. మా సంస్థ తరఫున ఒక సమావేశం ఏర్పాటు చేసి వారిని ప్రసంగించవలసిందిగా కోరాము. కాని, పోలీసు ఆఫీసర్లు మా కార్యక్రమానికి అడ్డువచ్చారు. వారిలో కోటిరెడ్డిగారికి ఆతిథ్య మిచ్చిన అధికారి కూడా ఉన్నాడు. కాని, మా కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాము'' అని చెప్పారు రెడ్డిగారు.

సరిగ్గా ఈ సమయంలోనే ఒక మహోద్యమం వచ్చింది. అది 'వందేమాతరం' ఉద్యమం. అది విద్యార్థులు ఆరంభించిన ఉద్యమం. పాఠశాలల్లో, కళాశాలల్లో, హాస్టళ్లలో, 'వందేమాతరం' గీతం పాడరాదని ప్రభుత్వం నిషేధించింది. విద్యార్థులు సహజంగానే ఆ నిషేధాన్ని చాలామార్లు ఉల్లంఘించారు. కాలేజీలకు వెళ్లడం మానివేశారు. కాలేజీల బహిష్కరణను వ్యాప్తం చేయడానికై బాయ్‌కాట్ కమిటీ వేశారు. వైద్య కళాశాల ప్రతినిధిగా చెన్నారెడ్డిగారిని ఆ కమిటీలోకి తీసుకున్నారు. మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థులు తప్ప, తక్కిన విద్యార్థు లందరూ కాలేజీలను బాయ్‌కాట్ చేయాలని ఆర్గనైజింగ్ కమిటీ అభిప్రాయం. ఎందుచేతనంటే నాగపూర్ విశ్వవిద్యాలయంవారు ఇతర కోర్సుల విద్యార్థులను తమ కాలేజీలలో చేర్చుకుంటా మన్నారు. కాని, మెడికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రవేశం కల్పించడం వీలుపడలేదు.

ఈ కాలంలోనే చెన్నారెడ్డిగారికి నాగపూరు రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల మంత్రిగా ఉన్న శ్రీ డి. పి. మిశ్రా గారితో పరిచయం కలిగింది. వందేమాతరం ఉద్యమంలో చిక్కుకున్న హైదరాబాదు రాష్ట్ర విద్యార్థులకు సహాయంచేసే విషయంలో శ్రీ మిశ్రా ముఖ్య పాత్ర వహించారు; ఎంతో సహాయపడ్డారు; నాగపూరులోని అనేక కళాశాలల్లో ఇక్కడి విద్యార్థులకు ప్రవేశం కల్పించారు.

## నాటక ప్రదర్శనలు

యువజన వక్తృత్వ సంఘం, రెడ్డి యువజన సంఘం, ఆంధ్ర యువజన సంఘం—ఈ మూడింటికీ చెన్నారెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగా ఉండి, అన్ని కార్యక్రమాల నిర్వహణ బాధ్యత వహిస్తూ ఉండేవారు. అధ్యక్షుడుగా ఒక పెద్ద మనిషిని నియమించుకొనేవారు. అప్పుడప్పుడూ అధ్యక్షులు మారుతూ ఉండేవారు. సంవత్సరం పొడుగునా మామూలు కార్యక్రమాలు గాక, పెద్ద పెట్టున వార్షికోత్సవాలు జరుపుకునేవారు. వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించేవారు. "ఒక పర్యాయం ఒక సాంఘిక నాటక ప్రదర్శనంలో నేను స్వయంగా పాల్గొన్నాను. నాటకం పేరు 'వరకట్నం'. అందులో నేను నాయికా పాత్ర ధరించాను. ఆ పాత్ర పేరు విమల. ఆ పాత్రలో నేను జీవించినట్లు ప్రతి ఒక్కరూ అభిప్రాయపడ్డారు. ఆ దశలో నేను అచ్చంగా నా చెల్లెలులా ఉండేవాణ్ణట. అందువల్ల నా చెల్లెలి పేరును విమలగా మార్చి ఆ పాత్రను చిరస్మరణీయంగా ఉంచుకొన్నాను'' అన్నారు రెడ్డిగారు ఆనాటి ప్రదర్శనాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ.

1936–39 సంవత్సరాల మధ్య అనేక సందర్భాలలో చెన్నారెడ్డిగారు రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి గారిని కలుసుకునే అవకాశం కలిగింది. రాజాబహద్దూర్ ఒక మహాసంస్థ వంటి వ్యక్తి. ఆయన నిజాం రాజుకు ఎంతో విధేయులుగా ఉండి, విశ్వాసపాత్రులుగా వ్యవహరించినప్పటికీ, ప్రజాసంస్థలకూ, రాజకీయ పార్టీలకూ, యువజన సంస్థలకూ, విద్యార్థులకూ, సన్నిహితులుగా ఉండేవారు. కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీల మధ్యగాని, లేదా కాంగ్రెసులోనే రెండు వర్గాల మధ్యగాని స్పర్థలు, వివాదాలు వచ్చినప్పుడు ఆయన మధ్యవర్తిగా వ్యవహరించి ఉభయ పక్షాలతో సంభాషణలు జరిపి తగువులు పరిష్కరించ గలిగేవారు. సామరస్యం, సహనం ఆయన అధికంగా ఆదరించే ఆదర్శాలు. అయినా ఆయన పోలీసు కమీషనరే. ఆ హోదాలో ఎంతో తీవిగా వ్యవహరించేవారు.


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఆయనకు ఎన్నో బాలికల పాఠశాలలతో సంబంధం ఉండేది. ఆ పాఠశాలలు ప్రమాణంలో, ప్రతిష్ఠలో, నేటికీ ఉత్తమ స్మారక చిహ్నములుగా ఉన్నాయి. ఈ బాలికల పాఠశాలలు, కళాశాలలు, హైదరాబాదు నగరంలో గొప్ప సంస్థగా పేరొందిన రెడ్డి హాస్టలు—ఇవన్నీ ఆయన కృషివల్ల నెలకొన్నవే. రెడ్లు, ఇతర వ్యవసాయదారులు అధిక సంఖ్యాకులుగా నివసించే గ్రామ ప్రాంతాలలో మధ్య తరగతి కుటుంబాలలో జాగృతి చైతన్యములు కలుగడానికి ప్రధానంగా ఆయనే కారకుడు. ఆ కుటుంబాల పిల్లలను కూడా రెడ్డి హాస్టలులో చేర్చుకొని వారి విద్యా సముపార్జనా కృషికి చేయూత నిచ్చారు.

రాజాబహదూర్ టెంపరెన్స్ సొసైటీకి అధ్యక్షులుగా ఉండేవారు. మద్యపాన పిశాచాన్ని నిర్మూలించడం ఆ సొసైటీ లక్ష్యం. అందునిమిత్తమై 'దయ్యాల మర్రిగడ' అనే ప్రచార నాటకాన్ని ప్రదర్శించే బాధ్యత వహించవలసిందిగా ఆయన రెడ్డిగారిని కోరారు. ఆ నాటకానికి దర్శకుడూ, ప్రయోక్తా చెన్నారెడ్డిగారే. ఈ ప్రదర్శనాలవల్ల చెన్నారెడ్డిగారు రాజాబహద్దూర్‌గారికి మరింత సన్నిహితులు అయ్యారు. ఇందుకు ముఖ్య కారణం రెడ్డిగారి బృందం నాటకాన్ని ప్రదర్శించే తీరు. ఆ నాటక ప్రదర్శనల తీరుతెన్నులను రాజాబహద్దూర్ ఎంతగానో మెచ్చుకొని, ఒక జిల్లాలో రెండవ ప్రదర్శన ఇవ్వవలసిందిగా రెడ్డిగారిని మరీమరీ కోరారు.

## సంకల్ప సాధన

చెన్నారెడ్డిగారు వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతూ ఉండగా మద్రాసు రెడ్డి జనసంఘంవారు ఇచ్చే స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. రెడ్డిగారికి ఇంటర్మీడియట్ పరీక్షలో మంచి మార్కులు వచ్చాయి. వీరి కుటుంబ డాక్టరు అయిన డాక్టర్ రంగారెడ్డిగారు ఒక పర్యాయం చెన్నారెడ్డిగారు టైఫాయిడ్ జ్వరంతో మంచాన పడగా తను చికిత్స చేసి స్వస్థత కలిగించారు. డాక్టర్ రంగారెడ్డిగారికి వైద్య విద్యార్థిగా ఉన్న చెన్నారెడ్డి అంటే ఎంతో వాత్సల్యాభిమానాలు కలిగాయి. రెడ్డి వర్గాలలో డా. రంగారెడ్డిగారికి మంచి పలుకుబడి ఉండేది. చెన్నారెడ్డిగారి స్కాలర్‌షిప్ దరఖాస్తును గొప్ప గొప్ప వ్యక్తులే సిఫారసు చేసేట్టు ప్రయత్నించారు. రెడ్డిగారికి స్కాలర్‌షిప్ వస్తుందని దాదాపు రూఢి అయిపోయింది. కాని రాలేదు. అంతా ఆశ్చర్యపోయారు. ఇవ్వకపోవడానికి కారణం రెడ్డిగారి కుటుంబానికి 200 ఎకరాలకు పైగా భూవసతి ఉండటమే. కాని, తెలంగాణాలో ఆ భూమి పండేదా? ఏమి పండుతున్నాయని దాన్ని సాగుచేస్తారు? శిస్తు దండుగ. పైగా రెడ్డిగారిది పెద్ద కుటుంబం. ఆంధ్ర ప్రాంతం భూమి మాట వేరు. కాని, మద్రాసు రెడ్డి జనసంఘం వారు స్కాలర్‌షిప్‌ను మంజూరుచేసే విషయంలో ఆంధ్ర ప్రాంత ప్రమాణాలను దృష్టియందుంచుకొని రెడ్డిగారికి ఇవ్వడానికి వీలులేదన్నారు.

రెడ్డిగారు క్లిష్టపరిస్థితిలో పడ్డారు. వైద్య కళాశాలలో చదువు సాగించడ మెట్లా? ఆ వార్త తెలిసినప్పుడు టెర్మినల్ పరీక్ష వ్రాయడానికై ఫిజియాలజీ (Physiology) చదువుతూ ఉన్నారు. చదువు సాగించాలంటే ముఖ్యంగా ఆ సబ్జెక్టులో ప్రథముడుగా నెగ్గాలని సంకల్పించుకున్నారు. ఇంకా అనాటమీ, తదనుబంధ విషయాలలో కూడా మంచి మార్కులు తెచ్చుకొని, మొత్తంమీద టెర్మినల్ పరీక్షలో ప్రథముడుగానో, ద్వితీయుడుగానో నెగ్గడం అవసరమని నిశ్చయించు కున్నారు. ఆ రోజులలో టెర్మినల్ పరీక్షలో వచ్చిన మార్కులను బట్టి కాలేజి స్కాలర్‌షిప్ ఇచ్చే పద్ధతి ఒకటి అమలులో ఉండేది. దీన్ని సాధించడమో లేదా చదువు మానివేయడమో—ఏదో ఒకటి చేయాలి. ఎంతోమంది చదువుకునే పిల్లలున్న పెద్ద కుటుంబంలో వీరి వైద్య విద్య కయ్యే మొత్తం ఖర్చును వీరి కుటుంబం భరించడం సాధ్యంకానిపని.

అదృష్టవశాత్తు ఫిజియాలజీలో రెడ్డిగారికి అందరికన్నా ఎక్కువ మార్కులు వచ్చాయి. మొత్తం పరీక్షలో ద్వితీయుడుగా ఉత్తీర్ణులు అయ్యారు. మంచి స్కాలర్‌షిప్ వచ్చింది. రెడ్డి జనసంఘం వారిచ్చే స్కాలర్‌షిప్ కన్న హెచ్చు మొత్తం—ఇక చదువు సాగించే వీలు కలిగింది. "ఇదే నాలోని ప్రత్యేక లక్షణ మనుకుంటాను. దేనిపై మనస్సుపెట్టి పాటు పడతానో దాన్ని మాటిగా సాధించగలుగుతాను. ఆ తరువాత నా ప్రజా జీవితంలో కూడా అనేక సందర్భాలలో ఇట్లాగే జరిగింది. అనుకున్నది సాధించడంలో చాలావరకు కృతకృత్యుడ నయ్యాను" అన్నారు—చెన్నారెడ్డిగారు, తమ జీవితంలో ఈ ముఖ్య ఘట్టం ప్రస్తావన వచ్చినప్పుడు.

ఎప్పుడూ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం, అవసరమైతే ఏరి కోరి వాటిని కొనితెచ్చుకోవడం, పోరాటం, సంఘర్షణ వస్తే శక్తి సామర్థ్యాలతో తట్టుకొని నిలబడటం, జీవితంలోని ఎగుడుదిగుడులను అనుభవిస్తూ తాను పెట్టుకున్న లక్ష్యాలను సాధించేవరకు—ఇవీ చెన్నారెడ్డిగారి స్వభావంలో ముఖ్య విశేషాలు.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఆంధ్ర మహాసభలో తెలంగాణా ప్రాంతపు రాజకీయ కార్యకర్తలంతా కలిసి పనిచేస్తూ ఉండేవారు. పోరాటపు ఆదర్శాలు, సిద్ధాంతాలు అప్పుడప్పుడే ఒక స్వరూపం దాల్చుతున్నాయి. ఆరంభదశలో నిజాంను గద్దెదింపి దించే ఏకైక లక్ష్యంతో ఆర్యసమాజంవారు, ఇతర రాజకీయ కార్యకర్తలు కలిసి పనిచేశారు. పోయేకొద్దీ పరిస్థితులు ఒక స్థాయికి చేరుకొని రాజకీయ సిద్ధాంతాలు ఒక నిర్దిష్ట స్వరూపం దాల్చ నారంభించాయి. దేశంలోని ఇతర ప్రాంతాలలో వలెనే ఇక్కడ కూడా కమ్యూనిస్టులు ఆంధ్ర మహాసభలోనూ, కాంగ్రెసు సంస్థలోనూ ప్రవేశించి పనిచేస్తూ ఉండేవారు.

## వర్గాలమధ్య వారధి

విద్యార్థిగా ఉండగానే చెన్నారెడ్డిగారు ఆంధ్ర మహాసభతోనూ, దాని నాయకత్వంతోనూ సన్నిహిత సంబంధం కలిగి ఉండేవారు. యువకులైన రావి నారాయణరెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి కమ్యూనిస్టులుగా పరిణామం చెందుతూవున్న దశ అది. రాజకీయ రంగంలో అంతా కలిసి పనిచేస్తూ పోయారు. పోయేకొద్దీ అడుగున ఉన్న సిద్ధాంత సంబంధమైన విభేదాలు క్రమేపి పైకి వచ్చాయి. దానితో ఆంధ్ర మహాసభను ఎవరికి వారు తమ వశం చేసుకుందామన్న పోటీ మొదలైంది.

1941–42 లో చెన్నారెడ్డిగారు వారి జిల్లా ఆంధ్ర మహాసభ శాఖకు ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అప్పుడు దానిని 'అత్రాఫ్ బల్దా' జిల్లా అనేవారు. అంటే నిజాం ప్రభువుకు సర్ఫేఖాస్ జిల్లా అది. రావి నారాయణరెడ్డిగారు జిల్లా సభకు అధ్యక్షులుగా ఉండేవారు. సిద్ధాంత విభేదాలు హెచ్చుమీరడంతో చెన్నారెడ్డిగారు జిల్లా కమిటీ అధ్యక్ష పదవికి శ్రీ వరకాంతం గోపాలరెడ్డిగారిని నిలబెట్టి శ్రీ రావి నారాయణరెడ్డిగారిని ఓడించారు. తాము కార్యదర్శిగా కొనసాగారు.

అప్పుడు అన్ని జిల్లాలలో కూడిన ఆంధ్ర మహాసభ సమావేశాలలో ఉభయ పక్షాల మధ్య వైరం తీవ్రతరమై నువ్వా—నేనా అన్న స్పర్థ వచ్చింది. ప్రతిచోటా తీవ్రమైన పోటీలు జరిగాయి. చెన్నారెడ్డిపక్షంవారికి మెజారిటీ లభించింది. పదవ ఆంధ్ర మహాసభ అధ్యక్ష పదవికి తీవ్రమైన పోటీ జరిగింది. ఆ ఎన్నికలో రెడ్డిగారు నిలబెట్టిన అభ్యర్థి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు కమ్యూనిస్టుల అభ్యర్థి అయిన శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారిని ఓడించారు.

భారతదేశ రాజకీయాలలోనే ఇది ముఖ్య ఘట్టమని చెప్పాలి. ఒక సంస్థ ఆధిపత్యం విషయంలో కమ్యూనిస్టులకూ కాంగ్రెసువారికీ మొదటిసారిగా స్పష్టమైన స్పర్థ వచ్చి పెద్ద పోటీ జరిగి ఆంధ్ర మహాసభ అనే సంస్థలో కాంగ్రెసుకు మెజారిటీ లభ్యమైంది. 1942 క్విట్టిండియా ఉద్యమంలో కమ్యూనిస్టులు దానిని "ప్రజా వ్యతిరేక ఉద్యమంగా" చిత్రించి తమ నిజరూపాన్ని బైటపెట్టుకొన్నప్పటికీ అప్పుడు అఖిలభారత స్థాయిలో అంతా కలగలుపుగా ఉండేవారు.

ఆంధ్ర మహాసభలోనే అటు కమ్యూనిస్టులతో గాని, ఇటు కాంగ్రెసువాదులతోగాని చేరిపోక స్వతంత్రంగా వ్యవహరించే వర్గ మొకటి ఉండేది. అందులో పెద్దనాయకులే ఉండేవారు. శ్రీ కె. వి. రంగారెడ్డి కాంగ్రెసువాదుల మద్దతుతో అధ్యక్షు లైనప్పటికీ ఉభయ పక్షాలవారినీ సమానంగా చూడటానికి ప్రయత్నించారు. ఈ పూర్వ రంగంలో కాంగ్రెసువాదులూ, ఆంధ్ర మహాసభలో కాంగ్రెసు భావాలు గల వ్యక్తులూ కలిసి జాతీయ ఫ్రంట్ నెలకొల్పారు. దీనికి ప్రతిగా కమ్యూనిస్టుల ఫ్రంట్ ఉండేది. జాతీయ ఫ్రంట్‌కు సీనియర్ నాయకుడైన శ్రీ మందుముల రామచంద్రరావుగారు ప్రధాన కార్యదర్శిగా, చెన్నారెడ్డిగారు సంయుక్త కార్యదర్శిగా ఉండేవారు. వీరిద్దరూ శ్రీ కె. వి. రంగారెడ్డి అధ్యక్షులుగా ఉన్న ఆంధ్ర మహాసభకు కార్యదర్శులుగా ఉండేవారు.

సిద్ధాంత సంబంధమైన ఈ సంఘర్షణ కొనసాగి, ఇరుపక్షాలు రెండు విభిన్న వర్గాలుగా చీలి, పరిస్థితి పరాకాష్ఠ నందుకోవడంతో కమ్యూనిస్టులు ఆంధ్ర మహాసభనుంచి వెళ్లిపోయి వేరే సంస్థ పెట్టుకున్నారు.

జాతీయ ఫ్రంట్ అనేక క్లిష్ట పరిస్థితుల నెదుర్కోవలసి వచ్చింది. సీనియర్ నాయకు లనబడేవారు స్వతంత్ర కన్సర్వేటివ్ విధాన మవలంబించారు. వీరు భారత జాతీయ కాంగ్రెసుతో ఏదో కొద్దిగా పొత్తు పెట్టుకొని దేశంలో సాగుతూ ఉన్న జాతీయ పోరాటంతో అంటీ అంటనట్లుండి, అంతగా ఉద్యమాలను నడపక, పోరాటాలు సల్పక, అవసరమైతే వాటిని తగ్గుముఖం పట్టించి, నిజాం ప్రభుత్వం నుంచి కన్సెషనులు, రియాయితీలను పొందటానికి తగు పద్ధతి అవలంబించే విషయంలో హెచ్చు శ్రద్ధ కలిగివుండేవారు. తక్కినవారు కాంగ్రెసు పోరాటం పట్ల మంచి ఉత్సాహం కలవారు.


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఇట్లా విభిన్న వైఖరులు గల యువకులను సమీకరించడం, ఉద్యమం ఏ దిశగా పోవాలి అన్న విషయాన్ని తేల్చడంలో చెన్నారెడ్డి ప్రభృతులదే పైచేయిగా ఉండేది. ఒకప్పుడు భాషా వివాదం, మరొకప్పుడు ఖాదీ, సత్యాగ్రహం వంటి అంశాలు ఈ రెండు వైఖరుల వారికి సమస్యలుగా తయారయ్యేవి. ఒకరు తీవ్రంగా పోదామని అంటే, మరొకరు కాస్త వెనక్కి లాగుతూ ఉండేవారు. ఒకసారి నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సమీకరించబడుతూ ఉండగా కొందరు వృద్ధ నాయకులు తాము అరెస్టు కావడానికి సిద్ధమే కాని, అలాగే కోర్టులలో తమ ప్రాక్టీసు కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు. కాని చెన్నారెడ్డిగారు "అరెస్టులు అందరికీ వర్తిస్తాయి. ఎవరూ క్షమాపణ చెప్పుకోకూడదు. అరెస్టు కావడానికి ప్రయత్నం చేయడం అంటూ ఉండకూడదు" అన్నారు. అంటే పెద్ద నాయకులైన వారు సంస్థకు నిర్దిష్ట మార్గం చూపాలి. పోరాటపు తీరు తెన్నులను నిర్వచించాలి. ప్రజలను సత్యాగ్రహానికి ఆయత్తం చేయాలి. గ్రామాలలో పర్యటించాలి అని చెన్నారెడ్డిగారు వారికి చెప్పారు.

ఖాదీని విధిగా ధరించాలని కొన్ని సంస్థలు పట్టుబడుతూ ఉండేవి. ఈ విషయంలో కూడా నాయకులలో విభేదాలు ఉండేవి.

మరికొద్దికాలం తర్వాత సర్ మిర్జా ఇస్మాయిల్ హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన మంత్రి అయ్యారు. ఆయన శాసన సంబంధమైన సంస్కరణలు ప్రతిపాదించారు. శాసనసభలో హిందువులకూ, ముస్లిములకూ సమాన ప్రాతినిధ్యం (50 : 50) అని దాని ముఖ్య సారాంశం. ఈ సంస్కరణలను వ్యతిరేకించి బహిష్కరించాలని ఆంధ్ర మహాసభ నిర్ణయించింది. ఆ ప్రకారమే చెన్నారెడ్డి ప్రభృతులు జిల్లాలలో పర్యటించి ఉద్యమాన్ని వ్యవస్థీకరించారు. రెడ్డిగారి సొంత తాలూకాలో సభ ఏర్పాటు చేయబడింది. కాని, జిల్లా అధికారులు ముస్లిం మత పెద్దలతో కలిసి సభకు ఎన్నో షరతులు విధించారు. సభలో నిజామునూ, ఆయన ప్రభుత్వానికీ వ్యతిరేకంగా మాట్లాడకూడ దన్నారు.

కాని, రెడ్డిగారు ఆ విధి నిషేధాలను ఉల్లంఘించి తీరుతాము అన్నారు. సభ జరపడంలో ముఖ్యోద్దేశం ఆ సంస్కరణలను బాయ్‌కాట్ చేయడమే కాక వాటిని వ్యతిరేకించడానికై విస్తృతంగా ఆందోళన లేవదీయడమేనని అధికార్లకు చెప్పారు. చుట్టుపక్క గ్రామాల నుంచి వేలాది ప్రజలు సభకు హాజరు కావడానికై ధారూరుకు వచ్చారు. అప్పు డది తాలూకా కేంద్రంగా ఉండేది. 11 మంది ముస్లిములు, తహసీలు ఖజానాకు కావలాగా ఉండే అరబ్ రక్షకభటులు ఒరనుంచి తీసిన కత్తులతో తుపాకులతో సభావేదికను చుట్టుముట్టారు. సభ ఆవరణంలో కొంద రున్నారు. దాడి చేస్తామని బెదిరించారు. క్షణక్షణం సభను చెదరగొట్ట ప్రయత్నించారు.

సభకు చెన్నారెడ్డిగారే అధ్యక్షత వహించారు. ఏమి జరిగినా సరే, తాము లొంగిపోమనీ, ప్రభుత్వాన్నే కాక నిజామును కూడా విమర్శిస్తామనీ సభాధ్యక్షులు ఖండితంగా చెప్పారు. మూడు గంటలపాటు ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. ఏమైనా జరిగివుండేదే. కాని, రెడ్డిగారు చలించక దృఢచిత్తులై ఉన్నారు.

ఇటువంటివి ఎన్నో సంఘటనలు, ఎన్నో ఉదాహరణలు. మతోన్మాదులైన ముస్లిములు, ఇతరమైన స్వలాభాపేక్ష గలవారు, నిజాం ప్రభుత్వపు ఏజెంట్లు వీరి కార్యకలాపాలను ఎంతో వ్యతిరేకిస్తూ ఉండేవారు. రాజకీయ కార్యకర్తల ప్రాణాలకు రక్షణ ఉండేదికాదు. పలుచోట్ల దాడులు జరిగేవి. కొన్నిచోట్ల సభా నిర్వాహకులకు ఆహారం లభించకుండా చేసేవారు. ఏమైనా సంస్కరణలకు ప్రతిఘటన హెచ్చింది. వాటిని అమలుపరిచే ధైర్యం ప్రభుత్వానికి లేకపోయింది.

1938 లో స్టేట్‌కాంగ్రెస్ సంస్థను నిషేధించారు. నిషేధాన్ని తీసివేయవలసిందిగా స్టేట్ కాంగ్రెసు సత్యాగ్రహం జరిపింది. అప్పటినుంచి ఆ సంస్థ ఎప్పుడూ ఆంక్షకు లోనైఉంది. అయితే వివిధ మహాసభల ద్వారా అసలు కార్యక్రమం నిర్వహించబడుతూ ఉండేది. 1946 లో స్టేట్ కాంగ్రెసుపై ఉన్న ఆంక్షను తొలగించారు.

## స్టేట్ కాంగ్రెస్—సేవాదీక్ష

నిషేధం తొలగిపోగానే కాంగ్రెసు వ్యవస్థా సంబంధమైన పని అన్ని జిల్లాలలోను ఆరంభమైంది. హైదరాబాదు నగరం ముఖ్య యూనిట్ అయింది. ఇక్కడ వ్యవస్థా నిర్మాణానికి, కొన్ని బాధ్యతలు నిర్వహించడానికి ఎంతో అవకాశముంది. అప్పుడు కూడా హైదరాబాదు స్టేట్ కాంగ్రెసులోకి కమ్యూనిస్టు భావాలు కలవారు ప్రచ్ఛన్నంగా ప్రవేశిస్తూ ఉండేవారు. కమ్యూనిస్టు అనుయాయులకూ, కమ్యూనిస్టులు కాని వారికీ ఘర్షణ జరుగుతూ ఉండేది.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఇతర కారణాలు ఉండవచ్చు, ఈ కమ్యూనిస్టుల ప్రవేశం కారణంగానే కాంగ్రెసు సంస్థలో చీలిన వర్గాలు, గ్రూపులు ఏర్పడ్డాయి. చెన్నారెడ్డిగారు నగర కాంగ్రెసు కమిటీ కార్యదర్శి అయ్యారు. శ్రీ సిరాజుల్ హసన్ తిర్మిజీ అధ్యక్షుడు. ఈయన ఉత్తర ప్రదేశ్‌కు చెందినవాడు; సీనియర్ నాయకుడు, న్యాయవాది; హైదరాబాదులో స్థిరనివాస మేర్పరచుకున్నాడు. అందరూ ఎంతో గౌరవించే జాతీయవాది. ఈయన అధ్యక్షుడు కావడం, రెడ్డిగారు కార్యదర్శిగా ఉండడం కమ్యూనిస్టు అనుకూలురైన వారికి ఇష్టం లేకపోయింది. అయినా వీరు నిర్వహించుకు పోయారు. సరిగ్గా ఈ కాలంలోనే శ్రీమతి అరుణా అసఫలీ హైదరాబాదుకు విచ్చేసింది. ఆమె ప్రజలు ఎంతో గౌరవించే నాయకురాలు. ఆమెకు ఘనస్వాగతం ఇవ్వబడింది. పోలీసు వారు ఆటంకాలు కల్పించి నప్పటికీ రెడ్డిగారు, వారి అనుచరులు బ్రహ్మాండమైన బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఈ సభ స్వాతంత్ర్యోద్యమానికి అనువైన వాతావరణాన్ని సృష్టించింది. శ్రీ అశోక మెహతా కూడా హైదరాబాదు సందర్శించారు. ఆయన కాంగ్రెసు సోషలిస్టు నాయకుడు. ఉత్సాహవంతుడైన ప్రజానాయకుడు. ఆయనకు ఘనంగా స్వాగత మిచ్చారు. గొప్ప బహిరంగసభ జరిగింది.

అప్పుడే స్టేట్ కాంగ్రెసు ఎన్నికలు జరిగాయి. చెన్నారెడ్డిగారి అభ్యర్థి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు మూడు వోట్ల తేడాతో వోడిపోయారు. స్వామి రామానంద తీర్థ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు.

“భగవదేచ్ఛ, దైవనిర్ణయం ఎట్లా ఉంటుందో చెప్పలేము. ఎందుకు ఇట్లా జరిగిందో చెప్పడం కష్టం. మూడు వోట్ల తేడా సంఘటనల గతినే మార్చివేసింది. లేకపోతే చరిత్ర మరొక విధంగా రూపొందేది” అని రెడ్డిగారు వ్యాఖ్యానించారు ఆ సంస్థాగత ఎన్నికను గూర్చి.

అయినా స్వాతంత్ర్య రథం సాగిపోయింది. ఏది అయినా ఏది కాకపోయినా అంతా ఆందోళనను ముందుకు తీసుకుపోవలసిందే కదా. స్టేట్ కాంగ్రెసు ప్రథమ మహాసభ జరుపవలసి వచ్చింది. ఆహ్వాన సంఘం ఏర్పాటైంది. అప్పుడు కూడా కొందరు బలాన్ని సమీకరించుకొని కాంగ్రెసు సంస్థను తమ హస్తగతం చేసుకొన ప్రయత్నించారు. వారికి పరాజయం తప్పలేదు. శ్రీరామచంద్రరావు అంతటా ఆహ్వాన సంఘం అధ్యక్షులుగానూ, చెన్నారెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగానూ ఎన్నికైనారు.

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు ప్రథమ మహాసభ హైదరాబాదు నగరంలో ముషీరాబాదులో జరిగింది. 2 లక్షలకు పైగా ప్రజలు హాజరయ్యారు. రెడ్డిగారు, వారి అనుయాయులు ఎంతో నిధి ప్రోగుచేసి, అధిక సంఖ్యలో వలంటీర్లను నియమించి పెద్ద పెండాలు నిర్మాణంచేసి చాలా పెద్ద ఎత్తున ఈ మహాసభ జరిపించారు. అప్పుడు అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా ఉన్న శ్రీ శంకరరావు దేవ్ మహాసభను ఆరంభించడానికి విచ్చేశారు. నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా బహిరంగ పోరాటం సల్పాలని ఈ మహాసభ రాష్ట్ర ప్రజలకు పిలుపు నిచ్చింది. జిల్లాలలో తీవ్రమైన ఆందోళన ఆరంభమైంది. అసంఖ్యాక యువకులు ఎంతో ఆసక్తితో ఆందోళనలో పాల్గొని ఉద్యమానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించారు.

## ప్రజల పోరాటం—ప్రజాబంధువు

చెన్నారెడ్డిగారికి వ్యక్తిగతంగా చాల ముఖ్యమైనదీ, రాష్ట్రంలో ప్రజాందోళనకు అత్యంతము దోహదకారకమైనదీ అయిన ఒక ప్రధాన సంఘటనను ఇక్కడ పేర్కొనవలసి ఉన్నది. అది నిజామాబాదు జిల్లా భిక్నూరులో జరిగిన సభ. రైతులు పెద్ద సమూహంగా వచ్చారు. ఆహార ధాన్యాల గోడాములపై దాడిచేస్తూ, ప్రభుత్వాన్ని ధిక్కరిస్తూ మార్చింగ్ జరిపారు. జిల్లా పాలకవర్గం ప్రజల ఇండ్లపై దాడి జరిపి, రైతులపై లాఠీచార్జి చేసి హింసకు పాల్పడి అత్యంత క్రూరంగా ప్రవర్తించింది. ప్రభుత్వపు ఈ క్రౌర్యానికి ప్రతిగా రెడ్డిగారు తదితర నాయకులు ఆ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అండగా నిలవవలెనని స్థానిక నాయకులు కోరారు. చెన్నారెడ్డిగారు వెంటనే రంగంలోకి దూకి ఉద్రిక్త వాతావరణంలో, వర్షంలో బురద నీటిలో నడుస్తూ ఇంకా అనేక క్లిష్టపరిస్థితుల నెదుర్కొంటూ గ్రామగ్రామాన పర్యటించారు. పోలీసులు ప్రజల వెంటపడి తరుముతూ ఉండేవారు. ప్రజలు పోలీసులపై ధ్వజమెత్తారు. రెడ్డిగారు పర్యటించిన గ్రామాలన్నింటికీ పోలీసులు కూడా వెంట వచ్చి ప్రజలపై పడి అనేక మందిని అరెస్టు చేశారు. ఆందోళనను ముందుకు తీసుకుపోవడానికి ఈవిధంగా ఒక ఉద్రిక్త పరిస్థితి సృష్టించబడింది. సత్యాగ్రహంలో పాల్గొనడానికి ప్రజలు తెగించి ముందుకు వచ్చారు.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఇతర ప్రాంతాలలో కూడా ఇట్లే జరిగింది. రెడ్డిగారు వారి సొంత జిల్లాలో వారాలు, నెలల తరబడి గ్రామ గ్రామానికి వెళ్లారు. ప్రతిచోటా ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. ఏ క్షణమైనా రెడ్డిగారు అరెస్టు కావచ్చు. అంత ప్రమాదకర స్థితిలో గ్రామసీమలలో తిరుగుతున్నారు. హైదరాబాదు నగరంలో ఉద్యమానికి మంచి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని అన్ని వర్గాల ప్రజలు బాహాటంగా ముందుకు వచ్చారు. విద్యార్థులు వేల సంఖ్యలో ప్రదర్శనలు జరుపుతున్నారు. ఒక పర్యాయం పాత నగరం నుంచి కొన్ని వేల మంది విద్యార్థులు పెద్ద ఊరేగింపు తీసి రెసిడెన్సీ కోఠీ దాకా వచ్చారు. సుల్తాన్ బజారు వైపు మార్చింగ్ చేస్తూ వెళ్లబోతూ ఉండగా పోలీసులు లారీలలో తుపాకీలు ఎక్కుబెట్టుతూ వచ్చి ఊరేగింపు వారించి చెదరిపోవలసిందిగా బెదిరించారు. కాని, విద్యార్థులు ప్రభుత్వాన్ని ఎదిరించడానికి కృతనిశ్చయులై ఉన్నారు.

అప్పుడు ఎవరో అక్కడి నుంచి చెన్నారెడ్డిగారికి ఫోన్‌చేసి విషయం తెలిపారు. రెడ్డిగారు హుటాహుటి అక్కడికి చేరుకున్నారు. భిక్నూరు గ్రామానికి చెందిన శ్రీ టి. నారాయణరెడ్డి అనే కాంగ్రెసువాది వంగి, తన వీపుపై నిల్చొని విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించమని రెడ్డిగారిని కోరారు. రెడ్డిగారు అట్లాగే నిల్చొని "మేము వెనక్కి పోము; చెదిరిపోము; ముందుకి వెళ్లతాము. పోలీసువారు తమ ఇష్టం వచ్చిన పని చేయవచ్చు" అన్నారు.

పోలీసులు తుపాకీ లెత్తి పట్టుకొని చాలా ఉపద్రవకరంగా నిల్చొని ఉన్నారు. చాలా ఉద్రిక్త పరిస్థితి. కొన్ని గంటలు అట్లా మోహరించి ఉన్నారు. విద్యార్థులు అక్కడే వారి తీర్మానాలు ఆమోదించారు. కొందరికి గాయాలు తగిలినా ఊరేగింపు ముందుకే వెళ్లింది.

తర్వాత చాలామంది కాంగ్రెసువాదులను అరెస్టు చేశారు. రెడ్డిగారి వంతు వచ్చింది. వారు ఒకచోట ఉండక ఊరూరా తిరుగుతున్నారు. పోలీసులు తాళాలు వేసివున్న వారి ఇంటి తలుపులు పగులగొట్టి వారి ఇంటిపై దాడి చేసినట్లు వారికి వార్త అందింది. తాము ఇంట్లో లేనప్పుడు పోలీసులు అట్లా ప్రవర్తించడం మంచిదికాదని రెడ్డిగారు వారికి చెప్పారు. చెన్నారెడ్డి వస్తుతః గాంధీ మార్గాన్ని అనుసరించేవారు. గాంధీజీ చెప్పిన సత్యాగ్రహ విధానంపై వారికి పరిపూర్ణ విశ్వాసం ఉంది. "పోలీసులు నన్ను పట్టుకోవాలంటే ఎప్పుడైనా వచ్చి అరెస్టు చేయవచ్చు. కాని, ఈవిధంగా ప్రవర్తించడం సరికాదు" అని ఉద్ఘాటించారు.

రెడ్డిగారు ఒక మిత్రుని ఇంట్లో ఉండగా వారిని అరెస్టు చేయబోతున్నట్లు వారికి తెలిసింది. వారే స్వయంగా పోలీసువారికి తమ ఆచూకీ తెలుపుతూ మధ్యాహ్నం ఎప్పుడైనా వచ్చి తమను పట్టుకుపోవచ్చు అని తెలిపారు. అలాగే పోలీసులు వారిని నిర్బంధంలోకి తీసుకొని డిటెన్షన్‌లో ఉంచారు. స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులతోపాటు, ఇతర సీనియర్ నాయకులతో పాటు వారికి జైలులో 'ఎ' క్లాసు ఇచ్చారు. అక్కడ ఉన్న వారందరిలో చెన్నారెడ్డిగారే వయసులో చిన్నవారు. రెడ్డిగారు జైలులో ఊరికే ఉండేవారు కారు. వివిధ వార్డులలో ఉన్న రాజకీయ నాయకులకూ బైట ఉన్న కార్యకర్తలకూ ఏమి చేయవలసిందీ వివరంగా కబురు పంపుతూ ఉండేవారు. 'రాజకీయ రంగంలో నేను పొందిన అనుభవాలలో ఈ డిటెన్షన్ అనుభవం మహత్తరమైనది'—అన్నారు రెడ్డిగారు ఆ రోజులను తలచుకుంటూ.

తరువాత రాష్ట్ర ప్రభుత్వంలో మార్పు వచ్చింది. మీర్ లాయక్ అలీ హైదరాబాదు రాష్ట్ర ప్రధాన మంత్రిగా నియమించబడ్డాడు. ఆయన తాను పరిస్థితిని సరికొత్తగా అవలోకనం చేసి పరిష్కారం కనుగొంటూ న్నట్లు రాజకీయవేత్తలకు ఒక అభిప్రాయం కలిగించాడు. జైలులో ఉన్నవారితో రాయబారాలు జరపాలనుకున్నాడు. కాని, వీరు అందుకు అంగీకరించలేదు. జైలు నుంచి ఆ సంగతి తెలియజేశారు. 8 లేదా 9 మందిని జైలు నుండి విడుదల చేయించాడు. వారిలో రెడ్డిగారు ఒకరు. రాయబారాలు సాగినవి. కాని, అవి ఫలించలేదు. కారణమేమంటే—స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు, ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజాస్వామిక ప్రభుత్వం, హైదరాబాదు రాష్ట్రం ఇండియన్ యూనియన్‌లో విలీనం కావడం తప్ప మరి ఏ చర్య కూడా తమను సంతృప్తిపరచజాలదని వీరు కుండబద్దలు కొట్టినట్లు స్పష్టం చేశారు.

రాష్ట్రమంతటా భయానకమైన ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. మున్నెన్నడూ లేనంతగా ప్రజలపై పోలీసుల దౌర్జన్యాలు సాగాయి. గ్రామాలపై పగలు పోలీసుల దాడులు, రాత్రి కమ్యూనిస్టుల దాడులు. పగలు పోలీసులు



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

మతోన్మాదులైన ముస్లిముల దిన్‌కీ సర్కార్ అయితే రాత్రిపూట కమ్యూనిస్టుల రాత్‌కీ సర్కార్ అని చెప్పుకునేవారు. ఈ రెండిటి మధ్య ప్రజలు నలిగిపోయేవారు.

ఈ పరిస్థితులల్లో చెన్నారెడ్డి ప్రభృతులు బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకటరంగారెడ్డి, కాశీనాథరావు వైద్యాగారలతో కలిసి గ్రామాలలో పర్యటించారు. వెళ్ళి చూస్తే ప్రజలు హత్య గావింపబడ్డారు. ఆస్తులు దోపిడీ అయినవి. ఇండ్లను తగులబెట్టారు. చాలా గ్రామాలలో ఇదే స్థితి. వీరిని ప్రతిచోటా పోలీసులూ, ఇత్తెహాదుల్ ముసల్మీన్ అనే ముస్లిం మతోన్మాద సంస్థవారూ నానాఅవస్థల పాలుజేసేవారు; అవమానించేవారు. వీరికి ఆతిథ్య మిచ్చేవారిని ఇక్కట్ల పాలుజేసి వీరిని ఒక గ్రామంలో నిలవకుండా చేసేవారు. అయినా వీరు నిరుత్సాహ పడలేదు. ముందుకు సాగారు. అన్ని గ్రామాలకూ వెళ్ళారు. వీరి కార్లను చూస్తే పరి గ్రామస్థులు పరారీ అవుతూ ఉండేవారు. దిన్‌కీ సర్కార్ రాత్‌కీ సర్కార్ వల్ల వారు పొందిన అనుభవం అటువంటిది. వారికి అనేక పీడకల. ఆ స్థితిలో వీరు గ్రామస్థులకు ధైర్యం చెప్పవలసి వచ్చింది. కాంగ్రెసు జెండా చూసి వారికి తమపట్ల విశ్వాసం కలుగజేసేవారు. వారితో మాట్లాడి అందరినీ కూడగట్టేవారు.

ఈ పర్యటనలో వరంగల్లు జిల్లాలో ఒకచోట వీరిని పోలీసులు ఎదుర్కొని 'మీరంతా అరెస్టు' అన్నారు. వీరిని వరంగల్లు పట్టణానికి తీసుకువెళ్లారు. అక్కడ అరెస్టు చేయలేదని జిల్లా అధికార్లు తెలిపారు.

స్వామి రామానందతీర్థ నాయకత్వాన కాంగ్రెసు సంస్థ మరొక విధానం కూడా అవలంబించింది. అది రాష్ట్ర సరిహద్దుల నుండి హింసాపూర్వక ఉద్యమం. కొందరు కాంగ్రెసువారు రాష్ట్రం వెలుపలికి వెళ్ళి బ్రిటిషిండియా ప్రజల సహాయం తీసుకొని ఆయుధాలు సంపాదించి సరిహద్దుల నుండి నిజాం ప్రభుత్వంపై దాడి చేసేవారు. ఈవిధంగా కాంగ్రెసు రెండు రకాల పద్ధతులూ అవలంబించి యున్నమాట. కాని ఇవి పరస్పరం భిన్న విధానాలు. దీనివల్ల కాంగ్రెసులో భేదాభిప్రాయాలు వచ్చాయి. ఒక వర్గం సత్యాగ్రహం ద్వారా ప్రభుత్వాన్ని ఎదిరించే విధానంపై విశ్వాసం కలది. చెన్నారెడ్డి ఈ వర్గానికి చెందినవారు. రెండవవర్గం సరిహద్దు ఉద్యమంపై హింసాయుత చర్యలపై విశ్వాసం కలిగివున్నట్టిది. వీరికి స్వామి రామానంద తీర్థుల ఆశీస్సులు ఉన్నాయని చెప్పుకునేవారు.

ఏమైతేనేం, ఇత్తెహాదుల్ ముసల్మీన్‌కు చెందిన ముస్లిములు అన్ని స్థాయిలలో రాష్ట్ర పాలకవర్గం మద్దతుతో పట్టణాలలో గ్రామాలలో ప్రజలను అత్యాచారాలు, అవమానాలపాలు చేయడం ఉధృతం చేశారు. ఈ సంస్థకు చెందిన రజాకార్లు నానాటికీ బలపడుతూ శిక్షణ శిబిరాలు నడపడం, ప్రదర్శనలు జరపడం వంటివి ఆరంభించారు. వారి వలంటీర్లు యూనిఫారములు ధరించి కత్తులతో పట్టణాలలో పెద్ద గ్రామాలలో వాడవాడనా తిరిగేవారు. విచ్చలవిడిగా ప్రజలను హత్య చేసేవారు. వారి ఆస్తులను లూటీ చేసేవారు. దహనకాండకు పాల్పడేవారు.

## పత్రికా సంపాదకుడు

ఇందువల్ల ప్రజలు భయభ్రాంతులకు లోనై చాలామంది హైదరాబాదు రాష్ట్రం వెలుపల సరిహద్దున వున్న జిల్లాలకు వలస పోయారు. చెన్నారెడ్డిగారు విజయవాడలో మకాం పెట్టి, అలా వలస వచ్చినవారికి ధైర్యం చెప్పారు. కాందిశీక శిబిరాలు సందర్శించి, వారి యోగక్షేమాలను విచారిస్తూ వారి అవసరాలు తెలుసుకుంటూ, రాజకీయంగా వారిని సమీకరించారు. రాష్ట్రంలోపల జరుగుతూవున్న ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం పెట్టుకొని విజయవాడ నుండి 'హైదరాబాదు' అనే తెలుగుపత్రికను ప్రచురించారు. ఆ పత్రిక ప్రతులను వేల సంఖ్యలో రాష్ట్రం లోపలికి పంపేవారు. ఆ పత్రికలో ప్రభుత్వమూ ఇత్తెహాదుల్ముసల్మీన్ కలిసి చేస్తూవున్న విధ్వంసక కార్యక్రమం నివేదికలనూ, ప్రజలూ కాంగ్రెసు సంస్థ జరుపుతూవున్న పోరాటాన్ని విశదంగా తెలియజేసేవారు. రాజకీయ ఆందోళన కార్యక్రమం వివరాలను ఎప్పటికప్పుడు తెలుపుతూ ఉండేవారు.

ఈ పత్రికకు రాష్ట్రంలోపలా, వెలుపలా మంచి పేరు, ప్రచారమూ ఉండేది.

కొందరు కాంగ్రెసువాదులు సరిహద్దు శిబిరాలను నడుపుతూ ఉండేవారు. వారు సరిహద్దు గ్రామాలలో రాష్ట్రం లోపలి గ్రామాలలో హింసాత్మక కార్యకలాపాల ద్వారా తిరుగుబాటు లేవదీయడానికి పూనుకున్నారు. అప్పుడు కమ్యూనిస్టులు కాంగ్రెసు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తూ ఉండడంవల్ల వారితో కూడా సంఘర్షణలు జరుగుతూ ఉండేవి.


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఈ సంఘటనల వార్తలు పత్రికల్లో వచ్చేవి కావు. పోలీసు చర్య తరువాత కూడా వీటిని కాంగ్రెసు సంస్థ తాలూకు కమిటీకి వివరించడం జరగలేదు. పోలీసు చర్య జరిగిన ఒక సంవత్సరానికి ఈ విషయాలు వెల్లడై, స్టేట్ కాంగ్రెసు రెండుగా చీలిపోయింది. ఇరుపక్షాల మధ్య సామరస్యం కుదర్చడానికై కేంద్ర నాయకత్వం జోక్యం చేసుకుంది. ఈ విషయంలో పండిత జవహర్‌లాలు నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ శ్రద్ధ తీసుకున్నారు. ముఖ్యంగా పటేలుగారి ఆదేశానుసారం రెండు వ్యవస్థలూ ఏకమై స్టేట్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ ఏర్పడింది.

రాష్ట్రంలోపలి ప్రజలూ, రాష్ట్రం వెలుపలికి ప్రాణాలు చేతబట్టుకొని వలస పోయినవారూ ఆర్థికంగా, సాంఘికంగా, ఇతరత్రా ఎన్నో ఇడుములపాలయ్యారు. వారి జీవనం దుర్భరంగా ఉండేది. ఇక రాష్ట్రం లోపల రాత్రింబగళ్ళు ప్రజలు భయభీతులతో నరకం అనుభవించేవారు. ప్రజా జీవితం స్తంభించిపోయింది. రాష్ట్రం వెలుపల సరిహద్దు ప్రాంతాల వారు సానుభూతి లేకుండా వ్యవహరించి ఇండ్ల అద్దెలు పెంచి, ఆహారధాన్యాలు కాయగూరల ధరలు పెంచడంవల్ల అక్కడ తలదాచుకున్నవారి జీవనవ్యయం బాగా పెరిగిపోయింది.

ప్రజలలో సహనం నశించే స్థితి వచ్చిందా అనిపించింది. వారి ప్రాణాలను నిలబెట్టడానికా అన్నట్లు సరిగా ఆ సమయానికే 1948 సెప్టెంబరు 12వ తేదీ ప్రాతఃకాలాన భారత ప్రభుత్వం తన సేనలను పలు దిక్కుల నుండి రాష్ట్రంలోకి పంపించింది. ఈ సైనిక చర్య మొత్తం ఎంత వేగంగా, ఎంత సమర్థవంతంగా జరిగిందంటే దాదాపు రక్తపాతం లేని దండయాత్ర ఇది అని చెప్పవచ్చు. కొందరు అది ఘోరమైన యుద్ధంగా పరిణమించి బహుకాలంపాటు యుద్ధం జరుగవచ్చునని, ఎందరో బలికావలసి ఉంటుందనీ, మరెందరో అనేక బాధలకు గురి అవుతారనీ ఏవేవో జోస్యాలు చెప్పారు. అవి జోస్యాలుగానే ఉండిపోయాయి. వారం రోజుల్లో భారత సేనలు నిజాం ఆట కట్టించాయి.

మత ప్రాతిపదికపై ఏర్పాటు చేయబడ్డ రజాకారు సంస్థ బండారం బైటపడింది. అది పేక మేడవలె కూలి అతీ గతీ లేకుండా అంతర్థానమై పోయింది.

ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. స్వేచ్ఛావాయువులు వీచాయి. కాని కొన్ని చోట్ల మత కక్షలు ప్రతీకారం తీర్చే ఉద్దేశంతో ఆగడాలు చేశారు. ముస్లిం ఆస్తులు ధ్వంసమైనవి. ఈ సమయంలో కాంగ్రెసువాదులు కొత్త పాలక వ్యవస్థ సహకారంతో పెద్ద ఎత్తున మత కలహాలు జరుగకుండా నిరోధించి పరిస్థితిని అదుపులోకి తేవడానికి ప్రయత్నించారు. ఇళ్ళు వాకిళ్ళు కోల్పోయిన ముస్లిములకు పునరావాసం కల్పించబడింది. వారి ఆస్తులు సాధ్యమైనంతవరకు వారికి అప్పగించబడ్డవి. చెన్నారెడ్డిగారు గ్రామాలలో పర్యటించి కొల్లగొట్టబడ్డ ఆస్తులను వాటి యజమానులకు తిరిగి అప్పగించడంలో ఎంతో తోడ్పడ్డారు.

రాష్ట్రంలో కాంగ్రెసు మెజారిటీపార్టీగా ఉన్నది. ప్రజల్లో బాగా వ్యాప్తి చెందింది. కనుక పోలీసు చర్య తరువాత సహజంగా ఆ పార్టీకి రాష్ట్ర పరిపాలనా బాధ్యత అప్పగించవలసింది. కాని, కాంగ్రెసులో చీలికలు ఏర్పడటంవల్లా, కమ్యూనిస్టు అనుకూల శక్తుల ప్రాబల్యంవల్లా, స్టేట్ కాంగ్రెసు ఏ విధానాలు అనుసరించాలి అనే విషయంలో కొందరికి కొన్ని విశ్వాసాలు ఉండటంవల్లా కాంగ్రెసుకు అధికారం అప్పగించడానికి వీలుపడలేదు. పండిత జవహర్‌లాలు నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేలు హైదరాబాదు సందర్శించారు. ప్రజలు ఆనందోత్సాహంతో వారికి ఇచ్చిన ఘనస్వాగతం చిరస్మరణీయమైనది. రాష్ట్ర పరిపాలనను నిర్వహించడానికై కాంగ్రెసు ప్రాతినిధ్యం లేకుండా తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అవసరమని భావించబడింది. మేజర్ జనరల్ జె. ఎన్. చౌదరి మిలిటరీ గవర్నరుగా నియమించబడ్డారు. ప్రజలు మొదట్లో మిలిటరీ ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానించారు. కాని, పోనుపోను మిలిటరీ ప్రభుత్వంవారు మద్రాసు, బొంబాయిల నుంచి అధిక సంఖ్యలో అధికార్లను దిగుమతిచేసి అన్ని శాఖలను నింపివేశారు. చీఫ్ ఎడ్మినిస్ట్రేటర్ మొదలు జిల్లా, తాలూకా ఎడ్మినిస్ట్రేటర్ల వరకూ అంతా బైటనుంచే వచ్చారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను కూడా మద్రాసు, ఉత్తర ప్రదేశ్‌ల నుంచి తీసుకొచ్చారు.

అట్లా వచ్చిన అధికార్లు కొందరు అక్రమంగా ప్రవర్తించారు. పరిస్థితిని అవకాశంగా తీసుకొని స్వార్థం కోసం ప్రయత్నించారు. అవినీతి లంచగొండితనం ప్రబలినవి. అయితే ఈ పనులు చేసింది కొందరే, మొత్తంపై పరిపాలనావ్యవస్థ



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

కొంత మెరుగైంది. కర్తవ్యపరాయణత, దేశభక్తి కల ఆఫీసర్లు పాలనా యంత్రాంగాన్ని క్షాళనం చేసి, మత శక్తులను అణచివేసి సాధారణ స్థితి నెలకొనునట్లు చేయడంలోనూ శాంతిభద్రతలను కాపాడటంలోనూ ఎంతో సేవ చేశారు.

కాంగ్రెసు తన వ్యవస్థా సంబంధమైన కార్యక్రమాన్ని చేపట్టి జిల్లాలలో పనిచేయ నారంభించింది. దీనివల్ల అంతకుముందు ఉన్న విభేదాలు తీవ్రమయాయి. స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ ప్రభుత్వాన్ని నడిపే బాధ్యత వహిస్తాననీ, కనుక తనకు బాధ్యత అప్పగించమనీ అడిగలేక పోయారు. వాస్తవానికి కాంగ్రెసు సంస్థ ముఠాతత్వానికి పూర్తిగా లోనయింది. అన్ని స్థాయిలలో కీచులాటలు, తగవులు హెచ్చాయి. స్వామీజీ కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గంలోని ముఖ్యులైన సీనియర్ నాయకులను సంస్థ నుంచి బహిష్కరించేటంతవరకూ పోయి తీవ్రమైన విషమస్థితి తెచ్చిపెట్టారు.

### కె. ఎం. పి. గ్రూపు

ఈ దశలో కాంగ్రెసు సంస్థలోనే కె. ఎం. పి. గ్రూపు నెలకొల్పబడింది. అంటే కిసాన్ మజ్దూర్ ప్రజావర్గం. దీనికి చెన్నారెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగా నియమితు లయ్యారు. శ్రీ బూర్గుల రామకృష్ణారావు, ఇంకా ఇతర సీనియర్ కాంగ్రెసు నాయకులు, గాంధీ మార్గంలో విశ్వాసం ఉన్న వారందరూ ఈ గ్రూపులో చేరారు. విభేదాలు సమసిపోయిన తర్వాత శ్రీ రామకృష్ణారావుగారినీ, ఇతరులనూ కాంగ్రెసు కార్య నిర్వాహక వర్గంలోకి తిరిగి తీసుకున్నారు. తాను కె. ఎం. పి. గ్రూపుకు చెందినవాడిననీ, కనుక స్వామి రామానంద తీర్థ ఈ సమస్యను కె. ఎం. పి. గ్రూపు కన్వీనరు అయిన డా. చెన్నారెడ్డి గారితో చర్చించడం ఉచితంగా ఉంటుందనీ బూర్గుల రామకృష్ణారావుగారు సూచించిన మీదటనే స్వామీజీ రామకృష్ణారావు గారిని కార్యవర్గంలో చేరవలసిందిగా ఆహ్వానించడం జరిగింది.

ఆ దశలోనే చెన్నారెడ్డిగారిని కూడా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గ సభ్యుడుగా ఉండవలసిందని స్వామీజీ ఆహ్వానించారు. కాని, రెడ్డిగారు అందుకు అంగీకరించక, ఉభయపక్షాల కలయికకూ, సామరస్యానికీ కృషిచేసి సీనియర్ నాయకులను కార్యనిర్వాహక వర్గంలోకి తిరిగి తీసుకోవలసిందిగా స్వామీజీకి సలహా ఇచ్చారు.

చివరకు ఎట్లాగైతేనేమి, రెండు గ్రూపుల మధ్య రాజీ కుదర్చబడింది. అసలు పోలీసు చర్యకు పూర్వమే, స్వాతంత్ర్య పోరాటం చివరి దశలో ఉన్నప్పుడు స్వామీజీ కాంగ్రెసు సంస్థకు చెందిన సీనియర్ కాంగ్రెసువాదులలో చీలిక తెచ్చిపెట్టాడని కొందరంటారు.

జిల్లాలలో వ్యవస్థా సంబంధమైన పనిని ఉధృతం చేయడంతో ఈ చీలిక మరింత పెద్దదైంది. కార్యనిర్వాహక వర్గ సమావేశాలు, పి. సి. సి. సమావేశాలు సామరస్యపూరిత వాతావరణంలో జరిగేవి కావు. చివరకు పెద్ద సంఘర్షణతో ప్రధాన సంస్థలో చీలిక వచ్చింది.

స్వామీజీ కార్యనిర్వాహక వర్గాన్ని రద్దు చేయడంతో ఈ గొడవ అంతా వచ్చిపడింది. అలా రద్దు చేయడం నియమావళికి విరుద్ధమని ఇతరులు అన్నారు. వీరు చివరకు పోటీ కాంగ్రెసు నెలకొల్ప నిశ్చయించారు. జిల్లాల నుండి వేలాది కార్యకర్తలు హైదరాబాదులో సమావేశమై స్వామీజీ అధ్యక్షత క్రింద ఉన్న సంస్థ కమ్యూనిస్టులకు అనుకూలమైన సంస్థ అని తెగడి, మరొక కాంగ్రెసు సంస్థ ఏర్పాటు చేశారు.

వ్యవస్థాసంబంధమైన ఈ సంక్షోభం చెలరేగిన కాలంలో చెన్నారెడ్డిగారు జిల్లాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలను, కాంగ్రెసు కార్యకర్తలను సమీకరించారు. జిల్లా పర్యటనలు చేస్తున్నప్పుడే వీరి తండ్రిగారు పరమపదించారు. అది వీరి కెన్నటికీ దుఃఖకరమైన సంఘటనగా నిలిచిపోయింది. తండ్రికి వీరు ఒక్కరే కుమారులై ఉండి కూడా అవసాన దశలో చెంత ఉండలేక పోయారు.

పోటీ కాంగ్రెసు ఏర్పాటు చేయడానికి కాంగ్రెసువాదుల సమావేశం జరిగినప్పుడు చెన్నారెడ్డిగారు ఉండడం అవసరమని సీనియర్ నాయకులు అన్నారు. వీరు లేకపోతే సమావేశాన్ని నిర్వహించడం కష్టమని వారి సందేహం. కారణమేమంటే ఈ పోటీ వర్గం వారిలో కూడా విధాన అనుసరణ, వ్యవస్థా నిర్మాణం విషయాలలో వృద్ధులైన వారికీ, యువకులకూ మధ్య కొంత వాద వివాదాలున్నాయి. కనుక యువకులను కూడగట్టుకు రావడానికి చెన్నారెడ్డిగారు వుండటం అవసరమని పెద్దల భావం. రెడ్డిగారు ఒక విధంగా పాత తరానికీ, కొత్త తరానికీ మధ్య సంధానకర్త.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఈ సమావేశం జరిగే రోజే రెడ్డిగారి తండ్రిగారి పదవరోజు కర్మ. హైదరాబాదు నుంచి 60 మైళ్ల దూరాన ఉన్న వారి గ్రామానికి వెళ్లి కర్మ నిర్వహించాలి. ప్రయాణానికి ఏర్పాట్లు జరిగాయి. కాని, సీనియర్ నాయకులు మీరు ఉదయం సమావేశానికి హాజరై తరువాత కర్మకు వెళ్లాలని పట్టుబట్టారు. కాని, సమావేశం సాయంకాలం 7 గంటలదాకా తెంపు లేకుండా జరిగింది. అందాకా రెడ్డిగారిని ఎవరూ అక్కడినుంచి కదలనివ్వలేదు. ఈ కొత్త సంస్థకు అధ్యక్షుణ్ణి, కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకునే విషయంలో వివాదం వచ్చింది. వివాదాన్ని తేల్చడానికి మీరు ఉండడం అవసరమైంది. ఇట్లా తండ్రిగారి పదవరోజు కర్మకు కూడా వెన్నారెడ్డిగారు వెళ్లలేకపోయారు. ఒక్కగా నొక్క కొడుకు తండ్రి మరణించినా లేడు, కర్మ జరిగేటప్పుడూ లేడు. ప్రజాజీవితం ఆయనను తండ్రికి దూరం చేసింది. ఇది రెడ్డిగారి జీవితంలో మరపురాని విషాదఘట్టం. ఇది జ్ఞప్తికి వచ్చినప్పుడు "తండ్రిగారి మృతి అంటే ముందుగా తెలిసి రాలేదు కదా, కాబట్టి మరణశయ్య వద్ద ఉండలేక పోయానని మనసును ఎలాగో సరిపెట్టుకోవచ్చు. కాని, తెలిసిన కర్మకు కూడా వెళ్లలేకపోయానంటే మనస్సుకు నచ్చజెప్పుకోవడ మెట్లా" అని వాపోతారు.

ఆ సమావేశంలోనే అధికార పదవులను ఎన్నుకునే విషయంలో సీనియర్ నాయకుల వైఖరి న్యాయవిరుద్ధంగా కనిపించింది. అధ్యక్ష పదవికి రెండు పేర్లు ప్రతిపాదింప బడ్డవి. ఒకరు బూర్గుల రామకృష్ణారావుగారు, రెండవవారు జనార్దనరావు దేశాయి. ఇద్దరికీ అధ్యక్షత పదవిపై బాగా మోజు ఉంది. అందుచేత ఘర్షణ లేకుండా చూడటానికై ఇద్దరూ ఒక గదిలో కూర్చొని వారిలో ఎవరు అధ్యక్షుడు కావాలో తేల్చుకోవాలని ఏకగ్రీవంగా నిర్ణయించబడింది. కాని, అధ్యక్ష పదవికి ఒక పేరును ఇద్దరూ తేల్చడానికి బదులు, జనార్దనరావు దేశాయి అధ్యక్షుడుగాను, రామకృష్ణారావుగారు కార్యదర్శిగాను ఉండాలని వారిలో వారు ఒక నిర్ణయం చేశారు. కాని, యువకులు వారిలో ఒకరు అధ్యక్షుడుగా ఉండాలని, వెన్నారెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగా ఉండాలని గట్టిగా కోరుకున్నారు. మరి పెద్ద లిద్దరూ కలిసి ఇట్లా రాజీకి వచ్చారు. రెండు పదవులూ వారికే వచ్చినాయి. యువకులను దూరంగా ఉంచాలని వారి అభిప్రాయమేమో!

ఒక బ్రాహ్మణేతరుడు బాధ్యతాయుతమైన పదవికి రాకుండా నిరోధించాలని ప్రయత్నం జరిగిందన్న భావం కూడా కొందరికి కలిగింది. మద్రాసులో ఇంకా ఇతర రాష్ట్రాలలో ఆదివరకే బ్రాహ్మణ, బ్రాహ్మణేతర వివాదం చెలరేగుతూ ఉంది. బ్రాహ్మణేతరులకు జస్టిస్ పార్టీ ఆలంబనమైంది. ఆ పార్టీ మద్రాసు రాష్ట్రంలో ప్రాబల్యంలో ఉంది. అంతవరకూ హైదరాబాదులో బ్రాహ్మణ, బ్రాహ్మణేతర భేద భావాలు లేవు. కాని, పైన చెప్పిన వైఖరులవల్ల దురదృష్టవశాత్తు అటువంటి వైమనస్యాలకు దారితీసినట్లయింది. ఏమైతేనేమి, యువతరంవారు రెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగా ఉండవలెనని పట్టు బట్టినారు. ఆవిధంగానే వివిధ జిల్లాల ప్రతినిధులతోపాటు రెడ్డిగారిని ప్రధాన కార్యదర్శిగా నియమించి కార్యవర్గం ఏర్పాటు చేశారు. రెడ్డిగారు సంయుక్త కార్యదర్శిగా ఉండగానే కొత్త సంస్థ నిర్మాణం విషయంలో శ్రద్ధ వహిస్తూ వచ్చారు.

జిల్లాలలో ఈ సంస్థ నిర్మాణానికై జరిగిన కృషి ఊహించిన దానికన్న అధికంగా ఉంది. రాష్ట్రమంతటా ఒక సంస్థను దేశాయి కాంగ్రెసు అని, రెండవ సంస్థను గోసాయి కాంగ్రెసు అని సర్వ జనులూ వ్యవహరించేవారు. అట్లా కొన్ని నెలలు పనిచేసిన తరువాత కేంద్రం జోక్యం చేసుకొని రెండు కాంగ్రెసులనూ ఏకం చేసింది. ఈ విషయంలో సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర నిర్వహించారు. ఆయన చివరకు ఒక కార్యనిర్వాహక వర్గం ఏర్పాటు చేశారు. అందులో రెండు వర్గాలకూ 50—50 శాతం చొప్పున ప్రాతినిధ్యం ఇచ్చారు. ఏకత రావడానికి ముందు రెడ్డిగారి గ్రూపుకు 20 శాతం ప్రాతినిధ్యం ఉండేది.

కార్యనిర్వాహక వర్గం సాంఘిక ఆర్థిక సమస్యలతో సహా అనేక సమస్యల పరిష్కారానికి పూనుకుంది. ఒక్కొక్కప్పుడు కార్యనిర్వాహక వర్గ సమావేశాలలో విభిన్న వైఖరులు వ్యక్తమవుతూ ఉండేవి. రెడ్డిగారు నిక్కచ్చిగా శ్రద్ధవహించి పనిచేస్తూవున్న కార్యనిర్వాహక సంస్థ గాక, తెలంగాణా, మరాట్వాడా, కర్నాటక ప్రాంతాలకు విడివిడిగా మూడు ప్రాంతీయ కాంగ్రెసు కమిటీలు ఉండేవి. ఈ ప్రాంతీయ కమిటీలు దాదాపు పి. సి. సి. ల వలె వ్యవహరించేవి. ఆయా ప్రాంతాలలో అవి సంస్థా కార్యకలాపాలకు పూర్తి బాధ్యత వహిస్తూ పనిచేస్తూ ఉండేవి.

తెలంగాణాలో రెడ్డిగారి వర్గానికి పూర్తి మెజారిటీ ఉంది. కొండా వెంకటరంగారెడ్డిగారు అధ్యక్షులుగా వెన్నారెడ్డి గారు ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. వెన్నారెడ్డిగారు హరిజనుడైన అరిగె రామస్వామిగారిని ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ

CSR Memorial Foundation

www.CSRMemorialFoundation.org

ప్రధాన కార్యదర్శిగా తీసుకున్నారు. ఆయన వృద్ధులు. రెడ్డిగారు పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు ఆయన కూడా వీరితోపాటు ఉన్నారు. రాష్ట్ర శాసనసభలో కూడా ఉన్నారు. ద్విసభ్య నియోజకవర్గమైన వికారాబాదుకు రెడ్డిగారితోపాటు మరొక అభ్యర్థిగా ఉన్నారు.

## బలహీనవర్గాల బంధువు

చెన్నారెడ్డిగారు 1952 నుంచి 1956 వరకూ రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా ఉన్నారు. చివరి రెండు సంవత్సరాలలో రామస్వామిగారు డిప్యూటీ మంత్రిగా ఉన్నారు. ఆయన చెన్నారెడ్డిగారి శాఖలకు సంబంధించి ఉండేవాడు. చెన్నారెడ్డిగారు 1967 లో కేంద్ర మంత్రిగా వెళ్ళినప్పుడు రామస్వామిగారిని బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా తీసుకున్నారు. జాతీయోద్యమంతో సంబంధం ఉన్న శ్రీమతి సంగెం లక్ష్మీబాయి వెనుకబడిన తరగతికి చెందినవారు. రెడ్డిగారిని అనుసరిస్తూ ఆమె పనిచేసేవారు. 1930 ప్రాంతాలలో విద్యార్థినిగా ఆమె ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టు అయింది. ఆ తరువాత ఆమె విద్యాశాఖ సర్వీసులో చేరింది. అయినా సాంఘిక, విద్యా కార్యక్రమాలలో శ్రద్ధ చూపుతూ ఉండేది. ఆమె మళ్లీ 1948 లో గాంధీజీ నిర్యాణం తరువాత కాంగ్రెసు సంస్థతో సంబంధం పెట్టుకొని ఉద్యమ కాలంలో తన ఉద్యోగానికి రాజీనామా ఇచ్చింది. ఆమెకు జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గంతో సేవాదళ్ కార్యవర్గంతో సంబంధం ఉండేది. ఎప్పుడూ క్రియాశీలక సభ్యురాలుగా ఉండేది. 1952 ఎన్నికలలో ఆమెకు మల్కాజిగిరి నియోజక వర్గం నుంచి టికెట్ ఇచ్చారు. ఆమె ఎన్నికైంది. 1954 లో ఆమె డిప్యూటీ మంత్రి అయింది. ఆ హోదాలో ఆమె రెండేళ్లు పనిచేసింది.

1957 లో చెన్నారెడ్డి ప్రభృతులు ఆమెను మరొక నియోజక వర్గం నుంచి పార్లమెంటుకు పంపారు. ఆమె అప్పుడు పోటీ లేకుండా ఎన్నికైంది. తిరిగి 1962 లో, మళ్లీ 1967 లో ఆమెను లోక్‌సభ ఎన్నికకు గెలిపించారు. ఆమె 1972 వరకు లోక్‌సభ సభ్యురాలుగా ఉన్నారు. ఈవిధంగా చెన్నారెడ్డిగారు హరిజనులకూ, వెనుకబడిన తరగతుల వారికీ తగు ప్రాముఖ్య మిచ్చి వారిని చేరదీసి పదవులలో ప్రవేశపెట్టారు.

అట్లాగే ఒక ముస్లిం నాయకుడు కూడా చెన్నారెడ్డిగారికి సన్నిహితులుగా ఉండేవారు. ఆయన మీర్ అహమదలీ ఖాన్. మొదటినుంచీ ఆయన జాతీయవాది. 1937 లో చెన్నారెడ్డిగారు ఖాదీ అమ్మకంలో ప్రథమంగా వెళ్ళినప్పుడు అహమదలీఖాన్‌గారే స్వయంగా వీరికి బహుమతి ప్రదానం చేశారు. చెన్నారెడ్డిగారు ఆయనను కాంగ్రెసు సంస్థలో కార్య నిర్వాహక వర్గంలోకి తీసుకున్నారు. ఇంకా అనేక పదవులు ఆయన కిచ్చారు. 1952 ఎన్నికలలో ఖాన్‌గారికి టికెట్టు ఇప్పించారు. కాని, ఆయన ఓడిపోయారు. తరువాత 1962 లో ఎన్నికైనారు. రాష్ట్ర మంత్రి వర్గంలోకి తీసుకో బడ్డారు.

ఇట్లా చెన్నారెడ్డిగారు బలహీన వర్గాలకూ, అల్పసంఖ్యాకులకూ చేయూత ఇచ్చి, వారికి తగు ప్రాతినిధ్యం లభింప జేయడానికి తమ రాజకీయ జీవితంలో ఎల్లప్పుడూ కృషిచేస్తూ వచ్చారు.

హైదరాబాదు రాష్ట్రంలో కొన్ని నెలలపాటు మిలిటరీ గవర్నరు పరిపాలన తర్వాత 1950 లో ఎం. కె. వెల్లోడి గారిని హైదరాబాదు ముఖ్యమంత్రిగా పంపారు. ఆయన అంతకుముందు భారత ప్రభుత్వంలో హోం శాఖ కార్యదర్శిగా ఉండేవారు. ఆయన వచ్చి ఒక మంత్రివర్గం ఏర్పాటు చేశారు. అందులో అధికార్లు, రాష్ట్రం వెలుపలివారు కొందరు, రాష్ట్రంలోపలివారు కొందరు మంత్రులుగా ఉన్నారు. ఈ మంత్రివర్గంలోకి నలుగురు కాంగ్రెసువాదులను తీసుకున్నారు. ఈ నలుగురిని ఎంపిక చేసే విషయంలో కూడా మళ్లీ ముఠాతత్వాలు పనిచేశాయి. 5 జిల్లాలున్న మరాట్వాడా నుంచి ఇద్దరినీ, తెలంగాణా నుంచి ఇద్దరిని తీసుకున్నారు. తెలంగాణా నుంచి శ్రీ కె. వి. రంగారెడ్డిగారిని గాని, చెన్నారెడ్డిగారిని గాని తీసుకోలేదు. శ్రీ బూర్గుల రామకృష్ణారావు స్వామీజీతో ఒక విధమైన ఒప్పందానికి వచ్చి ఆ ప్రాతినిధ్యాన్ని స్వామీజీకి ఇస్తే ఆయన శ్రీ వి. బి. రాజును నామినేట్ చేశారు.

కాంగ్రెసు నుంచి తీసుకున్న నలుగురిలో ముగ్గురు బ్రాహ్మణులు. నాల్గవ ఆయన సేటు. అప్పుడు హైదరాబాదులో శాసనసభ లేదు. రాజ్యాంగం 1950 జనవరిలో ఆమోదించబడింది. హైదరాబాదు ఇండియన్ యూనియన్‌లో

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఒక భాగం కనుక తాత్కాలిక పార్లమెంటులో హైదరాబాదు రాష్ట్రానికి నామినేషన్ పద్ధతి ద్వారా ప్రాతినిధ్యం ఇవ్వవలసి వచ్చింది. అందువేత తాత్కాలిక పార్లమెంటుకు 16 మంది సభ్యులను నామినేట్ చేయవలసి ఉంది. రెడ్డిగారినీ, శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారిని తీసుకున్నారు. రంగారెడ్డిగారు ఆ తరువాత డిప్యూటీ ముఖ్యమంత్రి అయిన సీనియర్ నాయకులు. శ్రీ కాశీనాథరావు వైద్య గారిని తీసుకున్నారు. ఆయన తరువాత హైదరాబాదు శాసనసభ స్పీకరు అయ్యారు. కుమారి పద్మజా నాయుడును తీసుకున్నారు. ఆమె ఆ తరువాత పశ్చిమ బెంగాలు గవర్నరుగా నియమింపబడ్డారు. శ్రీ అరిగె రామస్వామిగారిని ఇంకా ఇతరులనూ నామినేట్ చేశారు.

## కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ విప్

పార్లమెంటు మొదటి సమావేశానికి చెన్నారెడ్డిగారు హాజరైన వారం రోజులలోపలనే వారిని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ముగ్గురు విప్పులలో ఒకరుగా తీసుకున్నారు. అప్పుడు శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రధాన విప్‌గా ఉండేవారు. రెడ్డిగారితోపాటు అస్సాం నుండి దేవకాంత బారువా ఒక విప్‌గా ఉండేవారు. ఈయన ఆ తరువాత అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు అయ్యారు.

పోలీసు చర్యకు పూర్వం 1946 నుండి చెన్నారెడ్డిగారు ఇతర నాయకులతో కలిసి పండిత జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేలు, మౌలానా అబుల్ కలాం ఆజాద్, ఇంకా ఇతర ప్రముఖ నాయకులను పలు సందర్భాలలో కలుసుకుంటూ హైదరాబాదు రాష్ట్ర వ్యవహారాలలో చాలా శ్రద్ధ వహిస్తూ ఉండేవారు. నెహ్రూగారు ఎల్లప్పుడూ రెడ్డిగారికి తమ ప్రోత్సాహమిచ్చి మార్గదర్శకులుగా ఉన్నారు. వీరు తమ సహచరులతో నెహ్రూగారిని కలిసినప్పుడల్లా ఆయన ఎంతో ప్రేమతో వీరిని ఆదరించి తినడానికి కేక్ తెప్పించి చేతికి ఇప్పించడం ఇప్పటికీ వీరు జ్ఞప్తి చేసుకుంటారు. ఒకసారి వీరి బృందాన్ని నెహ్రూగారిని కలుసుకోవడానికి ప్రాతఃకాలం 5 గంటలకు రమ్మన్నారు. అది నెహ్రూగారు వారి ఇంటి ఆవరణలో కొంతసేపు నడుస్తూ ఉండేవేళ.

నెహ్రూగారికి కూడా హైదరాబాదు వ్యవహారాలలో శ్రద్ధ హెచ్చు. ఒకసారు చెన్నారెడ్డిగారు వెళ్లితే నెహ్రూగారు వీరిని కూర్చోబెట్టి మాట్లాడుతున్నారు. అప్పుడు శ్రీ రఫీ అహమద్ కిద్వాయి గదిలోపలికి వచ్చి వీరితో చర్చలలో పాల్గొన్నారు. హైదరాబాదు విషయాలలో ఆయన ఎంతో ఆసక్తి చూపారు.

గాంధీజీతో ఒకసారు ఇంటర్‌వ్యూ జరిపిన సన్నివేశం చెన్నారెడ్డిగారికి ఇప్పటికీ జ్ఞాపకమున్నది. అది ఢిల్లీలో జరిగింది. గాంధీజీ అక్కడ భంగీ కాలనీలో ఉంటున్నప్పుడు రెడ్డిగారు ఆయన్ను కలుసుకున్నారు. అరగంటకు పైగా ఇంటర్‌వ్యూ జరిగింది. గాంధీజీ వీరిపట్ల ప్రేమాదరాలు చూపి అనేక విషయాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాదు రాష్ట్ర వ్యవహారాల పట్ల గాంధీజీకి చాలా శ్రద్ధాసక్తులు ఉండేవి. ఇక్కడి అనేక విషయాలు ఆయనకు బాగా తెలుసు. అసలు దేశీయ సంస్థానాలంటే గాంధీజీకి ఎంతో సానుభూతి ఉండేది. సంస్థానాల కార్యకర్తలకు తగు సూచనలు ఇస్తూ ఉండేవారు. 1938 లో కాంగ్రెసు తరఫున హైదరాబాదులో సత్యాగ్రహోద్యమం సాగినప్పుడు ఆయన సలహా లిచ్చారు. ఈ సత్యాగ్రహం ఆర్యసమాజం వారి సత్యాగ్రహంతో కలగలుపై ప్రత్యర్థులు స్టేట్ కాంగ్రెసు సంస్థను మత సంస్థగా తేల్చేందుకు తగు అవకాశం కోసం చూస్తూ ఉండగా సత్యాగ్రహోద్యమాన్ని నిలిపివేయవలసిందిగా గాంధీజీ చెన్నారెడ్డిగారికి సలహా ఇచ్చారు. గాంధీగారంటే రెడ్డిగారికి గురుభావం; రెడ్డిగారిపట్ల గాంధీజీకి అంత విశ్వాసం!

డా॥ చెన్నారెడ్డిగారు హైదరాబాదు స్వాతంత్ర్య సమర వీరులు; గాంధీ మార్గానుయాయులు; అఖిల భారత స్థాయిలో అగ్రశ్రేణిలో నిలిచే ప్రజానాయకులు!

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# షష్టిహాయనోపాయనము

మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి

ప్రజల హృదయమ్ము లెఱిఁగి రాష్ట్రమ్ములోన
నాల్గు చెఱఁగులలో సమన్వయము తెచ్చు
భావపరిణాహమున నేలుబడికి వచ్చె
దేశకాలజ్ఞుఁడగు రెడ్డి తెలివి వాడ్డి.

ధీరత్వోచితమైన నేర్పుమెయి, మాతృక్షోణి రాజ్యాంగమం
దారూఢం బయియున్న యోర్పుమెయి న్యాయస్థాపనం దీర్పు ధి
క్కారింపం దలపెట్టకే ప్రజల నాకర్షించు శ్రీ మఱ్ఱి చె
న్నారెడ్డిన్ మన ముఖ్యమంత్రిని జగన్నాథుండు కాపాడుతన్.

ప్రారంభించిన వైద్యవృత్తి దెస నార్తత్రాణముం జేయు సం
స్కారం బిప్పటి ఈ ప్రభుత్వపు నధీకారంబు కల్మిన్ సదా
ధారం బై దయనీయులన్ మనుచుచో దారిద్ర్య నిర్మూలనో
దారం బౌతలఁపున్ ఘటించె సముదాత్తస్ఫూర్తి శ్రీ రెడ్డికిన్.

మునుకొను మోసగింపు, మొగమోటమియున్, మొకమిచ్చకమ్ము మ
చ్చునకును లేనిమాట, మనసున్, దవరాలెడు వాయకుండుగా
ఘనత వహించె ; ధీసచివగౌరవపాత్రము మఱ్ఱినీడకున్
తెనుఁగు ప్రజాళి నేఁ దరుగుదెంచెను షష్టిమహోత్సవంబునన్.

వెన్నెపలారెడి తెనుఁగుం
గన్నియ సఖ్యంబు నిత్యకల్యాణము నై
విన్నాణి ముఖ్యమంత్రికిఁ
జెన్నారెడ్డికి జయంబు చేకుఱుఁగాకన్ !

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# పంచరత్నములు

వానమామలై వరదాచార్యులు

---

సీ. ప్రభవించె జాతికి విభవమ్ము మరల నాఁ ప్రభవలు విభవలు పరగ తిర్గి
పండె నాంధ్రుల పాలి భాగ్యరేఖ యనంగ నప్పుటప్పుట వెల్లనయ్యె శిరము
భవ్య విజ్ఞానానుభవ తరంగమ్ములు పొడసూపె నన మేన ముడుత దనరె
ఒకసారి గెల్చితి నుర్వి కాలం బెంత? షష్ట్యబ్ద పరిమితశక్తుఁ డనఁగ
దాటె నరువదియేడులు తాము ప్రజల
కరపదేడులుగా స్వాంతమందుఁ దోప
ఆంధ్రదేశ ముఖ్యామాత్య ! అనఘచరిత !
మాన్య మఱ్ఱి చెన్నారెడ్డి ! మహితకీర్తి !

ఉ. సర్వ ప్రజాసమూహ మది స్వాగత మిచ్చి యెదంద మెచ్చి యాం
ధ్రోర్వికి ముఖ్యమంత్రి వగు యోగ్యుఁడ వీవె యటంచు నెంచుటల్
నిర్విరతిన్ ప్రజాప్రభుత నిర్వహియించె నమాత్యరాణ్మణీ !
గర్వముఁ జెందు నాంధ్ర తెలంగాణము నీ ప్రతిభా ప్రసిద్ధికిన్.

గీ. మఱ్ఱి చెన్నారెడిన్ శశి మ్మంత్రివర్య
మఱ్ఱి చెన్నారెడిన్ నీ సమాఖ్యలోన
చుక్క బలగమ్ము తా శశిన్ జుట్టినట్లు
అఖిల ప్రజల బలమ్ము మీ యుండ నుండె.

సీ. ఈ మఱ్ఱి నీడ తా నెంద రిండ్లే లేని బీదల కిలు నిలఁబెట్టఁ గలదా ?
ఈ మఱ్ఱియూడ తా నెందరి యువదలకై కరాలంబము గాఁ గలదొకో !
ఈ మఱ్ఱి వృక్షమ్ము దెన్నేని గతిలేని పశులకు నభీష్టఫలము లిడునా !
ఈ మఱ్ఱి బీజమ్ము లేరాజ దుర్గమ దుర్గవిభేదకసర్గ మగునా !
తలప నీ మఱ్ఱి తనదు పత్రములలోన
నెన్ని యాకలి డొక్కల కన్న మిడునా ?
తమిని నీ మఱ్ఱియే జనతాజనార్ద
నులకు పటుపత్రశయ్య య్యై యలరు నొక్కొ.

గీ. మంచి పరితాపపడిన నీ మానసమ్ము
ఎంచి కన్నీటిముక్క యై కాంచుఁ బదను
చెడు విజృంభించ మీ యెద కడు తెగించి
కటుకు వజ్రపుముక్క యై కాంచుఁ బదను.

క. అనఘ! మహాకవు లిడు దీ
వనలం గొని మరొక షష్టివత్సరము లిలన్
మని, గురుభాగ్యారోగ్య స
ఖనివై యాంధ్రమ్ము నేలి కనుమీ కీర్తుల్.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# ధైర్యశాలి—ప్రతిభాశాలి

**బొమ్మకంటి సత్యనారాయణరావు**

గౌరవనీయులైన ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డిగారికి షష్టిపూర్తి ఉత్సవము జరుగుతుం దని ప్రతి ఆంధ్రుడు సంతోషించగలడు. హైదరాబాదు స్వాతంత్ర్య పోరాటములో విక్కాదపల్లిలో జరిగిన ప్రథమ కాంగ్రెసు మహా సభకు కార్యదర్శిగా ఎన్నికై, వారు హైదరాబాదు స్వాతంత్ర్య పోరాటములో అమోఘముగా కృషిచేసి, అద్వితీయమైన పాత్ర నిర్వహించి యున్నారు. చాల సాహసోపేతమైన వ్యక్తిత్వము గల ప్రతిభాశాలి. ఎంత నిరంకుశమైన అధికారమునకును లొంగే వ్యక్తి కాదు. అదృష్టవశాత్తు నేను చాలాకాలము వారితో సన్నిహితముగా ఉండి రాజకీయక్షేత్రములో కృషిచేసియున్నాను. ఈ శుభసమయంలో ఈ షష్టిపూర్తి కార్యక్రమములో తగినంత భాగస్వామిని కాజాలనందుకు చాల విచారపడుతున్నాను. ఆంధ్ర దేశములో ఏ ప్రాంతమునకూ తెలంగాణా వెనుకబడి లేదని, దానికి ప్రత్యేక రాష్ట్రమే అత్యుత్తమమని విశ్వసించిన వ్యక్తిత్వము వారిది. సంజీవరెడ్డిగారి హయాములో వారు ప్రతిపక్షములో ఉండి కూడ నిర్భయముగా, హుందాతనముగా ఉద్యమము సాగించినారు. యావదాంధ్ర ప్రజల అభినందనలను పొందగలిగినారు. ఇందిరా గాంధీ యొక్క ప్రతిభ, నాయకత్వము అవసరమని విశ్వసించిన ప్రముఖులలో రెడ్డిగారు ఒకరు. కాబట్టే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఆ నాయకత్వము కొరకై కంకణము కట్టుకొని, వారి నాయకత్వములో ఎన్నికలు విజయవంతము చేయించి, తమ నేతృత్వములో ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వమును స్థాపించియున్నారు. వారి హయాములో ఆంధ్రప్రదేశ రాష్ట్రము సర్వతోముఖముగా ముందంజవేసి ఇక్కడి ప్రజలకు—ముఖ్యముగా వెనుకబడిన వారికి—భారతదేశములో అత్యుత్తమ స్థానము లభించగలదని విశ్వసించువాడను. అనారోగ్య కారణమువలన ఈ ఘట్టములో వారి వెంట లేకుండుట నా దురదృష్టమని భావించుచూ ఉన్నాను. భగవంతుని కృపవలన ఆంధ్రరాష్ట్రమునకు వారి నాయకత్వము లభించి, ఇందిరా గాంధీ అడుగుజాడలలో బీదప్రజలకు అభివృద్ధి కలుగగలదని, వారికి 100 సంవత్సరముల వరకూ సంపూర్ణమైన ఆయుర్దాయము, యశస్సు కలుగజేయవలయునని భగవంతుని ప్రార్థించు చున్నాను.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



అన్నవరం సత్యనారాయణస్వామి ఆలయంలో

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



శ్రీ ఎస్. వెంకటరామ రెడ్డిగారు ఆయన సతీమణితో డా. రెడ్డిగారు ఆయన సతీమణి మనుమలు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



ఫుట్‌బాల్ క్రీడాకారులు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



నైనిటాల్ గోల్ఫ్ కోర్సులో

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



గుఱ్ఱం స్వారీ చేస్తూన్నప్పుడు

# స్వయంనిర్మిత వ్యక్తి

వేములపల్లి భాస్కరరావు

నాకు శ్రీ చెన్నారెడ్డిగారితో పరిచయము 'మడికొండ' ప్రథమ జాతీయ ఆంధ్ర మహాసభ ద్వారా కలిగినది. ఈ మహాసభలో తెలంగాణా జిల్లాలలో కమ్యూనిస్టులు ఆంధ్ర మహాసభ నుండి చీలిపోయి కమ్యూనిస్టు ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసుకున్నారు. జాతీయాంధ్ర మహాసభలో రైతు కార్యకర్తల కొరత చాలా ఉండెను. 'మడికొండ' ప్రథమ జాతీయ ఆంధ్ర మహాసభలో దాని అధ్యక్షులైన మందుముల నరసింగరావుగారు నన్ను, జమలాపురం కేశవరావు గారిని కార్యదర్శులుగా నియమించిరి. యువకులలో జాతీయభావాలు కలిగించుటకు తగు రైతు కార్యకర్తను అన్వేషింపవలసి వచ్చెను. ఆ సమయాన డాక్టర్ చెన్నారెడ్డిగారు హైదరాబాదులోని పీలుఖానాలో వైద్యవృత్తి చేయుచుండిరి. ఆయన వాగ్ధాటి, ఉత్సాహము, కార్యదీక్ష నాకు తెలియును. అందున రైతు సమస్యలను చేపట్టి చక్కగా నిర్వహించగలరన్న నమ్మకము నాకు కలిగెను. వారితో హెచ్చు పరిచయము చేసుకొన నారంభించితిని. శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు తమ మేనల్లుడి ఆర్థిక స్థితి కొద్దిపాటి దగుటచే ఆయన కష్టించి వైద్యవృత్తి చేసి డబ్బు సంపాదించవలెనన్న భావముతో నుండిరి. అయినను నేను చెన్నారెడ్డిగారిని జాతీయ ఆంధ్ర మహాసభ కార్యకలాపాలలో నిమగ్నుల చేసితిని.

శ్రీ చెన్నారెడ్డిగారిని రాజకీయాలలోకి లాగాలనే ఉద్దేశముతో వారికి అప్పటి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య రంగా, ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, కార్యదర్శులు ఓబులరెడ్డి, దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారలతో పరిచయం కలిగించాలని విజయవాడ తీసుకు వెళ్లితిని. మేము వెళ్ళేసరికి రంగాగారు అక్కడ లేరు. తిమ్మారెడ్డిగారు బందరు వెళ్లుతూ మా ఇద్దరిని కారులో వారి వెంట తీసుకు వెళ్లిరి. దారిలో తిమ్మారెడ్డిగారు చెన్నారెడ్డిగారికి రాజకీయాలను గూర్చి చెప్పసాగిరి. అక్కడి నుండి తిరిగి వచ్చిన తరువాత రెడ్డిగారు తమ వైద్య వృత్తికి స్వస్తి చెప్పి పీల్‌ఖానాలోని అద్దె ఇల్లు ఖాళీచేసి, వైద్య పరికరాలు మూలవేసి తమ పూర్తి కాలము ప్రజాహిత కార్యములలో వెచ్చింప సిద్ధమైరి. నిజాం వ్యతిరేక పోరాటములో ముందంజవేసి తమ సహజధోరణిలో కార్యకర్తల నాకర్షించుచు చురుకుగా ఉద్యమవ్యాప్తికి దోహదము చేసిరి. అంతకు ముందు తమ మేనల్లుడు రాజకీయాలలోకి రావలదన్న రంగారెడ్డిగారు కూడా బాగా ఆలోచించి ఉచితరీతిని ఆర్థిక సహాయము చేసి ఆదుకొనిరి.

పోరాటం ఆరంభంలో మేమంతా జైలుకు వెళ్లితిమి. చెన్నారెడ్డిగారు బూర్గుల రామకృష్ణారావు, రంగారెడ్డి గారలతో విడుదల కాగానే విజయవాడ వెళ్లి "హైదరాబాదు" పత్రిక నిర్వహణ ద్వారా ఉద్యమ వ్యాప్తికి కృషి చేసిరి.

డాక్టర్ చెన్నారెడ్డిగారు పోలీసు చర్య తరువాత కాంగ్రెసులో కిసాన్ మజ్దూర్ పక్షం స్థాపించి, రైతులలో కాంగ్రెసు ప్రచారము గావించిరి. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసులో చీలిక రాగా, స్వామి రామానంద తీర్థగారు రామకృష్ణారావు గ్రూపు కాంగ్రెసువారు జాగీర్దార్లు, దేశముఖుల ఏజెంట్లని ప్రచారము సలిపిరి. మేము సర్దార్ వల్లభాయి పటేలుగారితో సమావేశమై నేను, చెన్నారెడ్డిగారు మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారమని, స్వామివారి ప్రచారము యథార్థము కాదని చెప్పితిమి. ఆ రోజులలో చెన్నారెడ్డిగారు మా మధ్య చైతన్యశక్తిగా వ్యవహరించిరి. తెలంగాణా కాంగ్రెసులో వారిని ఒక గొప్ప శక్తిమంతుడుగా పరిగణించేవారు.

### కిసాన్ కాంగ్రెసు సమ్మేళనం

ఆచార్య రంగాగారి అఖిలభారత కిసాన్ కాంగ్రెసు సమ్మేళనం ఢిల్లీలో జరిగినప్పుడు మే మిద్దరము తెలంగాణా ప్రతినిధులుగా పాల్గొంటిమి. సమ్మేళనము పార్లమెంటు భవనములో జరిగినది. అప్పటి భారత ప్రధాని జవహరులాలు నెహ్రూ



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

దానిని ప్రారంభించిరి. మేము ఉర్దూ భాషలో మాట్లాడితిమి. ఉత్తర భారతీయ కవులు శ్రీ చెన్నారెడ్డిగారి వాగ్ధాటికి ముగ్ధులైరి.

వారు అనేక పర్యాయములు రాష్ట్ర మంత్రిమండలిలో మంత్రిగా, కేంద్రమునలో మంత్రిగా, ఉత్తరప్రదేశ్ గవర్నరుగా పనిచేసి నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినారు. తెలంగాణాకు కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీలో జరిగిన, జరుగుతున్న అన్యాయాలను జాతీయ దృక్పథములో పరిశీలించగలరని, శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న కాలములో ప్రవేశపెట్టిన ఇరువది సూత్రాల ప్రణాళికను సక్రమంగా అమలు చేయుటలో దోహదము చేయుగలరని ఆశించుచు భగవంతుడు వారికి ఆయురారోగ్యములు ప్రసాదించవలెనని కోరుచున్నాను.

శ్రీ చెన్నారెడ్డిగారు స్వయం నిర్మిత వ్యక్తులు. ఆయన చేయదలచిన కార్యమును కూలంకషముగా ఆలోచించి దాని లోటుపాటులు పరిశీలించిన పిదపనే దానిని చేపట్టి నిర్వహించే స్వభావము కలవారు. మంచి వక్తయే కాక, మంచి రచయిత కూడా. ఆయనకు విసుగు, విరామము లేకుండా పనిచేసే అలవాటు కలదు. ఆయన హృదయము ఎల్లప్పుడు కార్య దీక్షలో నిమగ్నమై యుండును. నా చిరమిత్రుడు, ఒకనాటి నా సహచరుడు, ఒక ఉత్తమ రాజకీయవేత్త అయిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సన్మానము సముజ్జ్వలముగా జరుగుచున్నందుకు నే నెంతయో సంతోషించుచున్నాను.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# కాకలుతీరిన కార్యసాధకుడు

**ఉమ్మెత్తల కేశవరావు**

---

డా. ఎం. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సందర్భములో వారిని ఆశీర్వదించుటకు, అభినందించుటకు పెద్దలు కమిటీగా ఏర్పడుటయు సంతోషించదగిన విషయము. చెన్నారెడ్డిగారు సాధకు డనుటలో సందేహములేదు. వారితో నా పరిచయము 35 సంవత్సరములది. వారు డాక్టరు డిగ్రీ పొందిన తర్వాత కొంతకాలము వరంగల్లు జిల్లా మహబూబాబాదు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టరుగా పనిచేసిరి. అటువిమ్మట ఉద్యోగమును వదులుకొని రాజకీయాలలో ప్రవేశించిరి. ఆ కాలములో ప్రభుత్వోద్యోగమును వదులుకోవడము సాహసోపేతమైన కార్యము. ఇది వారి చిత్తస్థైర్యమునకు నిదర్శనము.

ఆనాటి రాజకీయాలకు ఆంధ్ర మహాసభ వేదికగా ఉండేది. అది మితవాదుల చేతుల్లో ఉండేది. ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారలు అప్పటి ముఖ్యులు. వారి అండదండలతో చెన్నారెడ్డిగారు పనిచేస్తూ ఉండేవారు.

1947 జూన్ మాసములో హైదరాబాదు నగరమున ముషీరాబాద్‌లో స్టేటు కాంగ్రెసు మహాసభ జరిగినది. ఆ మహాసభ ఆహ్వాన సంఘమునకు డా. చెన్నారెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగా ఉండిరి. సభకు లక్షమంది ప్రేక్షకులు హాజరైరి. అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరరావు దేవ్ సభను ప్రారంభించుచూ ప్రజలను స్వాతంత్ర్యోన్ముఖులను గావించుటకై గంభీరోపన్యాసము చేసిరి. సభాధ్యక్షులు స్వామి రామానందతీర్థ. శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు స్వాతంత్ర్య సముపార్జనకై తీర్మానమును ప్రవేశపెట్టగా ఏకగ్రీవముగా ఆమోదించబడినది. ఈ మహాసభను జయప్రదము చేయుటలో చెన్నారెడ్డిగారు ముఖ్యపాత్ర వహించిరి. అప్పటినుంచే వారికి రాజకీయాలలో ప్రముఖ స్థానము లభించినదని చెప్పవచ్చు. నిజాం వ్యతిరేక పోరాటము ఉధృతము కావడానికి ఈ సభయే నాంది. ఆచార్య రంగా, ఆర్. ఆర్. దివాకర్ వంటి అగ్రనాయకులు ఈ సమావేశములో పాల్గొనుట ఒక విశేషము.

1952లో హైదరాబాదులో మొదటిసారి సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు డా. చెన్నారెడ్డిగారు తమ జన్మస్థాన నియోజక వర్గమునుంచి శాసనసభకు ఎన్నికై శ్రీ రామకృష్ణారావుగారి మంత్రివర్గములో రంగారెడ్డిగారితోపాటు మంత్రిగా నుండిరి.

నాకు కొండా వెంకటరంగారెడ్డిగారితో సన్నిహిత సంబంధము ఉండేది. ఆంధ్ర మహాసభ పర్యటనల సందర్భములో వారు, నేను అనేక పర్యాయములు కలిసి తిరిగినాము. వారు తమ మేనల్లుడు చెన్నారెడ్డిగారి మంచిని కోరుతూ తరచు మాట్లాడుచుండెడివారు. డా. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి అగుట సంతోషకరమైన విషయము. వీరికి రంగారెడ్డిగారి ఆశీర్వాద బలము ఉన్నదని నేను అనుకుంటూ ఉంటాను.

భారతదేశము కర్మభూమి. భోగభూమి కాదని గాంధిగారు స్పష్టముగా చెప్పియున్నారు. ఈ దేశము కర్మభూమి యని ఋషభుడను మహారాజు తన తపశ్చర్యద్వారా మొదట తెలుసుకున్నట్లు భాగవతమునందు కలదు. ఋషభునికి నూరుగురు కుమారులు. పెద్దకుమారుడు భరతుడు. అతడు పాలించిన దేశమును భారతదేశ మంటున్నాము. ఋషభుడు తన కుమారులకు చెప్పిన నీతియే భారతీయ సంస్కృతి అని నేను అనుకుంటున్నాను.

ఇట్టి పుణ్యభూమిలో జరిగే షష్టిపూర్తి ఉత్సవములు దేశసేవకులలో ఉత్సాహమును, సేవాభావమును కలిగించగలవని ఆశిస్తూ డా. చెన్నారెడ్డిగారికి నా శుభాకాంక్షలు అందజేయుచున్నాను.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# మీచేతిపని

విద్వాన్ విశ్వం

మూడుముక్క లైన నా డొక్క లైనది
తెలుగు లంద రొకట కలిసినారు
అంతమటుకె చాలదు ; అంతర్య మొక్క టై
మెలగవలయు నెట్టి కలత లేక.

తెలుగుబాస యున్న తెలుగువా డున్నను
పెరిమ వలయు, వాని పెంచవలయు ;
తెలుగులంద రొక్క బలగమై నిలిచిన
దేశమందు పేరు తెచ్చుకొంద్రు.

అది మీచేతనె కలదు ; అ
య్యది మీరే చేయువలయు నైకమత్యమున్
పదిలపడచేయు బాధ్యత
అది మీదే, ముఖ్యమంత్రి యైన కతమునన్.

అవని చేసి తెలుంగుల
కాపురమును నిలువబెట్టి కలకాల మ్మీ
దీపము వెలుగగ జేయుడు,
అపుడు తెలుగుల అదృష్టమన్నా చెన్నా !

చెన్నారెడ్డి వరేణ్యా !
మున్నెన్నడు విడని చిక్కు ముడి విప్పినచో
నిన్ను తలంతురు తెలుగులు
చిన్నా పెద్దా, సమస్త సీమలలోనన్.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారితో


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌గారితో



రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌తో

తాత్కాలిక రాష్ట్రపతి బి. డి. జట్టి గారితో





రాష్ట్రపతి సంజీవరెడ్డి గారితో

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



ఎడమ నుండి కుడికి: శ్రీమతి సంగం లక్ష్మీబాయి, ఎం.పి., శ్రీమతి సావిత్రి చెన్నారెడ్డి, శ్రీమతి ఇందిరా గాంధి, కుమారి పద్మా చెన్నారెడ్డి, డా. చెన్నారెడ్డి



ప్రముఖ సంఘసేవిక మదర్ థెరెసాతో

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# డాక్టర్ చెన్నారెడ్డిగారి రాజకీయ జీవితంలో మలుపులు

ఎం. ఎస్. రాజలింగం

---

భారత సంప్రదాయంలో గురుశిష్యులకున్న సంబంధమే నాయకుడికి, కార్యకర్తకి ఉంది. అంతేగాక కార్యకర్త ఆరాధించిన నాయకునియొక్క ప్రభావం అతని దైనందిన జీవనంలో ప్రతిబింబించడం మనం చూస్తూనే ఉంటాం. శిష్యుడు గురువు పేరు చెప్పుకొని గర్వించినట్లే, కార్యకర్త తను ఎన్నుకున్న నాయకుని పేరు చెప్పుకొని గర్వించడం సహజం. పండిట్‌జీ గాంధీజీ నాయకత్వాన్ని, సంజీవరెడ్డి ఆంధ్రకేసరి నాయకత్వాన్ని చెప్పుకొని గర్వపడ్డం మనం చూస్తాం. కానీ, చెన్నారెడ్డిగారి నాయకుడు ఎవరు అనే ప్రశ్న వచ్చినప్పుడు దానికి సమాధానం తేలికగా దొరకడం కష్టం. పరిస్థితులను బట్టి మనం ఊహించడం మాత్రమే జరుగుతుంది. చెన్నారెడ్డిగారు రైతు కుటుంబానికి చెందినవారు. కిసాన్ ఉద్యమాలను తమవిగా చేసుకున్నారు. ఆచార్య రంగాగారు కిసాన్ ఉద్యమ నాయకుడే. ఈ సామీప్యమువల్ల వీ రిరువురు కొంత ఏకోన్ముఖంగా పనిచేయుడం జరిగింది. అంతమాత్రంతో ఆచార్య రంగాగారిని చెన్నారెడ్డిగారు తమ నాయకులుగా ఎన్నుకున్నారని చెప్పే వీలులేదు. కానీ, ఆచార్య రంగాగారి ప్రభావం చెన్నారెడ్డిగారిపై చాలావరకు పడిందని చెప్పినా సత్యదూరము కాదు. ఈవిధంగా ప్రభావితమైన చెన్నారెడ్డిగారి నాయకత్వం ఆంధ్రోద్యమము నుండి తెలంగాణా ఉద్యమం వరకు అనేక మలుపులు తీసుకుని ముందంజ వేస్తూ వచ్చింది. ఈ ముఖ్యమైన మలుపులను గూర్చి వ్రాయుడమే ఈ వ్యాసము యొక్క ముఖ్య ఉద్దేశము.

**నిజాం ఆంధ్రోద్యమమే చెన్నారెడ్డిగారి నాయకత్వానికి నాంది**

1921 లో పూనా మహిళా విశ్వవిద్యాలయ స్థాపకుడైన కర్వే అధ్యక్షతలో సంఘ సంస్కరణ మహాసభ ఒకటి జరిగింది. ఆ మహాసభలో జరిగిన చర్చలు కేవలం మరాఠీ భాషలో ఉండిపోయాయి. ఆ సందర్భంలో సుప్రసిద్ధ న్యాయవాదియైన అలంపల్లి వెంకటరామారావుగారు ఒక తీర్మానంపై తెలుగులో ఉపన్యసించగా మహారాష్ట్రులు దానిని వినక గేలి చేశారు. దానికి నిరసనగా ఆంధ్రులంతా ఆ సభనుంచి వెడలిపోయారు. అదేరోజు—అంటే 12 నవంబరు 1921 న ఆంధ్ర జనసంఘం 11 మంది ఆంధ్రులతో ప్రారంభ మయింది. ఆ తరువాత ఆ సభ్యులు కొండా వెంకటరంగారెడ్డిగారి అధ్యక్షతన ఒక సభ జరిపి నియమావళి అంగీకరించి, కార్యనిర్వాహకవర్గం ఒకటి ఏర్పాటు చేశారు. గ్రంథాలయోద్యమంతో ప్రారంభ మయి, వెట్టి చాకిరి నిర్మూలనకై ఆందోళన చేస్తూ, క్రమేణా సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షతన 1930 లో మొదటి ఆంధ్ర మహాసభ జరిగింది. ఆ తరువాయి బూర్గుల రామకృష్ణారావుగారు, పులిజాల వెంకటరంగారావుగారు, మాడపాటి హనుమంతరావుగారు, కొండా వెంకటరంగారెడ్డిగారు, మాదిరాజు రామకోటేశ్వరరావుగారు లాంటి ప్రభృతుల అధ్యక్షతలో ఆంధ్రోద్యమము రాజకీయంగా క్రమవికాసం చెందింది. ఆనాటి ఆంధ్ర మహాసభల ఉద్యమం ఉద్దేశం నిజాం రాజ్యంలో ఉన్న తెలుగు జిల్లాలను మదరాసు ప్రాంతంలోని ఆంధ్ర జిల్లాలతో కలిపివేయాలని అన్నట్లు ప్రభుత్వం భావించి, ఆ విషయాన్ని మాడపాటి హనుమంతరావుగారితో చెప్పి, వారిని ప్రభుత్వం మందలించింది. అంటే, ఆంధ్రోద్యమము విశాలాంధ్రకు దారి తీస్తుందనే భావన నిజాం ప్రభుత్వం ఊహించలేకపోలేదన్నమాట. ఆంధ్ర నాయకులు, కార్యకర్తలు కూడా దీనిని గుర్తించలేదనడం వాస్తవానికి దూరమవుతుంది. శ్రీ చెన్నారెడ్డిగారు కూడా ఏదో ఒక దశలో దీనిని పసికట్టే ఉంటారు. కానీ, వారు దానికి వ్యతిరేకంగా ప్రారంభ దశలలో ఎప్పుడు కూడా అడ్డు వచ్చినట్లు చారిత్రకంగా కానరాదు. పైగా ఈ మితవాదులైన ఆంధ్ర మహాసభ పరంపరల అధ్యక్షులతో వారు చేయి కలిపి వారి నాయకత్వాన్ని బలపరచుకునే యత్నం చేసినట్లుగా కనిపిస్తుంది. మితవాద నాయకత్వం మేధావులతోను, మధ్య తరగతి వారితోను ఉన్న కారణంగా కిసాన్ ఉద్యమ నాయకుడైన చెన్నారెడ్డి



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

గారికి తమ ప్రోత్సాహమిచ్చి వారి కెంతేని తోడ్పడ్డారు. ఆంధ్ర మహాసభ యొక్క ప్రాథమిక దశ అంతా చెన్నారెడ్డిగారి నాయకత్వానికి నాందిగా ఉండిపోయిందని చెప్పవచ్చు.

## ఆంధ్ర జాతీయ పక్షం—ఆంధ్ర మహాసభ నాయకత్వం

అయితే, మితవాద నాయకత్వం ఆంధ్ర మహాసభలోని జాతీయ యువకులను ఆకర్షించలేక పోయింది. కారణాంతరాలవల్ల రావి నారాయణరెడ్డిగారు కమ్యూనిస్టు కావడంతో జాతీయ యువకులకు నూతన నాయకత్వం అవసరమయింది. మితవాద నాయకుల ధోరణివల్ల అనేకమంది యువకులు కమ్యూనిస్టులు కాసాగారు. దానికి ముఖ్య కారణం—యువకులను ఆకర్షించగలిగిన పాలసీ ప్రోగ్రాములు కమ్యూనిస్టులకు ఉండడమే. అట్టి విధానము జాతీయ యువకులకు కూడా ఉండేటంత వరకు ఆంధ్ర మహాసభ నాయకత్వం నిలవదని శ్రీ కోదాటి నారాయణరావుగారు ఘంటాపథంగా చెప్పారు. మందుముల రామచంద్రరావుగారు దీనిని బలపరుస్తూ వచ్చారు. పర్యవసానంగా గాంధేయ ఆశయాలపై జాతీయ ఉద్యమాన్ని నిర్మించి పరపీడనారహితమైన సమాజాన్ని నెలకొల్పుటకు ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఆంధ్ర జాతీయ పక్షం మందుముల రామచంద్రరావుగారి కార్యదర్శిత్వంలో 1944–45 లో ఏర్పాటయింది. శ్రీ చెన్నారెడ్డిగారు కూడా ఈ ఆంధ్ర జాతీయ పక్షంలో సభ్యులుగా ఉన్నారు. కార్యక్రమాన్ని చేబూనారు. జాతీయ యువకులకు జాతీయ పక్షము ఆలవాలమైంది. మితవాద నాయకత్వం ఆంధ్ర మహాసభలో కార్యాచరణకై వీరిపై ఆధారపడవలసి వచ్చింది. ఆంధ్ర జాతీయ పక్ష సభ్యులతో వారి కార్యక్రమాలను ఆంధ్ర మహాసభ ద్వారా ప్రవేశపెట్టి సంస్థకు కొంత ప్రాణం పోశారు. మితవాద నాయకత్వం తమలో అధ్యక్ష లెవరు ఎన్నికయినా కార్యదర్శిత్వం జాతీయపక్షం పేర్కొన్నవారికి యిస్తామన్నారు. పర్యవసానంగా ఆంధ్ర జాతీయ పక్షం తరఫున ఒక దశలో మందుముల రామచంద్రరావుగారు, డా. చెన్నారెడ్డిగారు ఆంధ్ర మహాసభ కార్యదర్శులుగా నియమితు లయ్యారు. ఈవిధంగా చెన్నారెడ్డిగారు ఆంధ్ర మహాసభ నాయకత్వం స్వీకరించడం జరిగింది.

## భువనగిరి ఆంధ్ర మహాసభ—చెన్నారెడ్డిగారి జాతీయ నాయకత్వం

కమ్యూనిస్టులు ధర్మవరం మహాసభ నుంచి అవలంబించుచున్న విధానం ఆంధ్ర మహాసభ జాతీయ తత్వాన్ని పెంచుటకన్న కమ్యూనిస్టు పార్టీ ప్రాముఖ్యతకై ఎక్కువ తోడ్పడుతూ వచ్చింది. దీనిని ఆంధ్ర మహాసభలోని మితవాదులు, ఆంధ్ర జాతీయ పక్ష సభ్యులు గర్హించారు. కమ్యూనిస్టులనూ, వారి నిజ స్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని ఇరువురూ ఎదురుచూస్తూ వచ్చారు. 1944 లో పదకొండవ ఆంధ్ర మహాసభ భువనగిరిలో జరుపవలెనని నిర్ణయం జరిగింది. ఆచారం ప్రకారం మహాసభకు ముందే స్థాయీ సంఘ ఎన్నికలు జరుగవలసి ఉండెను. ఈ సందర్భంలో మితవాదులు తాము జాతీయ వాదులైనను ఆంధ్ర మహాసభ వారమని చెప్పుకోవడం ప్రారంభించారు. రావి నారాయణరెడ్డిగారి నాయకత్వంలో వున్న ఆంధ్ర మహాసభ సభ్యులు తమ అనుబంధము కమ్యూనిస్టు పార్టీతో లేదని గట్టిగా చెప్పజాలలేదు. ఆంధ్ర జాతీయ పక్షమువారు ఆంధ్ర మహాసభ ఆశయాలు భారత జాతీయ కాంగ్రెసు ఆశయాలు ఒకటే కాన తాము, సంస్థ వేరైనా, కాంగ్రెసువాదుల మని అప్పుడప్పుడే చెప్ప ప్రారంభించారు. డా. చెన్నారెడ్డిగారు, మందుముల రామచంద్రరావుగారు ఆంధ్ర జాతీయ పక్ష సభ్యులుగా ఉండి కమ్యూనిస్టులను ఎదుర్కొన నిశ్చయించారు. మితవాదుల రాజకీయాలను, శక్తిని ప్రశ్నించే దశకు వారు ఉద్యమాన్ని తెచ్చారు. ఆంధ్ర మహాసభ స్థాయీ సంఘ ఎన్నికలలో ఆంధ్ర జాతీయ పక్ష సభ్యులు తటస్థ విధానాన్ని అవలంబించారు. ఈ సందర్భంలో జాతీయ పక్ష తాటస్థ్య వివరణ చేస్తూ వారు, రామచంద్రరావుగారు కలిసి యిచ్చిన స్టేటుమెంటులోని కొన్ని భాగాల నిచ్చట పొందుపరుస్తున్నాను :

“వీరి ఉద్దేశములు (కమ్యూనిస్టు పార్టీ), ఈ పోకడలు ధర్మవరానంతర మహాసభల ఎన్నికలలోనే బయట పడినవి. కాని, ఆంధ్ర మహాసభలో పనిచేయుచున్న పెద్దలును, జాతీయవాదులైన మేమును (చెన్నారెడ్డిగారితో కలుపుకొని) కమ్యూనిస్టుల ఈ వైఖరిని లక్ష్యపెట్టక అన్ని పక్షములతో సామరస్యము, సమన్వయ మార్గమే అవలంబించవలెననియు, ఆంధ్రోద్యమము అందరికిని అవిభాజ్యమైన సమష్టి కుటుంబముగా మేము ఎన్ని ఒడుదుడుకులు కనిపించినను, సమానభావముతో పనిచేసితిమి. కాని, ధర్మవరము మహాసభానంతరము కమ్యూనిస్టులు అవలంబించుచున్న విధానములు, పద్ధతులు వా రేమాత్రము సహాయపడక పోగా తమ పార్టీ ప్రాముఖ్యమునకును, పార్టీ ఆశయములకు ఆంధ్రోద్యమంలో


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ప్రధాన స్థానము ఆక్రమింప చేయుటకును, తమ పార్టీ ఆధిక్యతను మాత్రము వీరు తమ దృష్టిపథములో నుంచుకొనిరి. మార్పు సంస్థ అయిన ఆంధ్ర మహాసభ పేరుప్రతిష్ఠలే వీరికి ప్రధానమైనవి. వీరి భక్తి విశ్వాసములు కమ్యూనిస్టు సంస్థలో జతపడినవి. కాని, ఆంధ్ర మహాసభతో పూర్తిగా అంతరించిన వనుట అతిశయోక్తి కాదు.''

ఈవిధంగా చెన్నారెడ్డిగారు కమ్యూనిస్టులు ఆంధ్ర మహాసభలో లేవదీసిన తిరుగుబాటును ఖండించి ఎదిరించారు. అంతేకాక, ప్రప్రథమంగా ఇదే స్టేటుమెంటులో డాక్టరుగారు ''మా కమ్యూనిస్టు మిత్రుడు మే మధికారలోలురము కామని గ్రహించవలెను. మా కమ్యూనిస్టు సోదరుడు మా ఉద్దేశములు ఫలవంతము లైనవని ఆక్షేపించిన ఆక్షేపణలోని సత్యాసత్యమును దేశీయులకు స్పష్టపరచుటకు మేము తటస్థ విధానమును అవలంబించితి''మని వారు స్పష్టీకరించారు. ఈ ఘట్టము వారిని హైదరాబాదులో జాతీయ నాయకులుగా చేసింది. మరొక విధంగా చెప్పాలంటే ఈ ఘట్టంతో వారిని ఆంధ్రలోకం జాతీయ నాయకులుగా పరిగణించింది.

## రామకృష్ణరావుగారి ప్రభుత్వం—చెన్నారెడ్డిగారి తెలంగాణా నాయకత్వం

1952 లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చింది. రామకృష్ణరావుగారి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. జాతీయ నాయకత్వ స్థాయి పొందిన చెన్నారెడ్డిగారు రామకృష్ణరావుగారి మంత్రివర్గంలో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించారు. కాని, ఆనాటి సంఘటనలు చూస్తే శ్రీ చెన్నారెడ్డిగారిపై రామకృష్ణరావుగారు, రంగారెడ్డిగార్ల ప్రభావం కన్న అన్నారావు జ్ఞానముఖి, భగవంతరావు గాడే, విరూపాక్షప్పగార్ల యొక్క ప్రభావము శ్రీ చెన్నారెడ్డిగారి దైనందిన రాజకీయాలలో ఎక్కువగా పడ్డట్టు కనిపిస్తుంది. అందుకు రామకృష్ణరావు వర్గీయులు రామకృష్ణరావుగారిలో విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి వారి బలాన్ని ఋజువు చేయవలసి వచ్చింది. ఈ పరిస్థితికి దారితీసిన విషయాలు ఏవి అయినా ఈ చీలిక హైదరాబాదు రాజకీయాలలో ఊహించని అనైక్యతను శ్రీ రామకృష్ణరావు, చెన్నారెడ్డిగార్ల మధ్యలో తీసుక వచ్చింది. ఈ ఘట్టం చెన్నారెడ్డిగారిని 1956 లో తలెత్తిన తెలంగాణా ఉద్యమానికి ఏకైక నాయకుడుగా నిర్దేశించింది.

భాషాప్రయుక్త రాష్ట్రాలకు కాంగ్రెసు మొదటి నుంచి అంకితమయింది. పైగా, హైదరాబాదు సమస్య యు. ఎన్. ఓ. లో అనేక చిక్కులను కలుగజేస్తూ వచ్చింది. పోలీసు యాక్షన్ జరిగిన తర్వాత కూడా హైదరాబాదులోని జాతీయ వ్యతిరేక శక్తులు కొన్ని సక్రమంగా వ్యవహరించలేదు. వీటన్నిటియొక్క ప్రభావం విశాలాంధ్ర ఉద్యమంపై పడి దానిని మరింత తీవ్రతరం చేసింది. జాతీయ ముస్లిములు కూడా విశాలాంధ్రని కోరసాగారు. కాంగ్రెసు హైకమాండు కూడా దీనిని ఉద్దేశించింది. శ్రీ రామకృష్ణరావుగారు విశాలాంధ్రకు అనుకూలంగా ఉన్నా, చాలాకాలం వారు ఏదీ తేల్చి చెప్పలేదు. చెన్నారెడ్డిగారు చిన్నచిన్న రాష్ట్రాలు ఉండడం మంచిదని వాదించసాగారు. ఈవిధంగా సైద్ధాంతికంగా కూడా రామకృష్ణరావుగారు, చెన్నారెడ్డిగారు విడిపోవడం తటస్థించింది.

తెలంగాణా ప్రాంతీయులకు చెన్నారెడ్డిగారే ప్రాతినిధ్యము వహించి తగు పరిష్కారము చూపగలరనే విశ్వాసం కాంగ్రెసు హైకమాండు వారికి కలిగింది. ఈవిధంగా చెన్నారెడ్డిగారు తెలంగాణాకు నాయకుడుగా ఉండి తెలంగాణా ప్రాంతీయ హక్కుల రక్షణకై కె. వి. రంగారెడ్డిగారితోపాటు కేంద్రంతో వ్యవహరించే దశకు వచ్చారు. ఈ పరిస్థితులలో విశాలాంధ్ర ప్రకటన జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ అవతరణ—విశాలాంధ్ర నాయకత్వం

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం రిపోర్టుపై ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయ నిశ్చయమైంది. కాని, ఎవరి నాయకత్వంలో అనేది యింకా సమస్యగానే ఉండిపోయింది. రామకృష్ణరావుగారు తోటి కార్యకర్తలు ఎంత చెప్పినా వినక ఏకగ్రీవంగా కోరుకుంటే తప్ప తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాదలచుకోలేదని ప్రకటించారు. ఈ అవకాశాన్ని తీసుకుని చెన్నారెడ్డిగారు రామకృష్ణరావుగారి ముఖ్యమంత్రిత్వానికి అంగీకరించలేదు. తెలంగాణా వ్యక్తులు, వారి సాధన సంపత్తి ఆంధ్ర ప్రాంతం వారికి తెలియదు. కాబట్టి రామకృష్ణరావుగారి నాయకత్వం ఒక్క 6 నెలల వరకయినా అంగీకరించాల్సిందని మేము ఆంధ్ర నాయకులను కోరాము. శ్రీ కళా వెంకట్రావుగారు నా సూచనను మన్నించారు. తెలంగాణా నిజస్వరూపం, వారు ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలు, స్థానిక నాయకత్వంతో పరిచయంవల్ల తెలంగాణా బాగోగులు తెలుస్తాయని వారు కూడా



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

అంగీకరించారు. సంజీవరెడ్డిగారు కూడా దీనికి సుముఖత చూపినట్లు లేకపోయినా విముఖంగా లేరని వెంకట్రావుగారు నాతో అన్నారు. ఈలా జరిగివుంటే తెలంగాణా సమస్యలు క్లిష్టతరం అయ్యేవి కావేమో! కాని, ఇందుకు చెన్నారెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాలేదు. ఏమైనా, ఈ గొడవలో తెలంగాణా ప్రాంతీయులు ముఖ్యమంత్రి పదవిని కోల్పోయినట్లు పలువురు భావించారు. కాని, చెన్నారెడ్డిగారి కిది విశాలాంధ్ర నాయకత్వంతో సంబంధాలను ఏర్పరచి ఆంధ్రప్రదేశ్ నాయకత్వాన్ని తెచ్చిపెట్టినదని అనుటలో నా కేమాత్రమూ సందియము లేదు.

## తెలంగాణా సమస్యలో చెన్నారెడ్డిగారి బలం


సంజీవరెడ్డిగారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అటు కేంద్రము, ఇటు చెన్నారెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పరచినందుకు తెలంగాణా వాసుల హక్కులు, అభివృద్ధి ప్రణాళికలు, సర్వీసెస్ దెబ్బతినలేదని, దెబ్బతినకుండా చూశామని నచ్చచెప్పవలసి వచ్చింది. దానికి భిన్నంగా తెలంగాణా ప్రాంతీయ కమిటీ తెలంగాణా భావన పక్షాలతో ఏర్పడింది. శ్రీ రంగారెడ్డిగారు, చెన్నారెడ్డిగారు తెలంగాణా హక్కుల రక్షణ ధురీణత్వం పొందిన వారైనారు. ఇదే భావన మేధావులలో ప్రజాసామాన్యంలో ఏర్పడి పోయింది. చెన్నారెడ్డిగారి కిది నాటికీ, నేటికీ తీరని బలంగా ఉండిపోయింది. తెలంగాణా రీజనల్ కమిటీ ఉండటంవల్ల నష్టం ఉందని, దానివల్ల ప్రజలు నేరుగా ప్రభుత్వంతో పోరాడే బదులు వారి న్యాయమైన కోర్కెల పరిష్కారానికి రీజనల్ కమిటీ వైపు చూస్తారని, ఆ కమిటీ కున్న పరిధిలో మన మేమీ చేయలేక పోతామని వాదించిన వారిలో నేను, కోదాటి నారాయణరావుగారు ఉన్నాము. తెలంగాణా సర్వీసెస్ సమస్యలను తెలంగాణా రీజనల్ కమిటీని సంప్రదించి ఒక హైకోర్టు జడ్జికి, ఇద్దరు రిటైర్డు చీఫ్ సెక్రటరీలతో కూడిన హైపవర్ బాడీని వేయాలని కోరింది. కాని, అది ప్రభుత్వం అమలు చేయలేదు. ఇదే తెలంగాణా సర్వీసెస్‌కి అన్యాయం జరగలేదని భావన ఉన్నట్లయితే హైపవర్ బాడీని వేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకంజ వేసేది కాదు. తెలంగాణా సర్వీసెస్‌ని గూర్చి ఆలోచించేందుకై రీజనల్ కమిటీ శ్రీ అచ్యుతరెడ్డి, డా. ఎం. చెన్నారెడ్డి, శ్రీ ఎం. ఎస్. రాజలింగం, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ గోపాలరావు ఎక్‌బోటే, శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారలతో కూడిన కమిటీ వేసింది. చీఫ్ సెక్రటరీతో చర్చించి వివరాలు సేకరించడానికి నాకు సంపూర్ణ అధికారం ఇచ్చింది. రీజనల్ కమిటీ తరఫున ఇచ్చిన ఈ అధికారాన్ని ఉపయోగించి సర్వీసెస్ విషయంలో అవసరమైన ఫోగట్టా వివరాలు నేను సేకరించాను. ఆ సేకరణ సామగ్రిపైననే ఈ రీజనల్ కమిటీ సర్వీసెస్ రిపోర్టు వ్రాయడం, హైపవర్ బాడీ ఏర్పాట్లకు సిఫారస్ చేయడం జరిగింది. ఈ యత్నంలో తెలంగాణాలో విశాలాంధ్రవాదు లనుకునేవారలతో, ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికై తెలంగాణా సర్వీసెస్‌ను చాలావరకు బలి ఇచ్చారనే అభిప్రాయం నాలో నాటుకుపోయింది. ఆ విషయంలో నేను స్పష్టంగా చేసిన చర్యలవల్ల ఆంధ్ర నాయకులకు కొంత అసంతృప్తి కలిగింది. అదే నా రాజకీయ జీవనానికి తాత్కాలికంగా నైనా అడ్డు తగిలిందని చెప్పవచ్చు. ఏమైనా డా. చెన్నారెడ్డిగారు, మేము అందరము ఏకోన్ముఖంగా తెలంగాణా సర్వీసెస్ పట్ల చేయగలిగింది చేశాము. డాక్టరుగారి కది ఎంత తృప్తి నిచ్చిందో నాకు తెలియదు. కాని, నావరకు నేను ఆ విషయంలో ఇప్పటివరకు బాధపడుతూనే ఉన్నాను. అయితే, డాక్టరుగారి డైనమిజం తెలంగాణా ఆర్థికాభివృద్ధికి ఎంతవ తోడ్పడ్డది. సర్వీసెసేతర రిపోర్టులు తెలంగాణా అభివృద్ధిపైన ప్రభుత్వం ఇచ్చిన వైట్ పేపరు దీనికి తార్కాణం. సర్వీసెస్ విషయంలో డాక్టరుగారిని ఎక్కువగా అని లాభంలేదు. ఆ రోజులలో అంతకన్న వారు చేయగలిగింది కూడా లేదు. ఎందుకంటే— కంటె నేను చెప్పినట్లు భారత ప్రభుత్వం ఎ. టి. ఎ. ఫార్ములాని అంగీకరించింది. ఇది చీఫ్ సెక్రటరీల కాన్ఫరెన్సులో ఇంటిగ్రేషన్ ఆఫ్ సర్వీసెస్ విషయంలో ఏకగ్రీవంగా ఆమోదించి జారీచేసిన 5, 6, 7 సర్క్యులర్‌లకు భిన్నంగా ఉంది. తెలంగాణా రీజనల్ కమిటీ ఆందోళనవల్ల భారత ప్రభుత్వం ఎ. టి. ఎ. ఫార్ములాని వెనుకాడుతూ నైనా అంగీకరించామని అన్నారు. ఈ దశలో డాక్టరుగారు మంత్రిత్వం వదులుకొని బయటికి వచ్చి ఆందోళన చేయడం తప్ప వారికి చేయగలిగిం దేమీ కనిపించలేదు. ఆంధ్రా సర్వీసెస్‌కు కూడా కొంత అన్యాయం జరిగిందని ఇదే సందర్భంలో కొందరు బాధ్యతగలవారు అనడం జరిగింది. ఆ మాట నిజమైనా అది తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని సమర్థించేందుకు పనికిరాదు. దానికి పరిష్కారమార్గం వేరే చూడాలి. క్లుప్తంగా చెప్పాలంటే—డాక్టరుగారు, రంగారెడ్డిగారు లేకపోతే తెలంగాణా పట్ల అంత ప్రభావయుతంగా మాట్లాడేవారు ఎవరూ ఉండేవారు కాదేమో అనిపిస్తుంది. వారిద్దరి పుట్టుక, గ్రామాలలో వారికి కల పట్టు, రాజ్యాంగంలో క్రమేణా వారికి కలిగిన రాజకీయ అధికారము ఇందుకు ఎక్కువగా పనికివచ్చినాయి. ఆనాటి హోం మినిష్టరు పంత్‌గారు తెలంగాణా సర్వీసెస్ పట్ల జరుగుతున్న అన్యాయమును గూర్చి నేను వారితో మాట్లాడినప్పుడు, వారికి ఒప్పుకోక


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

తప్పించినవాడు. అలాగే కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ కూడా. ఆ కారణంగా ఈ విషయం శ్రీమతి ఇందిరా గాంధీకి కూడా వారిద్దరి ఆదేశం ప్రకారం నేను విన్నవించడం జరిగింది. పర్యవసానంగా సంజీవరెడ్డిగారితో పంత్‌గారు సంప్రదించి తెలంగాణా సర్వీసెస్‌కి సంబంధించిన విషయాలు ఏమైనా రంగారెడ్డిగారికి తెలియకుండా చేయవద్దని ఒక ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటు చాలా ఫలవంతమయింది. ఏమి జరిగినా తెలంగాణా సర్వీసెస్‌కు జరిగిన కొద్దిపాటి మేలు డా. చెన్నారెడ్డి, శ్రీ కె. వి. రంగారెడ్డిగార్ల యొక్క నేతృత్వం వల్లనే అని చెప్పిన చాలును. ఈ తెలంగాణా సమస్యా పరిష్కారము డా. చెన్నారెడ్డిగారికి భారత ప్రభుత్వ నాయకత్వంతో మరింత సన్నిహితత్వం తెచ్చి, వారిని భారత నాయకులలో ఒక తప్పనిసరి వ్యక్తిగా పరిగణింప జేసింది.

## క్రమవికాసం చెందిన నాయకత్వం

చెన్నారెడ్డిగారి నాయకత్వం క్రమవికాసం చెందిన నాయకత్వం. ఆంధ్ర మహాసభలో వారి జీవనం వారి నాయకత్వానికి అంకురార్పణ చేసింది. ఆంధ్ర జాతీయ పక్ష నిర్మాణము, దానిలో వారి పాత్ర వారిని ఆంధ్ర మహాసభ నాయకులుగా చేసింది. భువనగిరి మహాసభలో వారు కమ్యూనిస్టులను ఎదిరించి జాతీయ పక్ష తాటస్థ్య విధానాన్ని బలపరచి నందువల్ల వారికి జాతీయ నాయకత్వం లభించింది. శ్రీ రామకృష్ణారావుగారి ప్రభుత్వంలో వారికి మంత్రిగా వచ్చిన అవకాశం రాష్ట్రస్థాయిలో అధికారయుతమైన రాజకీయ నాయకత్వాన్ని వారికి ప్రసాదించింది. తెలంగాణా సమస్య, తెలంగాణా ప్రజా సమితి ఉద్యమం వారి నాయకత్వానికి ఎల్లప్పుడు ప్రాణంపోసి సంజీవినిగా పనిచేసి మరువరాని భారత నాయకులలో వారిని ఒకరినిగా చేసింది. ఈలాంటి దశలో వారి షష్ట్యబ్దపూర్తి ఉత్సవాలు జరుగుతున్నాయి. అదీ, వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు. కాన, ఆంధ్రప్రదేశ్ ప్రజలు వారిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇరు ప్రాంతాల వారికీ వారి వారి సమస్య లున్నాయి. ఆ సమస్యలు ఆంధ్ర ప్రదేశ్ ఉనికికి, గౌరవ ప్రతిష్ఠలకు దెబ్బరాకుండా తెలంగాణా ప్రజల యిబ్బందులను, అవసరాలను గుర్తుంచుకొని డాక్టరుగారు పరిష్కరిస్తారని ఆశిస్తూ, వారి కా శక్తి భగవంతుడు ఇవ్వాలని కోరడం తోటి కార్యకర్తలకు న్యాయసమ్మత మవుతుంది; ధర్మబద్ధ మవుతుంది.





CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# ఉక్కు మనిషి

పైడిపాటి సుబ్బరామశాస్త్రి

సురలయందును, మఱియు, భూసురులయందు
భక్తితాత్పర్య విలసిత ప్రథితగుణుడు
మఱ్ఱి వంశాబ్ధిసోముండు మాన్యు డతడు
'చెన్నరెడ్డి' కి శుభము నాసింతు నెపుడు

రాజకీయమ్ములందున రాటు తేలి
రాష్ట్రమందున, మఱి, పరరాష్ట్రమందు
కేంద్రమందున పదవిని కీర్తిగాంచె
చెప్ప నేటికి ! శక్తికి చిహ్న మతడు.

నే డతడు ముఖ్యమంత్రి వినీతు డగుచు
సర్వకార్యమ్ములందున చతురు డగుచు
నాంధ్రదేశమ్ము నేలు విఖ్యాతముగను
అతని కాశిష మగుగాత ! అనవరతము.

అతడు సంకల్పబలుడు, సమైక్యమునకు
పాటుపడు నేడు నాంధ్రప్రపంచమందు
ప్రజల నాయకుడై మంచి ప్రాభవమ్ము
గాంచు నతనికి శుభములు కలుగుగాత !

అతని షష్టిపూర్తి యానందదాయిని
ఉక్కుమనిసి యగుచు నుండుగాత
నూఱువేండ్లు, తల్లి నోముల పంటగా
చెన్నుమీఱి, మిగుల, చెన్నరెడ్డి !



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# పట్టువిడువని విక్రమార్కుడు

సురవరం వెంకటరెడ్డి

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిగారితో నాకు 1934 జూలై నెలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో పరిచయం ఏర్పడినది. ఇద్దరము ఆకర్షితులమైనాము. నేను మొదట ఎక్కువ సుముఖత చూపలేదు. కాని, చెన్నారెడ్డిగారు మాత్రము నన్ను ఏకైక అంతరంగిక మిత్రునిగా చేసికొనువరకు పట్టు విడువలేదు. ఇప్పటికిని మమ్ముల నిద్దరిని ఎరిగినవారు మాత్రము అదే భావము కలిగి యున్నారు. మా మైత్రిలో మరువరాని ఒకానొక సంఘటన ఆసక్తిదాయకమైనది. ఏలనో, మా ఇద్దరిలో అభిప్రాయభేదము వచ్చినది. 1935 నవంబరులో మాటలాడుట మానుకున్నాము. కండ్లతో ఆప్యాయత చూపుకొన్నాము. గొంతులు మూగవోయినవి. హృదయములు ఆరాటపడినవి. పంతములు మాత్రము తగ్గలేదు. ఒకరోజు ఇంటర్మీడియట్ పరీక్షల తరువాత నేను 'ఏ హాస్టల్' ముందు లాన్‌లో కూర్చుని యుంటిని. రెడ్డిగారు వచ్చి నాకు అతి సమీపములో కూర్చొనిరి. కొంత మౌనము తరువాత తన వివాహ శుభలేఖ నా ముందు పెట్టి తప్పకుండా రావలె ననిరి. నాకు తెలిసినంత వరకు వారి పట్టువిడుపు ఇదే మొదటిది. రెండవది రాజకీయపరమైన తెలంగాణా ఉద్యమము. ఒకటి మిత్ర ద్వయము మేలు కొరకు; రెండవది యావదాంధ్రుల శ్రేయస్సు కొరకు. రెండూ దైవ ప్రేరితములు. వారి వివాహ శుభ సమయమునకు నేను హాజరు కాలేదు. కారణము కాకతాళీయముగా అదే లగ్నమునకు ముహూర్తమునకు నా వివాహము కూడా నిశ్చయింపబడుట. ఇద్దరము శుభాకాంక్షలు మాత్రము అందించుకున్నాము.

విద్యార్థులుగా ఉన్నప్పుడు రెడ్డిగారును నేనును తెలంగాణా ఆంధ్రమహాసభయొక్క వార్షికసభలకు ప్రతినిధులుగా తప్పకుండా వెళ్లేవారము. రెడ్డిగారు మాత్రము నన్ను అధిగమించి ఆ రాజకీయ పార్టీలోనికి లోతుగా చొచ్చుకొని పోయిరి. వైద్యవృత్తిని కొద్ది కాలములోనే వారికి ఉద్యోగ విరమణ, మరియు కాకతీయ క్లినిక్ పేరుతో శాలిబండ మరియు ఫీల్‌ఖానాలో ఆస్పత్రులు నెలకొల్పుట.

ఇక్కడ మరియొక ఆసక్తిదాయకమైన విషయము జరిగినది. ఉద్యోగ విరమణ తర్వాత వారికి రావలసిన మూడు నెలల జీతం విషయంలో 1946 డి. ఎం. ఎస్. ఆఫీసు వారితో పేచి కలిగినది. ఒకరోజు నా తావునకు పరుగున వచ్చి "డాక్టరుసాబ్! నేను నిన్నటి రోజున డి. ఎం. ఎస్. ముఖము మీదనే దులిపి వచ్చితిని" అన్నారు. "నా జీతం బకాయి నేను మంత్రి పదవి అలంకరించిన తరువాతనే తీసుకుంటా నంటిని" అని ఆత్మవిశ్వాసముతో పలికిరి. ఇచ్చట ఇంకొక సంఘటన గురించి ముచ్చటించవలసి యున్నది. నా జాతకమును మైసూరు ఆస్థాన జ్యోతిష్కుడు ఒకరు వ్రాసియుండిరి. దానిలో నేను ఒక దశలో మంత్రినగు యోగము ఉన్నట్లు వ్రాసి యున్నది. చెన్నారెడ్డిగారికి దానిని చూసే అవకాశము కలిగి నాకు అభినందనలు తెలిపినారు. నాకు మంత్రి పదవిపై ఆసక్తి లేదన్నాను. "మనిద్దరిలో ఎవరైనా ఒకరు మంత్రి తప్పకుండా కావలెను. నీకే కోరిక లేకున్నచో నేను అవుతాను" అన్నారు చెన్నారెడ్డిగారు. పట్టు విడవని రెడ్డిగారు హైదరాబాదు రాజకీయ పద్మవ్యూహములో ఓటమెరుగని వీరాభిమన్యుని రీతి ప్రవేశించిరి. ఆంధ్ర మహాసభ మరియు స్టేటు కాంగ్రెసుల మొదటి పంక్తులలోనికి చొచ్చుకొని పోయిరి. 1952 లో జరిగిన సాధారణ ఎన్నికలలో ఎం. ఎల్. ఏ. గా నెగ్గి బూర్గుల రామకృష్ణారావుగారి మంత్రి వర్గములో అతి పిన్న వయసులోనే సప్లయ్ శాఖను నిర్వహించే మంత్రిగా అధికారము చేపట్టిరి. కొద్ది రోజుల తరువాత వారి పనుపున హైదరాబాదుకు పోవుట తటస్థించినది. "ఏ పేచి జీతం తీసుకున్నావా" అన్నాను. "మరుసటి రోజునాడే పైసా బాకీ లేకుండా మొత్తం బకాయిను వసూలు చేసుకున్నాను. దానిని ఒకానొక చారిటీ ఫండ్‌లో ఇచ్చివేసినాను" అన్నారు. చాలామందికి తెలియక పోవచ్చును—రెడ్డిగారు సిరిపురం గ్రామములో తన పిత్రార్జితమైన క్షేత్రము మొత్తం తన దాయాదులకు దానముగా ఇచ్చిన త్యాగధనులు.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

చెన్నారెడ్డిగారికి మొదట ఆటలతో ఎట్టి ప్రవేశము లేకుండెను. వాని పట్టుదలలో దిట్ట అయిన రెడ్డిగారు మొదట కారమ్స్ ఆట సాధన మొదలుపెట్టినారు. కొద్ది కాలములోనే కేరమ్స్ ఆటలో ఆ కాలములో అత్యంత నేర్పరి యైన కాలేజీ లెక్చరర్ అభయంకర్‌గారి మన్నన అందుకున్నారు. అదేవిధముగా టెన్నిసు ఆట ప్రారంభించి దానిలో కూడా సెభాష్ అనిపించుకున్నారు.

### ప్రజాజీవితమునకు నాంది

చెన్నారెడ్డిగారి ప్రజా జీవితమునకు నాంది అనదగు వారి కొన్ని వ్యాపకములను గురించి వివరింతును. ఆ కాలములో మెట్రిక్యులేషన్‌లో ప్రథమ ద్వితీయులుగా ఉత్తీర్ణులైన బాలురకు గోఖలే మరియు హడ్సను స్కాలర్‌షిప్పులు ఇచ్చేవారు. ఒక ఏడు ఇద్దరు అమ్మాయిలు, ఒకరు రాజార్కరుగారి అమ్మాయి, ఇంకొకరును, గోఖలే మరియు హడ్సను స్కాలర్లు అయినారు. "వెంకటరెడ్డిగారూ! అమ్మాయిలకు ప్రోత్సాహముగా ఉండుటకు ఈ ఇద్దరు అమ్మాయిలను సన్మానిద్దాము" అన్నారు. "ఏదైనా సంస్థ తరఫున గదా చేయుట" అన్నాను. "అవును. ఏదైనా కావలెను కదా" అన్నారు. యోచించి ఆంధ్ర యువజన సమితి అని పేరు పెట్టితిమి. దాని పేరుతోనే రెడ్డి హాస్టలులో ఆ ఇద్దరు అమ్మాయిలకు ఘనముగా సన్మానము చేసితిమి. "ఆంధ్ర యువజన సమితి ఆయువు తీరినది కదా" అన్నాను. "కాదు; దానిని ఒక మంచి సజీవ సంస్థగా రూపొందించుదాం" అన్నారు. కొద్ది రోజులలోనే ఒక నిర్మాణాత్మక ప్రతిపాదన తీసుకుని వచ్చినారు. అదే వయోజన విద్యా తరగతులు నడుపడము. సరే, గౌలిగూడలోని వేమన గ్రంథాలయములో వయోజన విద్యా కేంద్రము నెలకొల్ప నిశ్చయించితిమి. ఎంతో కష్టపడి 30 మంది విద్యార్థులను కూర్చితిమి. నేనును, వారును దానిలో వంతుల ప్రకారము క్లాసులు నడుపుటకు నిశ్చయించితిమి. ఒక వారములో అకస్మాత్తుగా విద్యార్థులు అంతర్ధానమైరి. మాకు దొరికిన విద్యార్థులు అందరూ దాదాపు ఖుఫియా శాఖ (సి. ఐ. డి) వారే. వారికి కావలసిన విషయసేకరణ తర్వాత అంతా మాయమైనారు. ఆ కాలపు నిజాం పరిపాలనలో ఖుఫియా శాఖ చాలా సమర్థవంతముగా పని చేసేది. మొత్తం ఇండియాలో నిజాం ఖుఫియాకు సరితూగేది లేదు అనేవారు. 'ఏమి చేద్దాం?' అన్నారు. "మూసివేద్దాం" అన్నాను. అంతటితో దానికి స్వస్తి. "అట్లా కాదు, ఇంకొక కార్యక్రమం ప్రారంభిద్దాం" అన్నారు. "మనము ఎంచుకున్న కొందరు విద్యార్థులను కూర్చుకొని వక్తృత్వము అభ్యసింతాము" అన్నారు. "సరే కానిమ్ము" అన్నాను. ఒక 20 మంది విద్యార్థులతో వక్తృత్వ సంఘము స్థాపించితిమి. ప్రతి శుక్రవారము కొండా వెంకటరంగారెడ్డిగారి ఇంటిలో కూడేవారము. ఎవరు ఎంచుకున్న విషయము వారు ముందే సిద్ధము చేసుకుని వచ్చి చదివేవారు. "అయ్యా సురవరం! నీకు తగిన సబ్జెక్టు నేను ఇస్తాను. వచ్చే వారము మీరు వ్యాసము చదువవలెను" అన్నారు. "భారతదేశం, అందులోని ఆంధ్రులు" అను విషయ మిచ్చారు. ఎంతో కష్టపడి ఒక వ్యాసము సిద్ధము చేసితిని. అందరూ మెచ్చుకున్నారు. ప్రింటు చేయించేటంత బాగుగా ఉన్నదని ప్రశంసించారు.

చెన్నారెడ్డిగారి వాగ్ధోరణికి అంకురార్పణ ఈ డిబేటింగ్ అసోసియేషన్ అనుటలో అతిశయోక్తి లేదు. చాలా సూటిగా, ఉత్తేజకరంగా, ఉద్రేకముగా ఉపన్యసించేవారు. వారికి ఇది ఒక సాధనావేదిక అయినది; తపోవనముగా భాసిల్లినది.

1940 లో అనుకుంటాను, రెడ్డిగారు అకస్మాత్తుగా ఒకరోజు నా వద్దకు వచ్చి, "మాకు ఒక మెంబరు తక్కువైనాడు, నీవు రావలెను" అన్నారు. ఏమీ అడుగకుండగనే వారిని వెంబడించితిని. ఆ కాలములో చెన్నారెడ్డిగారు నివసించే వకీలు శ్రీనివాసారెడ్డిగారి ఇల్లు చేరితిమి. అక్కడ మా మిత్రులు ముగ్గురు ఆసీనులై యుండిరి. ఒక కొత్త వ్యక్తి కనబడినారు. వారికి నాతో పరిచయము చేసినారు. పేరు అడిగితిని. ప్రస్తుతము నా పేరు ఇలా పిలవండి అని ఒక పేరు చెప్పినారు. ఆ కాలములో సి. పి. ఐ. వారు చాలా నిగూఢముగా కమ్యూనిస్టు ప్రచారము చేసినారు. 5 మందికి మించకుండా ఒక్కొక్క గ్రూపును సేకరించుకుని చాలా గోప్యముగా కమ్యూనిస్టు సాహిత్యమును బోధించేవారు. పాఠములు డార్విన్ యొక్క పరిణామ సిద్ధాంతముతో మొదలయినవి. ఆ తర్వాత చెన్నారెడ్డిగారితో అన్నాను: "ఏమయ్యా! నన్ను ఈ ఊబిలోకి దించుతున్నావా" అని. "కాదయ్యా, నేను శుద్ధ గాంధీయువాదినని నీకు తెలియదా? ఈ పార్టీ తత్వమును గురించి ఫస్ట్ హాండ్ ఇన్‌ఫర్‌మేషన్ కావలెను ఉద్దేశ్యముతోనే నేను దీనిని ఏర్పాటు చేసినాను" అన్నారు. నాల్గు రోజులపాటు ప్రశ్నలపరంపరతో, వాదోపవాదములతో గడిచినవి. గురువుగారు మా చిత్తశుద్ధిని శంకించి మాతో తెగతెంపులు చేసుకున్నారు. వారు ఎవరో కాదు—పుచ్చలపల్లి సుందరయ్యగారు.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

చెన్నారెడ్డిగారికి మహాత్మునిపై అపారమగు భక్తిప్రపత్తులు ఉండెను. మహాత్ముల్ని యుగపురుషులుగాను, కారణ జన్ములుగాను భావించేవారు. మహాత్ముని హత్యానంతరము సంక్షుభిత హృదయులై నాకు 6–2–48 నాడు వారు వ్రాసిన లేఖలో ఇలా ఉన్నది :

"బాపూజీ హత్య గావింపబడిరి. ఇటువంటిది గూడా సంభవించును అని ఆశ్చర్యము కలిగించుచున్నది. ఇది హింసా విధానము యొక్క పర్యవసానము. ఈ పాడు హింసా విధానమే బాపూజీని పొట్టన పెట్టుకున్నది."

స్టేట్ కాంగ్రెసు ఉద్యమ ఫలితముగా కృష్ణజన్మస్థానము నలంకరించిన చెన్నారెడ్డిగారు అప్పుడే జైలు నుండి విముక్తులై యుండిరి. రామానంద తీర్థులవారి శిష్యులు బార్డర్ మూవ్‌మెంట్‌లో నిమగ్నులై యుండిరి. దానిని గురించి రెడ్డిగారు తమ అభిప్రాయము నీవిధంగా వ్రాసిరి : "ఇక్కడ పరిస్థితులు ఏమి 'కేసుని చెప్పను; ఎవ్వని చెప్పను' అంతా విపరీత పరిస్థితులు. బార్డర్ మూవ్‌మెంట్ అనేది ఒక అంటువ్యాధిగా పనిచేయుచున్నది. ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు, మరు క్షణంలోనే బార్డరు చేరుకుంటాడు. మీ రిది యెరిగియే ఉన్నారు. అక్కడ (కర్నూలు) ఒక బార్డరు ఆఫీసు ఉండనే ఉన్నది."

**వైద్యవృత్తికి తిలోదకములు**

చెన్నారెడ్డిగారు జైలుకు పోవుటకు పూర్వమే వైద్య వృత్తికి తిలోదకములు వదలుకొని యుండిరి. పరిస్థితులు దుర్భరముగా ఉండెను. 1947 ఫిబ్రవరి నెల ప్రాంతము. ఆసుపత్రికిని, రాజకీయములకును పొంతన కుదురునట్లు కనిపించ లేదు. జీవనోపాధి కొరకు వేరే ప్రయత్నము మొదలైనది. ఒక థియేటరు కొరకు ప్రయత్నించి ప్రభుత్వమువారి అనుమతి దొరకనందున విరమించుకొనిరి. ఒక ప్రింటింగు ప్రెస్సు కొరకు చాలా కృషి చేసిరి. రాష్ట్ర కాంగ్రెసు యొక్క ఎన్నికలు మరియు బహిరంగ సమావేశము మొదలైనవి సమీపించుటవలన రాజకీయ సంచలనము పెరిగెను. దానికి సిద్ధం కావటంలోనే దవాఖానా రంగము మందగించినది. ప్రింటింగు ప్రెస్సును రూ. 30,000—పెట్టుబడితో ఒక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా రూపొందించి తాను కేవలం 250— రూపాయల వేతనముతో సరిపెట్టుకొన దలచిరి. ఎందుకనగా షేరు హోల్డరులకు కనీసము 30% లాభము పంచి యివ్వవలెనని వారి ఉద్దేశ్యము.

1947 ఏప్రిల్‌లో గ్వాలియర్‌లో ఆల్ ఇండియా స్టేట్స్ పీపుల్స్ కాన్ఫరెన్సు జరుగవలసి యుండెను. దాని కొరకు రెండు వారములు బైటికి పోవలసి వచ్చెను. దవాఖానా మూతపడెను. కొండా వెంకటరంగారెడ్డి మొదలగు వారి శ్రేయోభిలాషులైన పెద్దలు రెడ్డిగారు రాజకీయ రంగములో ఎక్కువ పాల్గొనుటను చాలా తీవ్రముగా విమర్శించుచుండిరి. కాని, చెన్నారెడ్డిగారు రాజకీయ రంగము నుండి వెనుతిరిగే ప్రశ్నయే లేకుండెను.

1948 మార్చి ఏప్రిల్ నాటికి రెడ్డిగారి వ్యవహారము లన్నిట చాలా నష్టము కలిగినది. పరిస్థితులు విపరీతముగా దుర్భరము లైనవి. రాష్ట్ర కాంగ్రెసులో రెండు చీలికలు ఏర్పడినవి. జనార్ధనరావు దేశాయిగారి గాంధేయ కాంగ్రెసువారిది ఒక గుంపు, రామానంద తీర్థులవారు వారి అనుయాయులది ఒక గుంపు. వీరిద్దరి మధ్య తీవ్రమైన అభిప్రాయ భేదములు ఏర్పడినవి. ఇదే సమయమున చెన్నారెడ్డిగారు ఆచార్య రంగాగారిచే ఆకర్షింపబడిరి. కందుల ఓబులరెడ్డి మొదలగు వారితో ఆలోచించి తమ గ్రూపు పక్షమున ఒక విధమగు కార్యక్రమము నిర్ధారించిరి. ఒక వారపత్రిక నడుపుటకును, అందులో ప్రత్యేకముగా కార్యకర్తలకు కావలసిన విషయములు తెలుపుచూ, గ్రూపు తత్వమును (గాంధేయ) గురించి తెలుపుటయును, ఉద్యమ ప్రచారము చేయుటయును, ప్రముఖ నాయకుల ఆర్థిక రాజకీయ, తాత్విక వ్యాసములను ప్రచురించుటయును, హైదరాబాదు రాష్ట్రములో అది ఒకవేళ నిషేధింపబడినను, లోనికి పంపించి ఉచితముగాను, విరివిగాను పత్రికయును యితర వాఙ్మయమును పంపడము జరుపవలెనని తీర్మానించి 'హైదరాబాద్' అను పేరుతో వార పత్రిక వెలువరించుటకు విజయవాడలో అనుమతి తీసుకొనబడినది.

సరే; చెన్నారెడ్డిగారి కార్యరంగము, కార్యస్థానము విజయవాడకు మారినది. వారి కార్యరంగములో ఈ మలుపునకు కారణము, ఒకవైపు స్టేటులోని మితవాదుల మెత్తమెత్తటి ధోరణితో విసుగు చెందుట, మరొకవైపు స్టేటు కాంగ్రెసులోని అతివాదులైన రామానందగారి శిష్యుల బార్డర్ ఉద్యమంలో మితిమీరుచున్న హింసా విధానపు పోకడలు—

ఇట్టి పరిస్థితిలో రాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి చెన్నారెడ్డిగారికి విరుద్ధమైన తీర్మానమును తీసుకొని నందుకు వారు ఆశ్చర్యపడలేదు. అది తమ మంచికే అయిన దనుకున్నారు. 'అందని ద్రాక్షపండ్లు పుల్లన' అను ధోరణిలో మాత్రము కాదు.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org